PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 190 | విజయవాడ, బుధవారం 14 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 14 February 2024 | Rs

ఉచితంగా 2 వేల ఆన్‌లైన్ కోర్సులు

- 40 వేల మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్
- మంత్రి బొత్స సత్యనారాయణ

3

ఎపిఐఐసి ఛైర్మన్‌గా జంకె వెంకటరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పన సంస్థ(ఎపిఐఐసి) ఛైర్మన్‌గా ప్రకాశం జిల్లా మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రెండేళ్లపాటు పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జంకె వెంకటరెడ్డి రానున్న సాధారణ ఎన్నికల్లో మార్కాపురం వైసిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపారు. టిక్కెట్ ఆయనకు ఇవ్వకుండా గిద్దలూరు సిటింగ్ ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు మార్కాపురం సీటు కేటాయించారు. ఈనేపథ్యంలో జంకె వెంకటరెడ్డికి ఎపిఐఐసి ఛైర్మన్‌గా నియమించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

జెఇఇ మెయిన్స్‌లో..

మెరిసిన తెలుగు తేజాలు

- ఫలితాలు విడుదల
- 23 మందికి 100 శాతం స్కోరు
- వారిలో ముగ్గురు ఎపి విద్యార్థులు

సాయి కార్తీక్

శేఖర్ శుక్లా

న్యూఢిల్లీ: జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ) మెయిన్స్‌లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటారు. దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లోని ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ) మెయిన్స్ 2024 సెషన్-1 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) మంగళవారం విడుదల చేసింది. ఈ పేపర్-1 (బీఈ/బీటెక్) ఫలితాల్లో దేశవ్యాప్తంగా 23మంది విద్యార్థులు 100 శాతం స్కోరు సాధించారు. వీరిలో 10 మంది దాకా తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన షేక్ సూరజ్, తోట సాయి కార్తిక్, అన్నారెడ్డి తనీశ్ రెడ్డి 100 శాతం స్కోరు సాధించారు. అలాగే తెలంగాణ నుంచి ఏడుగురు విద్యార్థులు ఈ ఘనత సాధించారు. తెలంగాణకు చెందిన పబ్బ రోహన్ సాయి, ముతవరపు అనూప్, రిషి శేఖర్ శుక్లా, హుందేకర్ విదిత్, మదినేని వెంకట సాయి తేజ, తవ్వ దినేశ్ రెడ్డి, కల్లూరి శ్రియాషస్ మోహన్‌లు జేఈఈ మెయిన్ పేపర్ -1లో 100 శాతం స్కోరు సాధించారు. రాజస్థాన్, మహారాష్ట్ర నుంచి ముగ్గురు.. హర్యానా, ఢిల్లీ నుంచి ఇద్దరు.. గుజరాత్, కర్ణాటక, తమిళనాడు నుంచి ఒక్కొక్కరు చొప్పున 100 శాతం స్కోరు సాధించారు. 2024 జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు జేఈఈ మెయిన్ తొలి విడత పేపర్-1 పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా 11,70,036 మంది విద్యార్థులు హాజరయ్యారు.

కాగా, జెఇఇ మెయిన్ 2024 సెషన్-1 ఫలితాలను జెఇఇ అధికారిక వెబ్ సైట్‌లో విద్యార్థులు తమ స్కోర్ కార్డును యాక్సెస్ చేసుకోవచ్చు. అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ఎంటర్ చేసి ఫలితాలు పొందొచ్చు. గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రంలో పర్సంటైళ్లతో పాటు మొత్తం జెఇఇ మెయిన్ పర్సంటైల్ కూడా తెలుసుకోవచ్చు. సెషన్ 1 తుది కీని ఎన్‌టిఎ సోమవారం మధ్యాహ్నం విడుదల చేసిన విషయం తెలిసిందే. చివరి విడత (సెషన్ 2) ఏప్రిల్ 4 నుంచి 15 మధ్య నిర్వహించనున్నట్లు ఎన్‌టిఎ ఇప్పటికే ప్రకటించింది. గతంలో ఒకేసారి రెండు విడతలకు దరఖాస్తు చేసిన వారు మళ్లీ ఇప్పుడు చేయాల్సిన అవసరం లేదని తెలిపింది. మార్చి 2వ తేదీ అర్ధరాత్రి వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. సెషన్ 1 రాసిన విద్యార్థులు సెషన్ 2కు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అప్పుడు రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు.

పశ్చిమగోదావరి జిల్లా విద్యార్థుల ప్రతిభ

2024 జెఇఇ మెయిన్స్‌లో పశ్చిమగోదావరి జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. తణుకు మాంటిస్సోరి విద్యార్థులు సోహన్ మహేంద్ర 99.96, ఎస్.సుప్రియ 99.46 పర్సంటైల్ సాధించారు. అలాగే జై.మణికంఠ నిర్దేష్ 94.5, డి.భాను శ్రీలలిత 94.1, నరసాపురానికి చెందిన తిరుమల విద్యార్థి కావలి యశ్వంత్ 99.4, శ్రీ సూర్య విద్యార్థులు పి.విష్ణుమూర్తి 93.6, ఎం.భావన 93.4, జె.ఇవాంజిల్ 92.9 పర్సంటైల్ సాధించారు. పెనుగొండ భాష్యం స్కూల్ విద్యార్థులు నెక్కంటి నిశాంత్ 99. 53, నెక్కంటి నవీన 98.34, అంజూరి మోక్షజ్ఞ 96.05 పర్సంటైల్ సాధించారు. పాలకొల్లు ఎల్ఆర్‌పేటలోని మాంటిస్సోర్సి జూనియర్ కళాశాల విద్యార్థులు 14 మంది ప్రతిభ మిగతా 2లో

14 మాణిక్యాలు

ఆడుదాం ఆంధ్రాలో గుర్తించామన్న సిఎం జగన్

క్రీడాకారులను దత్తత తీసుకున్న సంస్థలు

రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన కబడ్డీ జట్టు(విశాఖ)కు ట్రోఫీ అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్, క్రీడా శాఖ మంత్రి రోజా

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా 47 రోజుల పాటు సాగిన 'ఆడుదాం..ఆంధ్రా' కార్యక్రమంలో ప్రోత్సాహమిస్తే మంచి ఫలితాలను సాధించగల మట్టిలో మాణిక్యాలను గుర్తించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. 'ఆడుదాం - ఆంధ్రా' పోటీలు విశాఖ పిఎం.పాలెంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మంగళవారం ముగిశాయి. ముగింపు ఉత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ ప్రసంగించారు. వీరి ప్రతిభకు సానబెడితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని చెప్పారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన 14 మందికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. చెన్నై సూపర్ కింగ్స్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌తో పాటు వివిధ క్రీడలకు చెందిన అసోసియేషన్ల ప్రతినిధులు 47 రోజుల పాటు ఈ క్రీడల్లో ప్రత్యక్షంగా పాల్గొని వీరిని గుర్తించారని చెప్పారు. వారిని దత్తత తీసుకుని అన్ని విధాల ప్రోత్సహించడానికి కూడా ఆ సంస్థలు ముందుకు వచ్చినట్లు సిఎం తెలిపారు. పురుషుల క్రికెట్‌లో పవన్ (విజయనగరం) కెవిఎం విష్ణువర్ధిని (వైఎస్‌ఆర్‌జిల్లా)ని చెన్నై సూపర్ కింగ్స్ దత్తత తీసుకొని మరింత శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. మహిళల క్రికెట్‌లో శివ (అనపర్తి), గాయత్రి (కడప)ను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, కబడ్డీలో సతీష్ (తిరుపతి), బాలకృష్ణారెడ్డి (బాపట్ల), సుమన్ (తిరుపతి)ని ప్రో కబడ్డీ టీమ్, కబడ్డీ మహిళా జట్టు నుంచి సంధ్య (విశాఖ)ను ఎపి కబడ్డీ అసోసియేషన్, వాలీబాల్‌కు సంబంధించి ఎం.సత్యం (శ్రీకాకుళం), మహిళల విభాగంలో మౌనిక (బాపట్ల)ను బ్లాక్ హాక్స్ సంస్థ దత్తత తీసుకున్నట్లు చెప్పారు. ఖోఖోలో కె.రామ్మోహన్ (బాపట్ల), హేమావతి (ప్రకాశం)ను ఎపి ఖోఖో అసోసియేషన్, బ్యాడ్మింటన్‌లో ఎ.వంశీకృష్ణంరాజు (ఏలూరు), ఎం.ఆకాంక్ష (బాపట్ల)ను ఎపి బ్యాడ్మింటన్ అసోసియేషన్ దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ 14 మందికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వీరికి మరింత శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేస్తామని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకు తమ ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని చెప్పారు. ఆడుదాం ఆంధ్రా ఆట ఒక్కసారికే పరిమితం కాదని ఏటా ఆడుకోవాలని కోరారు. ముగింపు క్రీడల్లో పాల్గొన్న అన్ని జిల్లాలకు చెందిన క్రీడాకారులను పలుకరిస్తూ ప్రతి ఒక్కరి పేరును తెలుసుకుని సిఎం అభినందించారు.

25.4 లక్షల మంది క్రీడాకారుల భాగస్వామ్యం

గ్రామ స్థాయి నుంచి 25.4 లక్షల మంది క్రీడాకారులు ఆడుదాం ఆంధ్రా పోటీల్లో పాల్గొన్నారని, 3.30 లక్షల పోటీలు గ్రామ, వార్డు స్థాయిల్లో జరిగాయని సిఎం చెప్పారు. 1.24లక్షల పోటీలు మండల స్థాయిలో, 7346 పోటీలు నియోజకవర్గ స్థాయిలో, 1731 జిల్లా స్థాయిలో, 260 మ్యాచ్‌లు రాష్ట్ర స్థాయిలో జరిపామన్నారు. . జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మెమోంటోలు, బహుమతులను క్రీడాకారులకు అందించారు. వేదికపై మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆర్‌కె.రోజా, విడదల రజిని, మాజీ మంత్రి, భీమునిపట్నం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తదితరులున్నారు.

విజేతలు వీరే..

క్రికెట్ పురుషుల విభాగంలో విజేతగా ఏలూరు 23వ సచివాలయం నిలవగా, మహిళల విభాగంలో ఎన్‌టిఆర్ జిల్లా సిద్దార్థ నగర్ సచివాలయం నిలిచింది. కబడ్డీ పురుషుల విభాగంలో విజేతగా బాపట్ల కొత్తపల్లి నిలవగా, మహిళల విభాగంలో విశాఖపట్నం జిల్లా లా సన్స్ బే సచివాలయం నిలిచింది. వాలీబాల్ పురుషుల విభాగంలో బాపట్ల పెటుపురి సచివాలయం, మహిళల విభాగంలో బాపట్ల నిజాంపట్నం-3 సచివాలయం, ఖోఖో పురుషుల విభాగంలో బాపట్ల జిల్లా జె.పంగులూరు సచివాలయం, మహిళల విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు విజేతగా నిలిచింది. బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో ఏలూరు, మహిళల విభాగంలో బాపట్ల జిల్లా నిలిచాయి. విజేతగా నిలిచిన ఒక్కో జట్టుకు రూ.ఐదు లక్షల నగదుతో పాటు ట్రోఫీని ముఖ్యమంత్రి అందజేశారు. బ్యాడ్మింటన్ విజేతలకు రూ.మూడు లక్షలు, ట్రోఫీని అందజేసారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను ట్రోఫీలతో సత్కరించారు.

'ఢిల్లీ చలో' ఉద్రిక్తం

రైతులపై నీటి ఫిరంగులు, భాష్పవాయు గోళాలు

- బారికేడ్లు, సిమెంట్ దిమ్మలతో అడ్డుకునే ప్రయత్నం
- రోడ్లపై ఇనుప మేకులు.. సరిహద్దుల మూసివేత

పోలీసుల దౌర్జన్యకాండతో ప్రాణ రక్షణకు పరుగులు తీస్తున్న రైతులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అన్నదాతల 'ఢిల్లీ చలో'ను అడ్డుకోవడానికి కేంద్రంలోని మోడి ప్రభుత్వం అడుగడుగునా ఆంక్షలు విధించింది. టిక్రీ మెట్రో స్టేషన్ దగ్గరలోని హైవేతో అనుసంధానం కలిగిన గ్రామాలు, వీధుల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలన్నిటినీ ఢిల్లీ పోలీసులు మూసివేశారు. ఢిల్లీ, హర్యానా మధ్య గల సింఘూ సరిహద్దు వద్ద పెట్టిన బారికేడ్లను తోసుకొని ఢిల్లీ వైపు దూసుకెళ్లేందుకు యత్నించిన రైతులపై పోలీసులు భాష్పవాయు గోళాలను, రబ్బర్ బులెట్లను ప్రయోగించారు. ఈ దాష్టీకంలో పలువురు రైతులు గాయపడ్డారు. సిమెంట్ దిమ్మెలను రోడ్లకు అడ్డంగా వుంచారు. రైతులను అడ్డుకునేందుకు రోడ్లపై ఇనుప మేకులను అమర్చారు. 144 సెక్షన్‌ను ఇంతకుముందే విధించారు. మూడు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సౌకర్యాన్ని నిలిపివేశారు. రాజధాని ఢిల్లీకి దారితీసే అన్ని దారులను మూసివేశారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో పోలీసులు, పారా మిలటరీ బలగాలను మోహరించారు.వీటన్నింటిని మిగతా 2లో

రైతుల గొంతు నొక్కుతోంది : ఖర్గే 7

ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగించాలి

- వై.వి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరికొంత కాలం కొనసాగించాలని వైసిపి ప్రాంతీయ సమన్వయకర్త వై.వి సుబ్బారెడ్డి అన్నారు. విశాఖలో మీడియాతో మంగళవారం మాట్లాడిన ఆయన' గత ప్రభుత్వం రాజధాని నిర్మాణం చేయలేక తాత్కాలిక నిర్మాణాలే చేపట్టింది. మా ప్రభుత్వం వచ్చాక ఐదేళ్లలో రాజధాని నిర్మాణం చేయలేమని చెప్పి, అన్ని వనరులున్న విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలని చూశాం. కానీ న్యాయపరమైన ఇబ్బందులు సృష్టించారు. వాటిని అధిగమించే వరకు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలనేది మా ఆలోచన' అని చెప్పారు.

రాజధానిపై వైసిపి పిల్లి మొగ్గలు

ఖండించిన సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర రాజధాని విషయంలో వైసిపి పిల్లి మొగ్గల్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ రాజధానిగా మరికొంతకాలం వుండాలని వైసిపి అధికార ప్రతినిధి వైవి సుబ్బారెడ్డి ప్రతిపాదించడం, దానికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంతపాడటం చూస్తుంటే వైసిపి ఉద్దేశపూర్వకంగానే ప్రజలను గందరగోళానికి గురిచేయడమే కాకుండా తెలంగాణకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టి తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నట్లు అర్థమవుతోందని విమర్శించారు. ఇటువంటి చర్చల్ని ఆపేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఎన్నికలకు ముందు నాగార్జునసాగర్ వద్ద పోలీసులు మోహరించి నాటకం ఆడినట్లు ఇప్పుడు మరో కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. అలాగే అమరావతి రాజధానిగా దారి తప్పించే ప్రయత్నం చేస్తున్నట్లుగా వుందని, ఈ చర్చ రాష్ట్ర ప్రజలకు ఏమాత్రమూ సమ్మతం కాదన్నారు. హైదరాబాద్‌ను వదిలేసి పదేళ్లు అయిందని, ఇప్పుడు హైదరాబాద్ రాజధాని అంటూ కొత్త చర్చను లేవదీసి మొత్తం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం సరైందికాదని అన్నారు. అమరావతిని రాజధానిగా అంగీకరించి అభివృద్ధి చేయకపోతే వైసిపిని ప్రజలు క్షమించరని పేర్కొన్నారు.

గాజా యుద్ధంలో అదానీ డ్రోన్లు!

- ఇజ్రాయిల్‌కు విక్రయించిన హైదరాబాద్ కంపెనీ

7

గుంటూరు జిల్లాలో దారుణం

- చిన్నారిని రాయితో మోది హత్య
- ఆపై పెట్రోల్ పోసి దహనం
- ప్రియుడితో కలిసి ఓ తల్లి ఘాతుకం

నేహ (ఫైల్)

ప్రజాశక్తి - తాడికొండ (గుంటూరు జిల్లా)

తనను తీసుకెళ్తుందని తన తల్లే అని అనుకున్నది...కానీ ఆమె మేకవన్నే పులి అని అభం శుభం తెలియని ఆ చిన్నారి మనస్సుకు అర్థం కాలేదు. నిలువెల్లా కాపట్యం నిండిన ఆ మృగం తనను చిదిమేస్తుందని ఊహించలేకపోయింది. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తుందని బండరాయితో మోది ఆ చిన్నారిని హతమార్చింది. ఆపై తన ప్రియుడితో కలిసి పెట్రోల్ పోసి దహనం చేసింది. సమాజంలో మానవ విలువలు దిగజారిపోతున్నాయనడానికి ఈ ఘోరకలి నిదర్శనమని పలువురు అసహ్యించుకుంటున్నారు. ఈ దారుణ ఘటనను గుంటూరు జిల్లా తాడికొండ మండలం బండారుపల్లిలో మంగళవారం ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా అలూరి మండలానికి చెందిన కౌతాళం సిద్ధార్థ హైదరాబాద్‌లో కూలి పనులు చేస్తుండేవారు. లాలాగూడకు చెందిన జంగంపల్లి స్వప్నతో పరిచయం ఏర్పడి అది వివాహేతర సంబంధానికి దారితీసింది. ఆరు నెలల కిందట స్వప్న తన కుమార్తె నేహతో కలిసి సిద్ధార్థ వద్దకు చేరుకుంది. ఇద్దరూ కలిసి నెల రోజుల క్రితం తాడికొండ మండలం బండారుపల్లికి వచ్చారు. వివాహేతర సంబంధానికి చిన్నారిఅడ్డుగా ఉందని ప్రియుడు భావించాడు. ఇదే విషయాన్ని ప్రియురాలికి చెప్పాడు. ప్రియుడి మోజులో పడిన ఆమె తన మాతృత్వాన్ని మరచి చిన్నారిని హతమార్చేందుకు నిర్ణయించుకుంది. తల్లే మృగంలా మారి హతమార్చుతుందని పసిగట్టని ఆ చిన్నారి తన తల్లిఒడిలో నిద్రకు ఉపక్రమించింది. అర్ధరాత్రి సమయంలో బండరాయితో మోది చిన్నారిని తల్లి హతమార్చింది. అనంతరం ప్రియుడితో కలిసి సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కన పెట్రోల్ పోసి దహనం చేశారు. మంగళవారం అటుగా వెళ్లిన వారికి పాప మృతదేహం పాక్షికంగా దగ్ధమై కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. విచారణ చేపట్టిన పోలీసులు స్వప్న, సిద్ధార్థను అదుపులోకి తీసుకున్నారు. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందన్న కారణంగానే ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు.

రైతు నుంచి రూ.10 లక్షలు లంచం

- ఎసిబి వలలో శామీర్‌పేట తహశీల్దార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ధరణి పోర్టల్‌లో భూమిని ఎక్కించేందుకు రైతు నుంచి రూ.పది లక్షలు లంచం తీసుకుంటూ శామీర్‌పేట తహశీల్దార్ ఎసిబికి చిక్కాడు. ఎసిబి డిఎస్‌పి మజీద్ అలీఖాన్, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. లల్గాడి మలకపేట గ్రామ రెవెన్యూ పరిధిలో 29 ఎకరాల భూమిని 2006లో మువ్వ రామశేషగిరి రావు అనే రైతు కొనుగోలు చేశారు. ధరణిలో భూమి నమోదు కోసం రెండేళ్ల కిందట మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేట మండలం తహశీల్దార్ సత్యనారాయణను సంప్రదించాడు. అందుకు తహశీల్దార్ రూ.30 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. ఏడాది కిందట రూ.10 లక్షలు, 2023 డిసెంబర్ 28న రూ.20 లక్షల చెక్కును రైతు ఇచ్చారు. మరో రూ.పది లక్షలు తన డ్రైవర్‌కు ఇవ్వాలని తహశీల్దార్ డిమాండ్ చేశాడు. దీంతో విసిగిపోయిన బాధితుడు ఎసిబిని ఆశ్రయించారు. లంచం తీసుకుంటుండగా డ్రైవర్‌ను, తహశీల్దార్‌ను అదుపులోకి తీసుకున్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్, పక్కన వివి.లక్ష్మీనారాయణ, జగ్గునాయుడు తదితరులు

బిజెపికి మద్దతునిచ్చే పార్టీలను ఓడించండి

ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి నాయకుల విజ్ఞప్తి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విభజన హామీలతో సహా, ఆంధ్రప్రదేశ్‌కు ఏ ఒక్క హామీని అమలు చేయని బిజెపికి ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా మద్దతు తెలిపే పార్టీలకు ఓటు వేయొద్దని ఎపి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ ప్రజలను కోరారు. 'రాబోయే ఎన్నికల్లో కొన్ని పార్టీలు ఎత్తులు-జిత్తులు, ఆంధ్రప్రదేశ్ హక్కులు- విభజన హామీల అమలు ఎలా చేయించాలి, ఆత్మగౌరవాన్ని ఎలా కాపాడుకోవాలి- ఎవరికి ఓటు వేయాలి' అనే అంశంపై మంగళవారం విశాఖలోని విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక హోదా అనేది భావితరాల సమస్య అని, దీని కోసం టిడిపి, వైసిపి నాయకులు కనీసం ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. తెలుగు జాతిలోని శౌర్యవంతుల పేరు మీద వ్యాక్సిన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరుతున్నామని, మిగతా 2లో

జగన్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసుపై

విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదాయానికి మించిన ఆస్తుల కేసుపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జగన్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సిబిఐ, ఇడి విచారణలు ఒకేసారి జరిగినా సిబిఐ కేసుల్లో తీర్పు ఇచ్చిన తరువాతే ఇడి కేసుల్లో తీర్పు ఇవ్వాలని గతంలో హైకోర్టు తీర్పునిచ్చింది. దీనిని సవాల్ చేస్తూ.. సిబిఐ విచారణ ముగిసిన తరువాతే ఇడి విచారణ చేపట్టాలని భారతి సిమెంట్, విజయసాయిరెడ్డి, తదితరులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో ఇడి సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై మంగళవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపింది. సిబిఐ కేసుల్లో తీర్పు తరువాతే ఇడి కేసుల్లో తీర్పు ఇవ్వాలా? లేదా? అన్న నిర్ణయాధికారం సిఆర్‌పిసి సెక్షన్ 309 ప్రకారం ట్రయిల్ కోర్టుకే ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేసింది సుప్రీం ధర్మాసనం. ఈ మేరకు ఆదేశాలిస్తామని పేర్కొంది. ఈలోగా ఈ కేసుతో పాటు వేరే కేసులు కూడా ఉన్నాయని ఇడి తరపు సీనియర్ కౌన్సిల్ తుషార్ మెహతా ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది.

గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలు వాయిదా వేయాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపిపిఎస్‌సి గ్రూపు-2 నోటిఫికేషన్ ఎంతోకాలం తర్వాత విడుదలైందని, ప్రిపరేషన్‌కు తక్కువ సమయం ఉన్న దృష్ట్యా ప్రిలిమినరీ పరీక్షలను నెలరోజులు పాటు వాయిదా వేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రిలిమినరీ పరీక్షలు ఈ నెల 25న నిర్వహిస్తామని ప్రకటించారని, సిలబస్‌లో భారత సమాజం వంటి నూతన అంశాలను చేర్చారని తెలిపారు. ప్రిపరేషన్‌కు గడువు ఇవ్వకపోతే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, పరీక్షలు వాయిదా వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

15న కర్నూలు, గుంటూరు జిల్లాల్లో సిఎం పర్యటన

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 15న కర్నూలు, గుంటూరు జిల్లాల్లో పర్యటించనున్నారు. మొదట ఉదయం 9:30కు కర్నూలు నగరానికి చేరుకుంటారు. అక్కడ బళ్లారి చౌరస్తాలోని కళ్యాణ మండపంలో ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి హాజరవుతారు. అనంతరం మధ్యాహ్నానికి తాడేపల్లికి చేరుకుంటారు. తిరిగి 2:40 గంటలకు గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి వెళ్తారు. ఫిరంగిపురంలో జరిగే వలంటీర్ల అభినందన సభలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం తాడేపల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

16న జరిగే గ్రామీణ బంద్‌కు మద్దతు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక సంయుక్తంగా ఈ నెల 16న చేపట్టనున్న గ్రామీణ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపట్టనున్న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు.

'రాజధాని ఫైల్స్'పై తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

'రాజధాని ఫైల్స్' సినిమా ప్రదర్శనకు సెన్సార్ బోర్డు జారీ చేసిన సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టును వైసిపి ఆశ్రయించింది. వైసిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాన్ని మంగళవారం న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య విచారణ జరిపారు. ఇరుపక్షాల వాదనల తర్వాత మధ్యంతర ఉత్తర్వుల జారీపై నిర్ణయాన్ని వాయిదా వేశారు. రాజధాని ఫైల్స్ సినిమాలో సిఎం జగన్ కీర్తి ప్రతిష్టలను దెబ్బతీసే సన్నివేశాలు ఉన్నాయని పిటిషనరు తరపున వివిఆర్‌ఎన్ ప్రశాంత్ వాదించారు. గత డిసెంబరులో సర్టిఫికెట్ ఇస్తే ఇప్పుడు పిటిషన్ దాఖలు చేయడం చెల్లదని సినిమా నిర్మాతల తరపున సీనియర్ అడ్వకేట్ ఉన్నం మురళీధరరావు ప్రతివాదన చేశారు.

అనుచిత వ్యాఖ్యల కేసులో ప్రతివాదులుగా పలు మీడియా సంస్థలు

ప్రజాశక్తి-అమరావతి

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో టిడిపి అధినేత చంద్రబాబును కోర్టు రిమాండ్‌కు పంపిస్తూ ఎసిబి కోర్టు ఉత్తర్వులు జారీతోపాటు ఆ కేసును కొట్టేయాలనే పిటిషన్ డిస్మిస్ కావడంతో అనుచిత వ్యాఖ్యలు చేశారనే కేసులో టివి-5, మహాన్యూస్, మైరా మీడియా సంస్థలను హైకోర్టు ప్రతివాదులుగా చేర్చింది. హైకోర్టు న్యాయమూర్తులు, ఎసిబి కోర్టు న్యాయాధికారిపై యూట్యూబ్‌లోని అభ్యంతరకర పోస్టులను తొలగించాలని గూగుల్ ఎల్‌ఎల్‌సిని మంగళవారం ఆదేశించింది. ఇప్పటికే అలాంటి పోస్టులను తొలగించినట్లు ఎక్స్, ఫేస్‌బుక్ హైకోర్టుకు నివేదించాయి.

పలువురికి నోటీసులు అందాల్సి వుందని, ఇందుకు గడువు కావాలని అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ కోరారు. ఇందుకు అంగీకరించిన హైకోర్టు విచారణను మార్చి 26కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ మండవ కిరణ్మయితో కూడిన ధర్మాసనం ప్రకటించింది.

కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్చాలి

19న ఐటిడిఎల ముట్టడి : యూనియన్ పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గిరిజన ప్రాంతాల్లో 2,361 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని ఎపి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె పోశమ్మ, కె ధనలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిమాండ్ల సాధన కోసం ఈ నెల 14, 15, 16 తేదీల్లో ఐటిడిఎల వద్ద జరిగే సామూహిక దీక్షలు, 19న ఐటిడిఎల ముట్టడి నిర్వహిస్తామని తెలిపారు. 20 నుంచి 25 వరకు గిరిజన సంక్షేమశాఖ మంత్రి వద్దకు సామూహిక రాయబారాల కార్యక్రమాల్లో కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు చేస్తున్న పోరాటానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు మద్దతు తెలపాలని, కలెక్టర్లు, డిఎమ్‌హెచ్‌ఒలకు వినతిపత్రాలు అందజేయాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది. సీతంపేట, పార్వతీపురం, పాడేరు, కెఆర్ పురం, శ్రీశైలం ఐటిడిఎ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న 2,361 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను 2017లో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ద్వారా నియామకం చేశారని పేర్కొన్నారు. అప్పటి నుంచి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, ఆశా వర్కర్స్ ఒకే రకమైన పని చేస్తున్నప్పటికీ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు మాత్రం కేవలం రూ.4 వేలు చెల్లిస్తున్నారని తెలిపారు. యూనిఫామ్, రికార్డ్సు, మెడికల్ కిట్స్, టిఎ, డిఎలు ఇవ్వడం లేదని, ఏజెన్సీ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, ఆశా వర్కర్స్ గిరిజన ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో పేదలకు ఆరోగ్యసేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రయాణ సౌకర్యాలు లేకపోయినా డోలీ కట్టుకుని కుటుంబ సభ్యులతో ఆస్పత్రులకు తీసుకెళ్తున్నారని, గిరిజన ప్రాంతాల్లో వైద్యారోగ్య సేవలను మెరుగుపరచాలని ఎపి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ పేర్కొంది. ప్రభుత్వం తక్షణమే కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌కు ఆశాలతో సమానంగా వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, పని భారాన్ని తగ్గించాలని, ప్రయాణపు ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో చనిపోయిన ఆశాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఆశా ఉద్యోగం ఇవ్వాలని, రూ.10 లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆర్‌టిసి ఉద్యోగులకు 30 శాతం ఐఆర్ ఇవ్వాలి

- అన్ని డిపోల ముందు 14, 15న నిరసనలు
- ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులకు 30 శాతం మధ్యంతర భృతి(ఐఆర్)ని ఇవ్వాలని ఎపిపిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యర్శులు సిహెచ్ సుందరయ్య, కె అయ్యపురెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌టిసి ఉద్యోగులకు 12వ పిఆర్‌సి అమల్లోకి వరకు 30 శాతం ఐఆర్‌ను చెల్లించాలని కోరారు. అలాగే 12వ పిఆర్‌సి కమిటీ వేతన సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ సంఘాలు ఐఆర్ సాధన కోసం చేసే ఆందోళనకు ఎస్‌డబ్ల్యుఎఫ్ మద్దతు వుంటుందని తెలిపారు. అర్‌టిసిలో ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలనూ చెల్లించాలని కోరారు. డిపోల్లో రాష్ట్ర వ్యాప్తంగా సస్పెండైన 200 మందిని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి ఉద్యోగులకు పాతవైద్య సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14, 15 తేదీల్లో అన్ని డిపోల ముందు చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు.

16న సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు

సదస్సులో మాట్లాడుతున్న సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రవాణా రంగ కార్మికుల పాలిట శాపంగా మారిన క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరగనున్న సమ్మెలో రవాణా రంగ కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు కోరారు. విజయనగరంలోని ఎన్‌పిఆర్ భవనంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ ఎ.జగన్మోహన్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరుకుల రవాణాలో లారీ, లగేజీ గూడ్స్, ఆటో, క్యాబ్ డ్రైవర్లది కీలకస్థానమని అన్నారు. దేశ జిడిపికి రవాణా రంగం నుంచి 4.3 శాతం ఆదాయం వస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం డ్రైవర్ల మెడకు ఉరితాడు బిగించే విధంగా బిఎన్‌ఎస్ 106 (1) (2) హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. కొత్త చట్టంలోని నిబంధనల వలన కోర్టులో బెయిల్ కోసం ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లు, ఇతర రవాణా రంగ కార్మికులు ప్రభుత్వాలకు లక్షల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్నప్పటికీ వారి సంక్షేమానికి ఎటువంటి చట్టం చేయలేదని విమర్శించారు. డ్రైవర్లు ఇతర రవాణా రంగ కార్మికులకు రక్షణ కల్పించే విధంగా సమగ్ర సంక్షేమ చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు రక్షణ కల్పించే విధంగా సమగ్ర సంక్షేమ చట్టాన్ని చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే దేశవ్యాప్త ఒక రోజు సమ్మెలో డ్రైవర్లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఫిబ్రవరి 14, 15 తేదీల్లో కరపత్ర ప్రచారం, సంతకాల సేకరణ చేయాలని, 16న కోట దగ్గర నుంచి కలెక్టరేట్‌కు వాహనాలతో ర్యాలీ నిర్వహించాలని తీర్మానించారు. సమావేశంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి రాములు, సిఐటియు, లారీ అసోసియేషన్, ఆటో యూనియన్, శ్రామిక మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఎపి మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు చెల్లించాలి

- యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మధ్యాహ్న భోజన పథకంలో స్థానికంగా పాఠశాలల్లో వండించకుండా ప్రైవేట్ ఏజెన్సీలకు వంట వండే కాంట్రాక్టును ఇవ్వడంతో చాలా ప్రాంతాల్లో అక్షయపాత్ర వంటి ఏజెన్సీలు వంట చేసే కార్మికులకు వేతనాలను సక్రమంగా ఇవ్వడం లేదని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ పేర్కొంది. రాష్ట్రంలో అక్షయపాత్ర మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, తక్షణమే ఇప్పించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల పారిశుధ్య డైరెక్టరు ఎస్ఎస్ శోభికకు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి వరలక్ష్మి, దయా రమాదేవి వినతిపత్రం అందజేశారు. గతంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాలల ఆవరణలోనే వంట చేసేటప్పుడు తాజాగా వండిన, రుచికరమైన భోజనం విద్యార్థులకు అందేదని తెలిపారు. ఏజెన్సీలకు కాంట్రాక్టు ఇవ్వడం వల్ల దూర ప్రాంతాల్లో ఒకేచోట వంట చేస్తున్నారని, అక్కడి నుండి పాఠశాలలకు తెచ్చేలోపు పిల్లలు తినడానికి పనికిరాకుండా పోతుందని తెలిపారు. నాసిరకంగా వండుతున్నారని ఫిర్యాదు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ.10 వేలు వేతనం ఇస్తానని మోసం చేశారని తెలిపారు. మెస్ ఛార్జీలను రూ.20లకు పెంచాలని కోరారు. తక్షణం వేతన బకాయిలను చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

పాఠశాలల్లో టోఫెల్ తరగతులు

- డిఇఒలకు నిర్వహణ బాధ్యత
- ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో స్పోకెన్ ఇంగ్లీషు నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోఫెల్ తరగతులను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా నిర్వహించాలని డిఇఒలు, ఆర్‌జెడిలను పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు. టోఫెల్ తరగతులు నిర్వహించడంలో విఫలమైతే డిఇఒలే జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. ఈ మేరకు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా టోఫెల్ సర్టిఫికేషన్ కోసం ఇటిఎస్, ప్రిన్స్‌టన్ యుఎస్‌ఎ, ఎన్‌సిఇఆర్‌టి, ఎపి రాష్ట్ర విద్యాశాఖ మధ్య జరిగే సంయుక్త మూల్యాంకన (రెడీనెస్ సర్టిఫికేషన్) అంశాలను వివరిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మొట్ట మొదటిసారిగా ఎడ్యుకేషన్ టెస్టింగ్ సర్వీసెస్ (ఇటిఎస్) ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ (యుఎస్‌ఎ), ఒక రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా విద్యార్థుల ప్రధాన పరీక్షకు సన్నద్ధతను (స్టూడెంట్ ప్రిపేర్‌నెస్) అంచనా వేస్తుండటం గర్వనీయమని అన్నారు. 3 నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు రోజువారీ టోఫెల్ తరగతులను నిర్వహించడం, మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని డిఇఒలకు సూచించారు. ఇప్పటికే నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 3 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఏప్రిల్ 10న, 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 12న మూల్యాంకనం జరగనుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటికే ఎన్‌సిఇఆర్‌టి ఆడియో విజువల్ కంటెంట్‌ను అందించిందని, తద్వారా విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు అది తోడ్పడనుందని పేర్కొన్నారు.

యుఎన్‌ఐను అదానీ బంధువులకు కట్టబెట్టొద్దు

- ఉద్యోగుల తొలగింపును నిలిపేసి.. వేతన బకాయిలు చెల్లించాలి
- ఎన్‌ఎజె, డియుజె, ఎపిడబ్ల్యుజెఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో వార్తా సేకరణలో ప్రత్యేకతను చాటుకున్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా (యుఎన్‌ఐ) ఉద్యోగుల బకాయి వేతనాలు రూ.125 కోట్లను తక్షణమే చెల్లించాలని నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్‌ఎజె), ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (డియుజె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) డిమాండ్ చేశాయి. అలాగే యుఎన్‌ఐలో పనిచేస్తున్న 700 మంది జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం ఎన్‌ఎజె అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ కొండయ్య, ఎస్‌కె పాండే, డియుజె అధ్యక్ష, కార్యదర్శులు సుజాత మధోక్, ఎఎం జిగ్నేష్, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు ఒక ప్రకటన విడుదల చేశారు. యుఎన్‌ఐ కూడా అదానీ బంధువు రాకేష్ రమణ్‌భాయ్‌షాకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. 2023 ఏప్రిల్‌లో యుఎన్‌ఐ ఉద్యోగులు వేతనాల కోసం క్లెయిమ్ చేసుకుంటే యుఎన్‌ఐ ఎన్‌సిఎల్‌టిలో దివాళా పిటిషన్ దాఖలు చేసిందని పేర్కొన్నారు. ఎన్‌సిఎల్‌టి వేసిన బిడ్డింగ్‌లలో ఎక్కువ సంస్థలు పాల్గొనే అవకాశం వున్నా.. కేవలం అదానీ బంధువు రాకేష్ రమణ్‌భాయ్‌షా సంస్థ ఒక్కటే బిడ్ వేసిందని తెలిపారు. తక్కువకు బిడ్ వేస్తే ఉద్యోగులకు రావాల్సిన వేతన బకాయిలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం వుందని, తక్షణం ఈ ప్రక్రియను నిలుపదల చేసి ఓపెన్ బిడ్డింగ్‌లో ఎక్కువ సంస్థలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. యుఎన్‌ఐలో పనిచేస్తున్న ఒక్కొక్క జర్నలిస్టుకు సగటున రూ.18 నుంచి రూ.42 లక్షల వరకు బకాయిలున్నాయని తెలిపారు. మార్చి 2017 నుండి వున్న వేతన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఓడరేవుల ఆదాయం అంతంతే!

- ఏటా 2 నుంచి మూడొందల కోట్లే రాబడి
- అగ్రస్థానంలో కాకినాడ ఓడరేవు
- తరువాత స్థానంలోనే కృష్ణపట్నం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఓడరేవుల ద్వారా రాష్ట్ర ఖజానాకు అంతంతమాత్రంగానే ఆదాయం లభిస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం ఏటా కేవలం రెండు నుంచి మూడు వందల కోట్ల వరకు మాత్రమే ఆదాయం లభిస్తోంది. ఇందులో నిర్వహణ వ్యయంపోను అతితక్కువగా మిగులు ఉంటోంది. కాకినాడలోని రెండు పోర్టులు (ఏంకరేజ్, డీప్ వాటర్ పోర్టులు), రవ, గంగవరం, కృష్ణపట్నం ఓడరేవులు రాష్ట్రంలో ఉన్నాయి. వీటి ద్వారా అత్యధికంగా వంద మిలియన్ టన్నుల వరకు కార్గొ రవాణా జరుగుతోంది. అయితే తాజాగా గణాంకాల మేరకు ఆదాయం మాత్రం తక్కువగా లభిస్తున్నట్లు తేలింది. లెక్కలు తేలిన ఐదు ఓడరేవుల్లో కాకినాడలోని రెండు ఓడరేవుల ద్వారానే ఎక్కువ ఆదాయం లభించగా, రెండో స్థానంలో కృష్ణపట్నం ఉన్నట్లు తేలింది. కాకినాడలోని రెండు ఓడరేవుల ద్వారా గత 13 సంవత్సరాల్లో 195 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరిగింది. దీని ద్వారా 1530 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది.

అలాగే కృష్ణపట్నం ఓడరేవు ద్వారా 494 మిలియన్ టన్నుల సరుకు రవాణా అయింది. ఈ రవాణా ద్వారా 504 కోట్ల వరకు ఆదాయం సమకూరినట్లు తేలింది. సరుకు రవాణాలో కృష్ణపట్నం ఓడరేవు ముందు వరుసలో ఉన్నప్పటికీ, ఆదాయంలో మాత్రం కాకినాడలోని రెండు ఓడరేవులే తొలి స్థానంలో కనిపిస్తున్నాయి. ఇక గంగవరం ఓడరేవు ద్వారా 256 కోట్ల వరకు ఆదాయం సమకూరగా, 'రవ' పోర్టు ద్వారా కేవలం 49 కోట్లు మాత్రమే వచ్చింది. ఈ పోర్టు ద్వారా అతి తక్కువగా 7.86 మిలియన్ టన్నుల సరుకు మాత్రమే రవాణా జరిగినట్లు లెక్కలు తేల్చారు.

ఓడరేవుల ఆదాయం ఇలా...

ఏడాది	కార్గొ మిలియన్ టన్స్	ఆదాయం రూ.కోట్లలో
2011-12	43.89	103.34
2012-13	51.84	126.48
2013-14	58.66	144.10
2014-15	83.42	185.39
2015-16	72.70	183.04
2016-17	69.59	165.28
2017-18	86.23	182.93
2018-19	102.89	229.19
2019-20	99.44	226.82
2020-21	89.24	285.60
2021-22	101.46	320.16
2022-23 (నవంబర్ వరకు)	68.56	187.78
మొత్తం	**927.92**	**2340.11**

ప్రభుత్వానికి ఉద్యమ కార్యాచరణ నోటీసు

- ఎపి జెఎసి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం కోరుతూ ఈ నెల 14 నుంచి 27 వరకు చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన నోటీసును మంగళవారం ఎపి జెఎసి ఛైర్మన్ బండి శ్రీనివాసరావు, సెక్రటరీ జనరల్ జి హృదయరాజు నేతృత్వంలోని ప్రతినిధుల బృందం సిఎస్ ఒఎస్‌డి కె వెంకట కృష్ణ, జిఎడి అదనపు కార్యదర్శి శ్రీనివాసరావుకు అందజేశారు. సమస్యల పరిష్కారం కోసం మూడు దశల ఆందోళన కార్యక్రమాల షెడ్యూల్ నోటీసును కూడా జతచేశారు.

ఈ నెల 14న నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావడం, తహాశీల్దారు/సబ్ కలెక్టర్/కలెక్టర్లకు వినతులు ఇవ్వడం, 15, 16 తేదీల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి తాలూకా/పాఠశాలల్లో నిరసనలు, 17న తాలూకా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు నిర్వహణ, 20న కలెక్టరేట్ల వద్ద ర్యాలీలు, ధర్నాలు, 21 నుంచి 24 వరకు జిల్లా కేంద్రాల పర్యటనలు, 27న చలో విజయవాడ నిర్వహించనున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఛైర్మన్లు హెచ్ తిమ్మన్న (ఎస్‌టియు), ఎన్ వెంకటేశ్వర్లు (యుటిఎఫ్), శ్రీనివాసరావు (ఎన్‌ఎంయుఎ), ఎన్ చంద్రశేఖర్ (నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం), కెవి శివారెడ్డి (ఎపి ఎన్‌జిఒ సంఘం), విఇతో పాటు సెక్రటేరియట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నాఫ్కాబ్ డైరెక్టరుగా చలసాని రాఘవేంద్రరావు ఎన్నిక



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అర్బన్ బ్యాంకులు, క్రెడిట్ సొసైటీల జాతీయ సమాఖ్య (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ (నాఫ్కాబ్) డైరెక్టరుగా ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు ఎన్నికయ్యారు. న్యూఢిల్లీలోని నేషనల్ కో-ఆపరేటివ్ యూనియన్ ఆడిటోరియంలో జరిగిన ఎన్నికల్లో రాఘవేంద్రరావు 211 ఓట్లు సాధించారు. నాఫ్కాబ్‌కు మొత్తం వివిధ కేటగిరిల నుంచి 19 మంది డైరెక్టర్లు ఎన్నిక కావాల్సి వుండగా, ఇప్పటికే 12 మంది ఏకగ్రీవమయ్యారు. అర్బన్ బ్యాంకులకు కేటాయించిన 7 స్థానాలకు ప్రత్యక్షంగా ఎన్నిక జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి చలసాని రాఘవేంద్రరావు గెలుపొందారు. ఈ పదవిలో ఆయన ఐదేళ్లపాటు కొనసాగనున్నారు. కృష్ణా జిల్లా నూజివీడు మండలం వెంకటాద్రిపురం గ్రామానికి చెందిన రాఘవేంద్రరావు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులుగా, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీ ఫెడరేషన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 1993లో తొలిసారి బ్యాంకు డైరెక్టరుగా ఎన్నికైన ఆయన 2006 నుంచి 2013 వరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా, ఆ తర్వాత ఛైర్మన్‌గా సేవలందించారు. కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చిన ఆయన గతంలో విశాఖ నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా, జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేశారు.

మంత్రాల నెపంతో తల్లీకొడుకు దారుణ హత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో మంగళవారం మధ్యాహ్నం బొల్లపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల సమ్మక్క(55), ఆలకుంట్ల సమ్మయ్య(35) దారుణ హత్యకు గురయ్యారు. వారికి మంత్రాలు వస్తాయనే అనుమానంతో అదే గ్రామానికి చెందిన శివరాత్రి కుమార్ అతి కిరాతకంగా హత్య చేశాడు. వివరాలిలా ఉన్నాయి.. కొంతకాలంగా శివరాత్రి కుమారస్వామి, ఆలకుంట్ల సమ్మయ్య కుటుంబాల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. సమ్మయ్య కుటుంబీకులకు మంత్రాలు వస్తాయని కుమారస్వామి ఆరోపించేవారు. ఈ క్రమంలో గ్రామంలో పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీలు పెట్టారు. గత శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో సమ్మయ్య, కుమారస్వామి మధ్య వాగ్వివాదం జరిగింది. సమ్మయ్య కుటుంబ సభ్యులు అదే రోజు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కుమారస్వామిపై కేసు పెట్టారు. 13న సమ్మయ్య తల్లి సమ్మక్క, తండ్రి కొమురయ్య, భార్య రజితతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. తిరిగి ఆటోలో ఇంటికి వెళ్తుండగా.. కుమారస్వామి ఆటోలో వెళ్తూ ఎదురుపడ్డారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. స్థానికులు చూస్తుండగానే కుమారస్వామి ఆటోలో నుంచి ఇనుప రాడ్డు తీసి మొదట సమ్మయ్య తలపై దాడి చేయడంతో అక్కడికక్కడే చనిపోయారు. ఆ తర్వాత సమ్మయ్య తల్లి సమ్మక్క తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కుమారస్వామిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మెరిసిన తెలుగు తేజాలు

(మొదటిపేజీ తరువాయి)

కనబర్చారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఇద్దరు ...

అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కె. గంగవరం మండలం సుందరపల్లి గ్రామానికి చెందిన అడపా తరుణ్ వెంకట లోకేష్ జెఇఇ మెయిన్ పరీక్షలో ప్రతిభ కనబర్చాడు. మాజీ సహకార సంఘం అధ్యక్షుడు అడపా నారాయణ స్వామి, మాజీ సుందరపల్లి సర్పంచ్ అడపా పద్మ సూర్య రామలక్ష్మి దేవి దంపతుల కుమారుడైన వెంకట లోకేష్ 99.36 శాతం స్కోర్ సాధించాడు.

ఇదే జిల్లాలోని అలమూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు కుమారుడు శ్రీసాయి విద్యాధర్ 99.1068 పర్సంటేజ్‌తో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. శ్రీసాయి విజయవాడ చైతన్య కాలేజీలో చదువుతున్నాడు. పదవ తరగతిలో 585 మార్కుల తోనూ, పాలిసెట్లో రాష్ట్రస్థాయిలో 35వ ర్యాంక్ సా ధించి విద్యాధర్ తన ప్రతిభను నిరూపించుకున్నాడు.

బిజెపికి మద్దతునిచ్చే పార్టీలను ఓడించండి

(మొదటిపేజీ తరువాయి)

అటువంటి వ్యాక్సిన్ వేస్తే మన నాయకులకు కనీసం ధైర్యమైన వస్తుందని ఎద్దేవా చేశారు. జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వివి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అనే ప్రచారంలో రాష్ట్రంలోని పార్టీలు ఉన్నాయని, అవసరమైతే ప్రత్యేక హోదా ఇవ్వవచ్చని 15వ ఆర్థిక సంఘం అధ్యక్షులు ఎన్‌కె సింగ్ చెప్పారనే విషయాన్ని గుర్తు చేశారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ..ఎపికి ప్రత్యేక హోదా పదేళ్లయినా ఉండాలని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి పది ఏళ్లు పాలించినా హోదా ఇవ్వలేదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు అందివ్వకుండా కాలయాపన చేస్తున్నారని, గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఇంత ద్రోహం చేసిన బిజెపిని రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. ఈ సమావేశంలో ఆంధ్ర మేధావుల ఫోరం అధ్యక్షులు ప్రొఫెసర్ జి.అప్పలనాయుడు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ రమేష్, విభజన హామీల సాధన సమితి సహాయ కార్యదర్శి కనిశెట్టి సురేష్‌బాబు పాల్గొన్నారు.

'ఢిల్లీ చలో' ఉద్రిక్తం

(మొదటిపేజీ తరువాయి)

అధిగమించి రైతులు రాజధానిలో ప్రవేశించారు.. ఘాజిపూర్, సింఘూ బోర్డర్ల వద్ద ట్రాక్టర్లు బారులు తీరాయి. ఘజియాబాద్, నోయిడా మార్గంలోనూ అదే పరిస్థితి.

అరెస్ట్ చేసిన రైతులను నిర్బంధించేందుకు బావనా స్టేడియంను తాత్కాలిక జైలుగా మార్చాలంటూ కేంద్రం చేసిన విజ్ఞప్తిని ఢిల్లీ ప్రభుత్వం తోసిపుచ్చింది.

రోడ్లపై తిరుగాడే హక్కు రైతులకు ఉంది:హైకోర్టు

కేంద్ర ప్రభుత్వ అధీనంలోని ఢిల్లీ పోలీసులు మంగళవారం నాడు రైతుల ఢిల్లీ చలోను అడ్డుకునేందుకు ఎక్కడికక్కడ బారికేడ్లు, రోడ్లపై ఇనుక మేకులు, సిమెంటు దిమ్మెలు ఉంచడంపై ఢిల్లీ హైకోర్టు సీరియస్ అయింది. రైతులకు రోడ్లపై తిరుగాడేహక్కు ఉందని స్పష్టం చేసింది. రైతులు నిరసన తెలిపేందుకు స్థలాలను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపింది.

ఢిల్లీ చలోకు వచ్చిన రైతులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని భారతీయ కిసాన్ యూనియన్(బికెయు) చీఫ్ రాకేష్ తికాయత్ హెచ్చరించారు. 'దేశంలో అనేక రైతు సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘానిది ఒక్కో సమస్య. ఆ సమస్యల పరిష్కారం నిమిత్తం ఢిల్లీ బయలుదేరిన రైతులకు ఇబ్బందులు సృష్టించొద్దు. మేం వారికి దూరంగా లేము. అవసరమైతే వారికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.

ఇదిలావుండగా ఢిల్లీ చలో ఆందోళనకు కాంగ్రెస్ మద్దతు ఉందన్న వార్తలను పంజాబ్ కిసాన్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్వన్ సింగ్ పాంధర్ తోసిపుచ్చారు.

కనీస మద్దతు ధరపై హడావిడిగా చట్టాన్ని చేయడం సాధ్యం కాదని కేంద్ర వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా అన్నారు.రైతులతో రెండు దఫాలు చర్చలు జరిగాయని, మరో దఫా చర్చలు బుధవారం ఉదయం జరగనున్నాయని కేంద్ర మంత్రి అర్జున్ ముండా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరి వీడాలని భారతీయ కిసాన్ యూనియన్ అధ్యక్షుడు నరేష్ తికాయత్ కోరారు.

తాము అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు కనీస మద్దతు ధర అందించేందుకు చట్టాన్ని తీసుకొస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఇది న్యాయం దిశగా తాము అందిస్తున్న తొలి గ్యారంటీ అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన పేర్కొన్నారు. వివరించారు. రైతుల న్యాయమైన డిమాండ్‌ను అంగీకరించాల్సింది పోయి బిజెపి ప్రభుత్వం వారిపై నిర్బంధాన్ని ప్రయోగించడం దారుణమని అన్నారు

రైతాంగంపై కేంద్ర ప్రభుత్వ దమనకాండను ఖండించాలి

- ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఢిల్లీలోని శంబూ బోర్డర్ వద్ద రైతాంగంపై కేంద్ర ప్రభుత్వం సాగించిన దమనకాండను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మంగళవారం సమన్వయ సమితి నాయకులు వై కేశవరావు, కెవి ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం తక్షణమే రైతు సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న గ్రామీణ బంద్ నేపథ్యంలో గ్రామ గ్రామాన రైతులు, కార్మికులను సమీకరించి ప్రదర్శనలు, సభలు జరపాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక సాయం చెక్కును అందిస్తున్న భువనేశ్వరి

అధైర్యపడకండి.. అండగా ఉంటాం

- టిడిపి కార్యకర్త కుటుంబ సభ్యులతో భువనేశ్వరి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

టిడిపి కుటుంబ సభ్యులు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీ కష్టాల్లో పార్టీ అండగా ఉంటుందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. చంద్రబాబు నాయుడు అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన వారి కుటుంబసభ్యులను మంగళవారం ఆమె పరామర్శించారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం చెక్కులను అందించారు. పుట్టపర్తి మండలం నిడిమామిడి పంచాయతీ గాజులపల్లి గ్రామంలో టిడిపి కార్యకర్త మునిమడుగు బావయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.మూడు లక్షల ఆర్థిక సాయం చెక్కును అందించారు. అనంతరం ఓబుళదేవరచెరువు, తనకల్లు మండలాల్లో పలు కుటుంబాలను పరామర్శించారు. ఆమె వెంట మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పరిటాల సునీత, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, ఎమ్మెల్సీ అనురాధ, మాజీ ఎమ్మెల్యేలు బికె.పార్థసారధి, కందికుంట వెంకటప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, సామకోటి ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

జనవరిలో స్థిర రిజిస్ట్రేషన్లు : నైట్‌ఫ్రాంక్ ఇండియా

హైదరాబాద్ : ప్రస్తుత ఏడాది జనవరిలో హైదరాబాద్‌లో నివాస రిజిస్ట్రేషన్లు స్థిరంగా నమోదయ్యాయని నైట్ ఫ్రాంక్ ఇండియా ఓ రిపోర్ట్‌లో తెలిపింది. గడిచిన నెలలో నగరంలో 5,411 రెసిడెన్షియల్ ప్రాపర్టీలు నమోదయ్యాయని పేర్కొంది. వీటి విలువ రూ.3,279 కోట్లుగా ఉందని తెలిపింది. గతేడాదితో పోల్చితే విలువలో మాత్రం 24 శాతం పెరుగుదల చోటు చేసుకున్నట్లు పేర్కొంది. 2024 జనవరిలో నమోదయిన గృహాలలో 71 శాతం కూడా 1,000 – 2,000 చదరపు అడుగుల పరిమాణంలోనివని పేర్కొంది. రూ.1 కోటి, అంతకంటే ఎక్కువ ధర కలిగిన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో భారీ పెరుగుదల చోటు చేసుకుందని వెల్లడించింది. 2023లో అధిక ధర కలిగిన నివాసాల వాటా 8 శాతంగా ఉండగా.. 2024 జనవరిలో ఈ వాటా 14 శాతానికి చేరినట్లు తెలిపింది.

కడప-బెంగళూరు రైల్వేలైన్‌కు గ్రహణం

- మ్యాచింగ్ గ్రాంటు పేరుతో నాటకం
- ముద్దనూరు-ముదిగుబ్బ లింకు పేరుతో కాలయాపన

పెండ్లిమర్రి వద్ద కంపచెట్ల మధ్య రైల్వే ట్రాక్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులకు గ్రహణం పట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మ్యాచింగ్ గ్రాంట్లతో ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయలేదనే పేరుతో బిజెపి సర్కారు నాటకమాడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ముద్దనూరు-ముదిగుబ్బ రైల్వేలైన్ లింకుతో ఖర్చు తగ్గుతుందని లేఖ రాయడంతో ఈ పనులు మూలనపడ్డాయి. రూ.2200 కోట్లతో కడప- బెంగళూరు రైల్వేలైన్‌కు 2006లో ఆమోదం లభించింది. కేంద్రం 50 శాతం, రాష్ట్రం 50 శాతం నిధులు భరించాలి. మాజీ సిఎం వైఎస్ఆర్ హయాంలో ఈ పనులు పట్టాలెక్కాయి. కడప నుంచి పెండ్లిమర్రి, నందిమండలం మీదుగా రాయచోటి, చిన్నమండెం, చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు, కర్ణాటకలోని మాడగట్ట నుంచి కోలార్ వరకు రైల్వేలైన్ అలైన్‌మెంట్‌కు రూపకల్పన చేశారు. రెండు జోన్ల పరిధిలో 257 కిలోమీటర్లు కాగా మన రాష్ట్ర పరిధిలో 205 కిలోమీటర్లు..మిగతా కర్ణాటక రాష్ట్రం పరిధిలోకి వస్తుంది. ఈ పనులను నాలుగు దశల్లో పూర్తి చేయాల్సి ఉంది. మొదటి దశ కడప నుంచి వాయల్పాడు, రెండవదశ వాయల్పాడు నుంచి కర్ణాటక రాష్ట్రం సరిహద్దు వరకు, మూడు,నాలుగు దశలు (సౌత్ సెంట్రల్ జోన్) కర్ణాటక పరిధిలోకి వస్తాయి. మొదటి దశలో కడప నుంచి పెండ్లిమర్రి, నందిమండలం మీదుగా రాయచోటి, చిన్నమండెం, చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు వరకు పనులు చేపట్టాల్సి ఉండగా ఇందులో కడప నుంచి పెండ్లిమర్రి వరకు కేవలం 21 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. వైఎస్ఆర్ మరణానంతర ప్రభుత్వాలు చొరవ చూపకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. నిర్మాణ వ్యయంలో సగం వాటా భరించాల్సి ఉండటంతో.. కేవలం కడప జిల్లా ముద్దనూరు నుంచి పులివెందుల మీదుగా అనంతపురం జిల్లా ముదిగుబ్బ వరకు 72 కిలోమీటర్ల కొత్తలైన్ నిర్మించడం ద్వారా కడప నుంచి బెంగళూరుకు రైల్వే మార్గం అందుబాటులోకి వస్తుందని వైసిపి ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. దీనికి రైల్వే బోర్డు ఆమోదం తెలిపితే చిత్తూరు జిల్లా మీదుగా వెళ్లాల్సిన కడప-బెంగళూరు రైల్వేలైను.. ముద్దనూరు నుంచి ముదిగుబ్బకు పరిమితం కానుంది. తాజాగా ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌లో రూ.10 లక్షలు కేటాయించింది. కేంద్ర బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే రైల్వేలైన్ ఇప్పట్లో పూర్తి కావడం కష్టమే!

లేబొరేటరీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

ఉచితంగా 2 వేల ఆన్‌లైన్ కోర్సులు

- 40 వేల మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్
- మంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-విజయనగరం

ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలోనే ఆన్‌లైన్ విధానంలో పలు కోర్సులు అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ప్రపంచంలోని పలు ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని, ఎడెక్స్ కార్యక్రమం ద్వారా సుమారు రెండు వేల ఆన్‌లైన్ కోర్సులను రాష్ట్ర విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. విజయనగరంలోని జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం చుట్టారు. సుమారు రూ.3.25 కోట్లతో నిర్మించిన బాలికల హాస్టల్ భవనాన్ని, ఒక్కొక్కటి రూ.1.25 కోట్లతో నిర్మించిన సివిల్, మెటలర్జీ లేబొరేటరీ భవనాలను ప్రారంభించారు. సుమారు రూ.3.80 కోట్లతో నిర్మించనున్న వైస్ ఛాన్సలర్ లాంజ్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో విశ్వవిద్యాలయ మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ త్వరలో తీసుకొచ్చే ఆన్‌లైన్ కోర్సు ఫీజులను సైతం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. అలాగే రాష్ట్రంలోని 40 వేల మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కోసం ప్రముఖ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ఇంటర్న్‌షిప్ కాలంలో విద్యార్థులకు స్టైఫండ్ కూడా వస్తుందన్నారు. ఈ రెండు కార్యక్రమాలను ఈ నెల 16న ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని మంత్రి వెల్లడించారు. విద్యాసంస్థల్లో పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించడంతోపాటు, అవసరమైన ఉపాధ్యాయులు, అధ్యాపకులను కూడా నియమిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగానే సుమారు 2,200 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అధ్యాపకుల ఖాళీల భర్తీ చేపట్టామన్నారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయాన్ని ప్రపంచస్థాయి యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, జెఎన్‌టియుజివి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ జయసుమ, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సంహిత సెక్షన్ 106 రద్దు చేయాలి

ఎఐఆర్‌టిడబ్ల్యు ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య

సభలో మాట్లాడుతున్న ఆర్ లక్ష్మయ్య

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి జిల్లా

ఆటో డ్రైవర్లకు ప్రమాదకరంగా ఉన్న భారత న్యాయ సంహిత సెక్షన్ 106 రద్దు చేయాలని ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సుందరయ్య భవనంలో మంగళవారం కాట్రేడ్డి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో ఉన్న ఐపిసిలోని 304 సెక్షన్ ప్రకారం డ్రైవర్లకు ప్రమాదం జరిగినప్పుడు ఉన్న అవకాశాన్ని తీసేసి డ్రైవర్లకు భారీ జరిమానా, శిక్షలు వేసే విధంగా నూతన చట్టాలను తీసుకొచ్చారని విమర్శించారు. దేశవ్యాప్తంగా పది కోట్ల మంది రవాణా రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అటువంటి రంగాన్ని పెద్ద పెద్ద కంపెనీలకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లు మాత్రమే కారణమని, అందుకోసం కొత్త చట్టాలను తీసుకొస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. రోడ్ల ప్రమాదాలకు కారణం డ్రైవర్లు మాత్రమే కాదని, జాతీయ రహదారుల నిర్మాణ లోపం ఉందని చెప్పారు. ప్రమాదాలు జరిగితే వాటి కారణాలను పరిశీలించే కమిటీలను వేయడం లేదన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచడంతో రవాణా రంగ కార్మికులపై విపరీతమైన భారం పడిందన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, బంకురు ప్రసాద్, గాజుల నాగేశ్వరరావు, పోతు వెంకటరమణ, పి సురేష్ మాట్లాడారు.

ఈ ఏడాది రైల్వేపై తప్ప వేరే భారం ఉండదు

- ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక్క రైల్వేపై తప్ప, మిగిలిన ఎవరిపైనా భారం వేయడం లేదని ఎపి ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమిషన్ (ఎపిఇఆర్‌సి) ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి తెలిపారు. డిస్కం ప్రతిపాదనలను పరిశీలించిన తర్వాత ఎవరిపై ఎలాంటి భారాలు వేయడం లేదని, ఒక్క రైల్వే విభాగానికి మాత్రం ఏడాదికి 100 కోట్ల రూపాయల భారాన్ని వేయనున్నట్లు తెలిపారు. తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం స్టేట్ అడ్వైజరీ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. అనంతరం నాగార్జునరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్రంలోని మూడు డిస్కంలు అందజేశాయని తెలిపారు. సమగ్రంగా పరిశీలించామని, జనవరి 27 నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకూ బహిరంగ విచారణ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా వినతులను స్వీకరించామని చెప్పారు. సమావేశంలో ఎపిఇఆర్‌సి సభ్యులు పివిఆర్ రెడ్డి, ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురామయ్య రాజీనామా

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో వైసిపికి షాక్ తగిలింది. నియోజకవర్గంలో సీనియర్ నేత, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉన్న చెరుపుచెర్ల రఘురామయ్య మంగళవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. కర్నూలులోని ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పార్టీలో చేరింది మొదలు నేటి వరకు తనకు తగిన గుర్తింపు లేకుండా పోయిందని, పార్టీలోకి తాను తీసుకువచ్చిన వారికి ఇచ్చిన గుర్తింపు కూడా తనకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా అర్హతలు కలిగిన తన మిత్రుడు నందికొట్కూరు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్‌కు సీటు కేటాయించకపోవడం తనను తీవ్ర మనస్తాపానికి గురిచేసిందన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినంత మాత్రాన ముఖ్యమంత్రి అంబేద్కర్‌వాది కాలేరని అన్నారు. వైసిప పాలన అవినీతి నిలయంగా మారిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తాను వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

నిరుద్యోగులు అధైర్య పడొద్దు

- అధికారంలోకి వస్తే ఏటా జాబ్ కేలండర్
- శంఖారావం సభల్లో నారా లోకేష్

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి / విజయనగరం ప్రతినిధి

రాష్ట్రంలో ఉద్యోగాల్లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి-జనసేన మధ్యలో చిచ్చు పెట్టేందుకు వైసిపి పేటిఎం బ్యాచ్ ప్రయత్నిస్తోందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవినీతిపై చర్చించడానికి నేను సిద్ధం, మీరు సిద్ధమా? అని జగన్‌కు సవాల్ విసిరారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, కురుపాంలో మంగళవారం నిర్వహించిన శంఖారావం సభల్లో ఆయన మాట్లాడారు. ఏటా జాబ్ కేలండర్ విడుదల చేసి ఖాళీ పోస్టులు భర్తీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లు నోటిఫికేషన్‌లు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఎన్నికల ముందు 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ఏడాదికి 6 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మడమతిప్పారని విమర్శించారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి స్టడీ సర్కిళ్లను మూసేశారని, ఫీజురీయింబర్స్‌మెంట్ ఎత్తేశారని అన్నారు. నిరుద్యోగులు అధైర్యపడొద్దని, టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏటా జాబ్ కేలండర్ ఇస్తామని హామీ ఇచ్చారు. షర్మిలపై వైసిపి పేటిఎం బ్యాచ్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఇంట్లో మహిళలకే రక్షణ కల్పించలేని వ్యక్తి మనకు రక్షణ కల్పిస్తారా? అని ప్రశ్నించారు. 'మనం కొన్న భూమి పత్రాలు, సర్వే రాళ్లపైనా జగన్ రెడ్డి బొమ్మ పెడుతున్నారని, మీ బిడ్డనంటూ చివరకు మీ భూములు లాక్కుంటారు' అని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమ తీసుకురాలేదని విమర్శించారు. విశాఖలో రూ.500 కోట్ల ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్నారని, ఆ డబ్బులతో పేదలకు వేల ఇళ్లు కట్టవచ్చని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని మద్యం బ్రాండ్లు తీసుకొచ్చి వాటిపైనా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. గిరిజనులకు రావాల్సిన 16 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారన్నారు.

విశాఖ రైల్వే జోన్‌కు భూములు కేటాయించలేదని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే గిరిజనులకు జగన్ ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలు తిరిగి ప్రవేశపెడతామని, వంశధార నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వమే నడిపిస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్‌జియుకెటి కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమకు మినిమమ్ టైమ్ స్కేల్‌ను వర్తింపజేయాలని లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. సభల్లో ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు, టిడిపి నేతలు కూన రవికుమార్, కలమట వెంకటరమణ, నిమ్మల జయకృష్ణ, తోయిక జగదీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

అదాని కేసు పున:సమీక్షించాలి

- సిట్ దర్యాప్తునపై ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటీషన్
- సుప్రీంకోర్టును కోరిన అనామికా జైస్వాల్

ముంబయి : అదాని- హిండెన్ బర్గ్ కేసును పున:సమీక్షించాలనే డిమాండ్ వచ్చింది. ఈ కేసులో సిట్ దర్యాప్తును నిరాకరిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఇటీవల ఇచ్చిన తీర్పును సమీక్షించాలని మంగళవారం పిటిషన్ దాఖలయ్యింది. అసలు కేసులో పిటిషనర్లలో ఒకరైన అనామికా జైస్వాల్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. జనవరి 3న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరారు. ఈ కేసులో సుప్రీం ఇచ్చిన 46 పేజీల తీర్పులో సెబి నుండి దర్యాప్తును సిట్‌కు బదిలీ చేయడానికి ఎటువంటి కారణం లేదని పేర్కొంది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించి కోర్టులో పిటిషన్లు దాఖలు కాగా సుప్రీం తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే.

అదాని కంపెనీల ఆర్థిక అవకతవకలపై హిండెన్‌బర్గ్, ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) చేసిన ఆరోపణలపై సెబీ చేసిన దర్యాప్తును తప్పుపట్టలేమని తెలిపింది. ఈ కేసు విచారణను సెబి నుంచి సిట్‌కు బదిలీ చేయడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. పెండింగ్‌లో ఉన్న రెండు కేసులపై దర్యాప్తును మూడు నెలల్లో పూర్తి చేయాలని సెబీకి సూచించింది. కాగా.. దీనిపై తాజాగా జైశ్వాల్ రివ్యూ పిటీషన్ వేశారు. సిట్ దర్యాప్తును సుప్రీంకోర్టు తిరస్కరించడంలో స్పష్టమైన లోపాలు ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇలాంటి వైఫల్యాలు చివరకు చట్టబద్ధమైన ఉల్లంఘనలకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఎస్‌సిఆర్ఆర్ 1957లోని రూల్ 19ఎను అదాని గ్రూపు కంపెనీలు స్పష్టంగా ఉల్లఘించాయని పిటిషనర్ పేర్కొన్నారు. అదాని గ్రూపుల్లో డొల్ల కంపెనీల పెట్టుబడులపై ఇది వరకు డిఆర్ఐ చేసిన విచారణను గుర్తు చేశారు. పెండింగ్‌లో ఉన్న రెండు దర్యాప్తులను గడువులోగా పూర్తి చేయడానికి సెబికి గడువు విధించాలని సుప్రీంకోర్టును పిటిషనర్ కోరారు.

వైసిపిలో సామాజిక న్యాయం లేదు

- ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపిలో సామాజిక న్యాయం నేతిబీర కాయ చందంగా మారిందని వైసిపి బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి విమర్శించారు. గుంటూరులోని తన నివాసంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి పాలనలో బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం లేదన్నారు. కీలక పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలకు పదవులు ఇస్తున్నట్టు చెప్పుకుంటున్నా పెత్తనం కొంత మంది చేతుల్లోనే ఉందని విమర్శించారు. బడుగు బలహీన వర్గాలకు ఆత్మగౌరవం ముఖ్యమని అన్నారు. 56 కార్పొరేషన్‌లకు ఛైర్మన్, డైరక్టర్లను ఎంపిక చేసినా ఎవరికి ఎటువంటి అధికారాలు, నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. పదవులు అలంకార ప్రాయంగా ఉన్నాయని, ఏనాడు సిఎం జగన్ 56 మంది కార్పొరేషన్ ఛైర్మన్లతో కనీసం సమీక్ష చేయలేదని విమర్శించారు. తన వెనుక ఎవరో ఉండి మాట్లాడిస్తున్నారని నెల్లూరు ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్ పేర్కొనడం సత్యదూరం అన్నారు. తాను సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని, బిసిల ఆత్మగౌరవం కోసం పోరాడుతున్నానని తెలిపారు. గత ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోయినా వైసిపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేశానని, అలాంటిది తనకు ఏడాదిన్నరగా సిఎం అపాయిమెంట్ కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73398918	అన్నదాసు శివరామ కృష్ణ	29-01-22	68000	0050-విశాఖపట్నం – ద్వారకానగర్	23-02-2024 3.30 PM
2	73342163	అనంతనాగ మల్లేశ్వరరెడ్డి దుగ్గిరెడ్డి	09-12-21	18801	0189-గుంటూరు -లక్ష్మీపురం	21-02-2024 3.30 PM
3	74452670	ఉప్పరి దుగ్గెన్న	11-08-23	115000	0742-కర్నూల్ -కృష్ణ జ్యోత్స్న కాంప్లెక్స్	22-02-2024 3.30 PM
4	73595283	చప్పా ఈశ్వరరావు	01-07-22	118000	1032-అనకాపల్లి	22-02-2024 3.30 PM
5	74103112	భోగతి సాయి ప్రత్యూష	06-04-23	205000	1622-తాడిపత్రి	22-02-2024 3.30 PM
6	74417067	పెద్దేటి నరసింహులు	01-08-23	51000	2275-బద్వేల్	21-02-2024 3.30 PM
7	73814514	నాగలకుంట్ల వెంకటసాయి వివేక్ ఆనందరెడ్డి	17-11-22	48000	2275-బద్వేల్	21-02-2024 3.30 PM
8	73254332	నలదల రామ్ గోపాల్	29-09-21	2651000	2392-చీరాల	21-02-2024 3.30 PM
9	73558824	గుండ్రెడ్డి రామకోటేశ్వర రావు	07-06-22	1360000	2392-చీరాల	21-02-2024 3.30 PM
10	74100439	గడీల సంతోష్	05-04-23	159800	2397-సత్తెనపల్లి	22-02-2024 3.30 PM
11	73408302	కాంతవరపు కోటేశ్వరరావు	07-02-22	134000	2397-సత్తెనపల్లి	22-02-2024 3.30 PM
12	73963344	గడీల సంతోష్	31-01-23	74000	2397-సత్తెనపల్లి	22-02-2024 3.30 PM
13	73796345	ఉయ్యాల ప్రభుదాసు	07-11-22	17000	2437-చిలకలూరిపేట	26-02-2024 3.30 PM
14	73115410	ఉప్పుమాగులూరు శారద	07-07-21	167000	2437-చిలకలూరిపేట	26-02-2024 3.30 PM
15	73854914	షేక్ మహబూబ్ బాషా	07-12-22	161500	2438-యెమ్మిగనూరు	22-02-2024 3.30 PM
16	74155060	షేక్ అయాషా	29-04-23	24400	2477-తెనాలి	22-02-2024 3.30 PM
17	73852339	దర్శి వెంకటస్వామి	07-12-22	176000	2642-బాపట్ల	23-02-2024 3.30 PM
18	74056545	ఎస్ విజయ భాస్కర్	15-03-23	26700	3347- పలమనేరు	22-02-2024 3.30 PM
19	73313370	వెల్లురు శ్రీనివాస్ రాజ్	16-11-21	63000	3991-MVP కాలనీ-విశాఖపట్నం	21-02-2024 3.30 PM
20	73822031	ధర్మబోట్ల నాగ్ కిషోర్	21-11-22	193000	4189-వేదాయపాలెం-నెల్లూరు	21-02-2024 3.30 PM
21	73820330	ప్రేమల మహాలక్ష్మి	19-11-22	45000	4189-వేదాయపాలెం-నెల్లూరు	21-02-2024 3.30 PM
22	73923678	బి ఆనంద్	10-01-23	30000	4246-రామ్ నగర్ అనంతపురం	23-02-2024 3.30 PM
23	74009608	కోదాడ వెంకటేశులు	20-02-23	102000	4890-కొమరిపాలెం-	21-02-2024 3.30 PM
24	73940372	దిమ్మిలి వీరేష్	19-01-23	131200	5140-అన్నవరం దేవస్థానం	22-02-2024 3.30 PM
25	74265642	మిన్నాగుల రవికుమార్	08-06-23	38000	6506-నందికొట్కూరు	23-02-2024 3.30 PM
26	455739488	షేక్ అబ్దుల్ రషీద్	15-11-22	73000	6514-ప్రొద్దుటూరు-మైదుకూరు రోడ్డు	23-02-2024 3.30 PM
27	74500999	పాలవల్లి సురేంద్ర	02-09-23	70300	6947-సూళ్లూరుపేట	22-02-2024 3.30 PM
28	74221877	చాట్ల సత్యనారాయణ	24-05-23	263000	7051-చీపురుపల్లి	21-02-2024 3.30 PM
29	73945823	షేక్ ఫజులుల్లా	20-01-23	242000	7055-వెంకట రమణ కాలనీ, కర్నూలు	21-02-2024 3.30 PM
30	74213939	షేక్ ముజీబ్ అహమ్మద్	22-05-23	211500	7055-వెంకట రమణ కాలనీ, కర్నూలు	21-02-2024 3.30 PM
31	74170461	అల్లాడ కుమార వర్మ	05-05-23	58000	7352-సింహాచలం టెంపుల్ రోడ్	23-02-2024 3.30 PM
32	74224982	చుండి హరి సుబ్బారావు	24-05-23	128000	8122-బాలాజీ నగర్-నెల్లూరు	23-02-2024 3.30 PM
33	74346802	పోతుల హర్షవర్ధన్	06-07-23	76000	8689-శ్రీశైలం	23-02-2024 3.30 PM
34	73829033	వల్లు కుమార్ రవీంద్ర	23-11-22	84000	9354-అజిత్ సింగ్ నగర్ – విజయవాడ	21-02-2024 3.30 PM
35	74594204	గణాచారి సునీల్ కుమార్	09-10-23	86700	9396-నూనెపల్లి	23-02-2024 3.30 PM
36	73570665	రాజేష్ రాగపాత్రుని	15-06-22	289500	2813-గాజువాక-వైజాగ్	22-02-2024 3.30 PM
37	73582977	రాజేష్ రాగపాత్రుని	22-06-22	200800	2813-గాజువాక-వైజాగ్	22-02-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

వికృత చేష్టలు

ప్రజలెన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్ర పెద్దగా గవర్నర్లు తమ పాత్ర పోషించాల్సింది ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పరిపాలనను అనిశ్చితిలో పడేయడం, అడ్డుకోవడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వ హయాంలో వికృత పోకడలు పోవడం దారుణం. ఏటా మొదటి సెషన్‌లో శాసన సభనుద్దేశించి చేసే ప్రసంగం నుంచి, బిల్లులు తొక్కిపెట్టడం, వీధి పోరాటాల వరకూ అన్నింటా ఒకే తీరులో కాషాయ పార్టీ ఏజెంట్లలా వ్యవహరిస్తున్నారు. తాజాగా తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి అసెంబ్లీలో ప్రవర్తించిన తీరు జుగుప్సాకరంగా ఉంది. తమిళనాడు ప్రభుత్వం రూపొందించిన ప్రసంగ పాఠాన్ని పూర్తిగా చదివేందుకు తిరస్కరించడంతోపాటు నాలుగు నిమిషాల్లోనే ముక్తసరిగా ముగించేశారు. రాజ్యాంగ నియమాలను, సభా మర్యాదలను మరోసారి ఆయన తుంగలో తొక్కారు. తమిళ భాషను ప్రశంసించే గీతాన్ని సభ ప్రారంభానికి ముందు, సమావేశాల ముగింపులో జాతీయగీతం ఆలపించడం తమిళనాడులో సంప్రదాయంగా వస్తోంది. జాతీయ గీతం ఆలపించేవరకూ ఉండకుండా వెళ్లిపోయిన గవర్నర్ జాతీయ గీతానికి తగిన గౌరవం ఇవ్వడం లేదని ప్రత్యారోపణ చేయడం సిగ్గు చేటు. తమిళనాడు తీవ్రమైన వరదల్లో చిక్కుకున్నా కేంద్రం పట్టించుకోలేదు. రాష్ట్రాలు రుణాలు చేయకుండా, గ్రాంట్లు ఇవ్వకుండా, జిఎస్‌టిలో వాటా సక్రమంగా ఇవ్వకుండా కేంద్రం అనుసరిస్తున్న దుర్మార్గ వైఖరిపై కేరళ, కర్ణాటక ప్రభుత్వాలు ఢిల్లీ నడిబొడ్డున నిరసన తెలిపాయి. ఫెడరలిజాన్ని కాపాడడం కోసం కేరళ సిఎం విజయన్ నేతృత్వంలో నిర్వహించిన నిరసనలో ఢిల్లీ, పంజాబ్ సిఎంలు పాల్గొనగా, తమిళనాడు సిఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గొంతుకలిపారు. ప్రతి వంద రూపాయల పన్నుల వాటాలో బిజెపి పాలనలోని ఉత్తర ప్రదేశ్‌కు రూ.46 ఇస్తే, కేరళకు రూ.21 అందుతుందంటేనే ఈ వివక్ష అర్థమవుతుంది. 2022 జూన్‌లో నష్టపరిహార నిబంధనలను సైతం కేంద్రం రద్దు చేయడంతో తమిళనాడు ఏటా రూ.20వేల కోట్ల రెవిన్యూ లోటును ఎదుర్కొంటోంది. చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టులో సగం ఖర్చు భరిస్తామని ఇచ్చిన హామీ నుండి కేంద్రం వెనక్కివెళ్లి, రెండేళ్లకుపైగా జాప్యం చేస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు ముప్పు వాటిల్లే సిఎఎను అమలు చేసే ప్రసక్తే లేదని తమిళనాడు సర్కారు ప్రతినబూనింది. జాతీయ జనగణనతోపాటు కులగణన చేపట్టాలని కోరింది. ఈ అంశాలను చదివేందుకు గవర్నర్‌కు మనస్కరించలేదు. 48 పేజీల ఈ ప్రసంగంలోని కొన్ని పేరాలతో తాను ఏకీభవించలేనని, వాస్తవిక, నైతిక ప్రాతిపదికన వాటితో విభేదిస్తున్నానని సెలవిచ్చిన ఆయన ఆ అంశాలేమిటో మాత్రం చెప్పలేదు. గత ఏడాది బడ్జెట్ సమావేశాల ప్రారంభంలోనూ కొన్ని పేరాలను వదిలేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితులు, ద్రవిడ తరహా పాలన, పెరియార్ తదితర ద్రవిడ నేతల గురించి, అంబేద్కర్ గురించి ఉన్న భాగాలను విడిచిపెట్టారు.

ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లోనే ఇలా ఎందుకు జరుగుతోందని ప్రశ్నించుకుంటేనే గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగం అవుతున్న తీరు అర్థమవుతుంది. బిజెపియేతర రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో దాడులు చేస్తూ, అక్కడి ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే జార్ఖండ్ సిఎం హేమంత్ సొరేన్‌ను అరెస్టు చేయగా, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు సమన్లు పంపుతోంది. శాసన సభ ఆమోదించిన బిల్లులు, చట్టాలపై సంతకాలు చేయకపోవడానికి కారణాలుంటే వాటిని నోట్ చేసి వెనక్కి పంపాలని, మళ్లీ అసెంబ్లీలో ఆమోదించి పంపితే ఆమోదించి తీరాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా, తమిళనాడు, పంజాబ్, కేరళ గవర్నర్లకు పట్టింపులేదు. ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధిని, సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారు. పాలనా పరమైన సంక్షోభాన్ని సృష్టించేలా వ్యవహరిస్తున్నారు. రాజ్యాంగం ప్రవచించిన ఫెడరల్ స్ఫూర్తిని మంటగలుపుతున్న 'పరివార్' మార్క్ గవర్నర్ల చర్యలను దేశమంతా ఛీత్కరిస్తున్నా మోడీ సర్కారు వారిని అక్కున చేర్చుకోవడం సిగ్గుచేటు. కనుక ఆ సర్కారును గద్దె దింపితేనే ఇలాంటి నిరంకుశ పోకడలకు ఫుల్‌స్టాప్ పడుతుంది.

మహనీయుల మాట

కార్మిక వర్గం విజ్ఞానం,
తెలివితేటలు గడించినప్పుడు మాత్రమే...
వారు తమ స్వంత రాజకీయ, పారిశ్రామిక
స్వాతంత్ర్య సమస్యను
పరిష్కరించుకోగలుగుతారు.

- లీనా మార్రో లెవిస్,
అమెరికా సోషలిస్టు పార్టీ నాయకురాలు.

అంతర్జాతీయం

పాక్ ఎన్నికల ప్రహసనం !

ఓట్ల రిగ్గింగు, లెక్కింపును సాగదీశారని, 24 చోట్ల గెలిచినట్లు ప్రకటించిన వారికి వచ్చిన మెజారిటీ కంటే చెల్లవని ప్రకటించిన ఓట్లే ఎక్కువని తేలింది. వాటిలో 13 సీట్లు ముస్లింలీగ్‌కు, ఐదు పీపుల్స్ పార్టీ, నాలుగు చోట్ల పిటిఐ-స్వతంత్రులు, మరో రెండు చోట్ల ఇతర స్వతంత్రులు గెలిచారు. ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తినప్పటికీ 91 మంది పిటిఐ మద్దతుదార్లు గెలిచారంటే పాక్ ఓటర్లు ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటున్నారని, మిలిటరీ, న్యాయ వ్యవస్థ కుట్రలను వ్యతిరేకిస్తున్నారని, అన్నింటికీ మించి ముఖ్యంగా యువత అమెరికా పట్ల వ్యతిరేకతను వెల్లడిస్తున్నారన్నది స్పష్టంగా కనిపిస్తోంది. అనేక విదేశీ మీడియా సంస్థలు వెల్లడించిన అభిప్రాయం కూడా ఇదే. ఈ అక్రమాల గురించి పిటిఐ మద్దతుదార్లు, సాధారణ ప్రజానీకం ఎలా స్పందించేదీ చూడాల్సి ఉంది.

ఎం. కోటేశ్వరరావు

ఫిబ్రవరి ఎనిమిదిన పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ (పార్లమెంట్), నాలుగు రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలు జరిగాయి. రాష్ట్రాలలో ఒక్క సింధులో మాత్రమే పీపుల్స్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. జాతీయ అసెంబ్లీ, మిగిలిన మూడు రాష్ట్రాలలో ఏ పార్టీకీ మెజారిటీ రాలేదు. జాతీయ అసెంబ్లీలో ఇమ్రాన్ ఖాన్ నాయకత్వంలోని నిషేధిత పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ మద్దతుదార్లు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి ఇతర పార్టీల కంటే ఎక్కువ సీట్లు తెచ్చుకున్నారు. జాతీయ అసెంబ్లీలో మొత్తం 336 స్థానాలకు గాను 266 నియోజక వర్గాలలో ఎన్నికలు జరిగాయి. మిగిలిన 70 సీట్లలో 60 మంది మహిళలను రాష్ట్రాల వారీగా పార్టీలు తెచ్చుకున్న ఓట్లను బట్టి దామాషా పద్ధతిలో నియమిస్తారు. దేశమంతటి నుంచి మరో పది మంది ముస్లిమేతర సామాజిక తరగతులకు చెందిన వారిని నామినేట్ చేస్తారు. ఎన్నికలు జరిగిన స్థానాలలో రెండు ఖాళీగా ఉన్నాయి. పార్టీల వారీ పిటిఐ బలపరిచిన స్వతంత్రులు 101 మంది గెలిచినట్లు వార్తలు వచ్చాయి. ఇది రాసిన సమయానికి 91 మంది పిటిఐ స్వతంత్రులు, ముస్లింలీగ్ (ఎన్) 80, పీపుల్స్ పార్టీ 54, ముత్తాహిదా క్వామీ మూవ్‌మెంట్ (ఎంక్యుఎం) 17 సీట్లు తెచ్చుకోగా ఐదుగురు ఇతర స్వతంత్రులు, మరో పది చిన్న పార్టీలకు 17 స్థానాలు వచ్చాయి. అంతిమంగా పార్లమెంటు సమావేశాల నాటికి పార్టీల బలాబలాల్లో మార్పులు ఉండవచ్చు. ఓటర్లలో 47 శాతం మంది పాల్గొన్నారు.

నాలుగు రాష్ట్రాల ఎన్నికల వివరాలు ఇలా ఉన్నాయి. ఖైబర్ ఫక్తూన్‌లోని 145 మొత్తం స్థానాలకు గాను ఎన్నికలు జరిగిన 115లో 84 స్థానాలను పిటిఐ స్వతంత్రులు గెలుచుకున్నారు. అతి పెద్ద పంజాబ్‌లో 371కి గాను ఎన్నికలు జరిగిన 297లో ముస్లిం లీగుకు 137, పిటిఐ స్వతంత్రులు 116, పీపుల్స్ పార్టీ పది స్థానాలు గెలుచుకుంది.మరో రాష్ట్రమైన సింధులో 168కి గాను ఎన్నికలు జరిగిన 130లో పీపుల్స్ పార్టీ 84, ఎంక్యుఎం 28, పిటిఐ స్వతంత్రులు 11 మంది గెలిచారు. ఇక్కడ పీపుల్స్ పార్టీ ఎవరి మద్దతు అవసరం లేకుండానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది.బలూచిస్తాన్‌లో 65కు గాను ఎన్నికలు జరిగిన 51 చోట్ల పీపుల్స్ పార్టీ, జమాతే ఉలేమాకు పదకొండు చొప్పున ముస్లింలీగ్‌కు పది, మిగిలినవి స్వతంత్రులు, చిన్న పార్టీలకు వచ్చాయి. పంజాబ్‌లో ముస్లిం లీగ్‌కు మద్దతు ఇస్తామని, దానికి బదులు ప్రధాని పదవిని తమకు ఇవ్వాలని పీపుల్స్ పార్టీ తన డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. పాకిస్తాన్‌లో 12.85కోట్ల మంది నమోదైన ఓటర్లు ఉన్నారు. వీరిలో 5.6 కోట్ల మంది 35 సంవత్సరాలలోపు వారే.36-45 సంవత్సరాల వారు 2.9 కోట్ల మంది.మొత్తం ఓటర్లలో మహిళలు 46శాతమే. కాశ్మీరు నుంచి ఆక్రమించుకున్న ప్రాంతంతో పాటు గిల్గిట్-బాల్టిస్థాన్‌కు జాతీయ అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేదు. వాటిని స్వతంత్ర విముక్త ప్రాంతాలుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్కడ విడిగా ఎన్నికలు నిర్వహిస్తారు. జాతీయ అసెంబ్లీకి 5,121 మంది, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 12,695 మంది పోటీ చేశారు. వీరిలో 882 మంది మహిళలు, నలుగురు ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.అభ్యర్థులలో 11,785 మంది స్వతంత్రులు, వారిలో 607 మంది మహిళలు.

పాకిస్తాన్ గద్దెమీద ఇమ్రాన్ ఖాన్ ఉండటం అమెరికాకు సుతరామూ ఇష్టం లేదు. అతగాడు చేసిన "పాపం" ఏమిటంటే అమెరికాతో పాటు చైనా, రష్యాలతో కూడా సామరస్యంగా ఉండాలన్న వైఖరి తీసుకోవటమే. తటస్థంగా ఉండటం కూడా తమను వ్యతిరేకించటమే అన్నది అమెరికా భావన, అందుకే అనేక దేశాధినేతలను కుట్ర చేసి కూల్చివేసిన చరిత్ర తెలిసిందే. ఇస్లామాబాద్‌లో ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ తమకు మాత్రమే విధేయత చూపాలని అది కోరుకుంటున్నది. ఉక్రెయిన్ మీద రష్యా ప్రారంభించిన సైనిక చర్య 2022 ఫిబ్రవరి 24 నుంచి జరుగుతున్న సంగతి తెలిసిందే. సరిగ్గా అదే రోజున మాస్కోలో వ్లదిమిర్ పుతిన్-ఇమ్రాన్ ఖాన్ భేటీ జరిగింది. వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని ఖాన్ చెప్పాడు. రష్యాపై విధించిన ఆంక్షలను కూడా వ్యతిరేకించాడు. అది అమెరికాకు నచ్చలేదు. మార్చి ఆరవ తేదీన ఇమ్రాన్ ఖాన్ ఒక పెద్ద బహిరంగ సభ నిర్వహించాడు. దానిలో ఒక కాగితాన్ని చూపుతూ "రష్యాను ఖండించాలని, వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరుతూ ఐరోపా యూనియన్ రాయబారులు ఒక లేఖ రాశారు. మీరు మా గురించి ఏమనుకుంటున్నారు. మీరేం చెబితే దాన్ని చేయటానికి మేము మీ బానిసలమా? మేము రష్యాకు, అమెరికాకు, చైనాకు, ఐరోపాకూ స్నేహితులమే. మేము ఎవరి శిబిరంలోనూ లేము. పాకిస్తాన్ తటస్థంగా ఉంటుంది, ఉక్రెయిన్లో యుద్ధాన్ని ముగించాలని కోరుకునేవారితో కలసి పని చేస్తుంది " అని ప్రకటించాడు. ఆ మరుసటి రోజే కుట్రకు తెరలేచింది.

వాషింగ్టన్‌లో పాక్ రాయబారి అసాద్ మజీద్ ఖాన్‌తో జరిపిన సమావేశానికి దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాల అమెరికా సహాయ మంత్రి డోనాల్డ్, మరో అధికారి వచ్చారు. ఆ సమావేశంలో డోనాల్డ్ మాటల సారం ఇలా ఉంది. ఉక్రెయిన్ అంశంలో పాక్ వైఖరి అమెరికా, ఐరోపాకు ఆందోళన కరంగా ఉంది. ఐరోపా దీన్ని ఎలా చూస్తుందో చెప్పలేము, నేననుకోవటం వారి స్పందన కూడా ఇలాగే ఉంటుంది. ఖాన్ గనుక అధికారంలో కొనసాగితే ఐరోపా, అమెరికా అతన్ని ఒంటరిపాటు చేస్తాయి.

అమెరికా సిఐఎ కుట్ర ప్రకారం సాకులు చూపి పాక్ చరిత్రలో తొలిసారి ఒక ప్రధాని మీద అవిశ్వాస తీర్మానం పెట్టి 2022 ఏప్రిల్‌లో ఖాన్‌ను పదవి నుంచి తొలగించారు. పిటిఐ పార్టీలో అంతర్గత ఎన్నికలు తమకు సంతృప్తి కలిగే విధంగా నిర్వహించలేదని సాధారణ ఎన్నికల్లో పోటీకి ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేసింది, ఎన్నికల చిహ్నం క్రికెట్ బాట్‌ను స్థంభింప చేసింది. దాంతో ఆ పార్టీ అభ్యర్థులందరూ స్వతంత్రులుగా వేర్వేరు గుర్తులతో పోటీ చేయాల్సి వచ్చింది. వారంతా పార్లమెంటులో మరొక కొత్త పార్టీ పేరుతో ఒక బృందంగా ఏర్పడతారా, ఏం జరుగుతుందో తెలియని స్థితి. వారిని చేర్చుకొనేందుకు ప్రధాన పార్టీలు ప్రలోభాలు, బెదరింపులకు పాల్పడుతున్నట్లు వార్తలు. పాక్ నిబంధనల ప్రకారం వచ్చిన ఓట్ల దామాషా ప్రకారం పార్టీలకు నామినేటెడ్ సీట్లను కేటాయిస్తారు. పిటిఐ ప్రస్తుతం ఒక పార్టీగా గుర్తింపు లేనందున దానికి వచ్చే అదనపు సీట్లేమీ ఉండవు. గత ఎన్నికల్లో 31.82శాతం ఓట్లతో పెద్ద పార్టీగా అవతరించి 336కు గాను 149 సీట్లను కైవశం చేసుకుంది.ఈ సారి ఏ పార్టీ కూడా సంపూర్ణ మెజారిటీకి అవసరమైన 169 సీట్లను తెచ్చుకొనే పరిస్థితి లేదు. ముస్లింలీగ్, పీపుల్స్ పార్టీ సంకీర్ణ కూటమి సర్కార్ ఏర్పాటుకు పూనుకున్నట్లు వార్తలు. డెబ్బయి ఒక్క సంవత్సరాల ఇమ్రాన్ ఖాన్‌కు మూడు కేసుల్లో 31 సంవత్సరాల జైలు శిక్షతో పాటు పదేళ్ల పాటు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదనే అనర్హతను కూడా కోర్టు ప్రకటించింది.

ఈ పూర్వరంగంలో జరిగిన ఎన్నికలు ఎంత ప్రహసనంగా సాగిందీ అర్థం చేసుకోవచ్చు. ఓట్ల రిగ్గింగు, లెక్కింపును సాగదీశారని, 24 చోట్ల గెలిచినట్లు ప్రకటించిన వారికి వచ్చిన మెజారిటీ కంటే చెల్లవని ప్రకటించిన ఓట్లే ఎక్కువని తేలింది. వాటిలో 13 సీట్లు ముస్లింలీగ్‌కు, ఐదు పీపుల్స్ పార్టీ, నాలుగు చోట్ల పిటిఐ-స్వతంత్రులు, మరో రెండు చోట్ల ఇతర స్వతంత్రులు గెలిచారు. ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తినప్పటికీ 91 మంది పిటిఐ మద్దతుదార్లు గెలిచారంటే పాక్ ఓటర్లు ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటున్నారని, మిలిటరీ, న్యాయ వ్యవస్థ కుట్రలను వ్యతిరేకిస్తున్నారని, అన్నింటికీ మించి ముఖ్యంగా యువత అమెరికా పట్ల వ్యతిరేకతను వెల్లడిస్తున్నారన్నది స్పష్టంగా కనిపిస్తోంది. అనేక విదేశీ మీడియా సంస్థలు వెల్లడించిన అభిప్రాయం కూడా ఇదే. ఈ అక్రమాల గురించి పిటిఐ మద్దతుదార్లు, సాధారణ ప్రజానీకం ఎలా స్పందించేదీ చూడాల్సి ఉంది. దేశ రాజ్యాంగం ప్రకారం ఎన్నికల ఫలితాల నోటిఫికేషన్ వెలువడిన తరువాత 21 రోజుల్లోపు (ఫిబ్రవరి 29) కొత్త పార్లమెంటు సమావేశం కావాల్సి ఉంది. అంతకు ముందే కూడా ఏర్పాటు కావచ్చు. తొలుత స్పీకర్ ఎన్నిక, తరువాత సభా నేత (ప్రధాని) ఎన్నిక నిర్వహిస్తారు. ఈ పదవికి ఎందరైనా పోటీ పడవచ్చు. సాధారణ మెజారిటీ 169 ఓట్లు తెచ్చుకున్నవారిని విజేతగా ప్రకటిస్తారు. ఆ మేరకు రాకపోతే ఎక్కువ ఓట్లు తెచ్చుకున్న తొలి ఇద్దరి మధ్య మరోసారి ఎన్నిక నిర్వహిస్తారు. తొలి రోజు సభ్యుల ప్రమాణ స్వీకారం, మార్చి ఒకటిన స్పీకర్, రెండున ప్రధాని ఎన్నిక జరుగుతుంది. తరువాత సెనెట్ ఎన్నికలు జరుగుతాయి.

1985లో పార్టీ రహిత ప్రాతిపదికన ఎన్నికలు జరిగాయి. గెలిచిన వారందరినీ స్వతంత్రులుగా పరిగణించారు. తరువాత అత్యధికులు తాము పాకిస్తాన్ ముస్లిం లీగ్ అనే పార్టీగా ఏర్పడినట్లు ప్రకటించుకున్నారు. తరువాత ఆ పార్టీలో చీలికలు వచ్చాయి. ఇప్పుడు కూడా పిటిఐ మద్దతుతో గెలిచిన స్వతంత్రులు ఏదో ఒక పార్టీ పేరుతో ఏర్పడతారా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఒక వేళ అలా ఏర్పడితే ప్రభుత్వం వేధింపులకు పాల్పడే అవకాశం ఉంది. ఇప్పటికే అనేక మందిని ఆకర్షించేందుకు ప్రధాన పార్టీలు బేరసారాలు, బెదిరింపులకు దిగినట్లు వార్తలు వచ్చాయి. అందువలన పార్లమెంటు సమావేశం నాటికి పార్టీల బలాబలాల్లో మార్పులు జరిగే అవకాశం లేకపోలేదు. నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత మూడు రోజుల్లో స్వతంత్ర అభ్యర్థులు పార్టీలను ఎంచుకోవచ్చు. తరువాత పార్టీలకు వచ్చిన ఓట్ల దామాషాలో నామినేటెడ్ సీట్లను కేటాయిస్తారు. తరువాత జాతీయ అసెంబ్లీ సమావేశం జరుగుతుంది.

సందర్భం

అభ్యుదయ వివాహాలు - సామాజిక బాధ్యత

స్కైలాబ్‌బాబు

వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళ్లు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కు రాజ్యాంగబద్ధంగా కల్పించబడింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి. మల్లె పువ్వు లాంటి మనసు, కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు కేవలం కులం కారణంగా దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు.

ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ కేవలం మన దేశంలో మాత్రమే ఉంది. మూడు వేల ఏళ్ల కిందటి మనుస్మృతి మానసిక చట్టాల ఫలితంగా ఏ కులంలో పుట్టినవాడు ఆ కులంలోనే వివాహం చేసుకోవాలి, ఆ కులంలో చావాలి. ఇది మన భారతదేశంలో మాత్రమే ఉన్న ఒక దుర్మార్గపు మానసిక నిబంధన. చట్టాలు అందరికి తెలియదు. కానీ, మనుస్మృతి మానసిక చట్టాలు వేల ఏళ్లగా వంశపారంపర్యంగా అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అని తేడా లేకుండా అమలు చేస్తున్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికీ నెరవేరలేదు. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్టు నేతలు, నాస్తికవాదులు...కుల నిర్మూలన కోసం అనేక త్యాగాలు చేశారు. కుల వ్యవస్థ కొనసాగింపు వివాహ వ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు.

కుల నిర్మూలన జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశించుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబా పూలే పూజారి లేని అభ్యుదయ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉన్నది. వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళ్లు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కు రాజ్యాంగబద్ధంగా కల్పించబడింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి. మల్లె పువ్వు లాంటి మనసు, కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు కేవలం కులం కారణంగా దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు. ఏ అర్హతలు లేకపోయినా పర్వాలేదు కానీ, మా కులం వాడైతే చాలు. అది బాల్యవివాహమైనా లక్షల రూపాయల కట్నాలు పోసైనా, మా కులం వాడికే ఇచ్చి వివాహం చేస్తాను. మా కులం కానీవాడిని ప్రేమిస్తే ఊరుకోం, అవసరమైతే కన్నబిడ్డనైనా కడతేరుస్తాం అనే వారున్న సమాజమిది.

తమ కూతురు తక్కువ కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నదని, తన అల్లుడిని సుపారీ ఇచ్చి నరికి చంపుతున్నటువంటి ఉదంతాలను కళ్లారా చూస్తున్నాం. ప్రేమికులపై ఎందుకింత కుల, మత విద్వేషాలు? నేడు దేశంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయి. ఆధిపత్య కులరక్కసి విషపు నాగులాగా బుసలు కొడుతున్నప్పుడు కుల దురహంకార హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. సమాజాభివృద్ధిని కాంక్షించే సామాజిక ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు అభ్యుదయ వివాహాలకు అండగా నిలుస్తున్నప్పటికీ మెజారిటీ సమాజం మనువాద కుల సంస్కృతి అడ్డుగోడల్ని ఛేదించలేకపోతున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది. రాజకీయ పార్టీలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రేమించుకున్న వారిని చేరదీసి ఆదర్శ వివాహాలను జరిపించాలి. కుల, మతాంతర పెళ్లిళ్లను ప్రోత్సహించడం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి. కుల దురహంకారుల పంచన చేరి ప్రేమికులను దూరం చేయరాదు.

2017లో తెలుగు రాష్ట్రాలను కుదిపేసిన ఘటన గుర్తుండే ఉంటుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో పెరుమాండ్ల ప్రణయ్ అనే దళిత యువకుడు అమృత అనే వైశ్య యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కోటి రూపాయల సుపారీ ఇచ్చి అమృత తండ్రి మారుతీరావు అత్యంత క్రూరంగా ప్రణయ్‌ని నరికి చంపించాడు. ఈ ఒక్క ఘటన చాలు కుల దురహంకారం ఎలా రాజ్యమేలుతుందో చెప్పడానికి. కానీ ఇలాంటి వాటిని ప్రోత్సహించి, కుల దురహంకార శక్తులను పంచన చేర్చుకునే మతోన్మాద శక్తులు కూడా మన మధ్యలోనే ఉన్నాయన్న సంగతి మరవరాదు. బజరంగ్‌దళ్, విహెచ్‌పి, ఎబివిపి కి చెందిన మనువాద మతోన్మాదులు ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం రోజున, పార్కుల దగ్గర మారణాయుధాలతో, కర్రలతో దాడులకు దిగుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారు. సమాజ అభ్యుదయాన్ని సహించలేని తిరోగమన శక్తులకు బుద్ధి చెప్పడానికి, ప్రేమికుల రోజున కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) వంటి సంస్థలు అభ్యుదయకరమైన దంపతులను అభినందిస్తూ సభలు నిర్వహిస్తున్నది.

కుల దురహంకార హత్యలు, దాడుల తర్వాత ప్రేమికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లి తమకు రక్షణ కల్పించాలని దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. వారికి రక్షణ కల్పించాలి. వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యతనివ్వాలి. ఇంటి స్థలం ఇచ్చి ఇల్లునిర్మించి ఇవ్వాలి. వారి పిల్లల చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అనేక జీవోలు ఉన్నప్పటికీ అవేవీ అమలుకు నోచుకోవటం లేదు. రాజస్థాన్ ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం చేస్తూ అసెంబ్లీ తీర్మానించింది. మన తెలుగు రాష్ట్రాలలోనూ అసెంబ్లీ చట్టం చేయాలి. పోలీసు వైఖరిలో కూడా తీవ్రమైన మార్పులు రావాల్సి ఉంది. కేవలం వయసు మాత్రమే గీటురాయిగా పరిగణించి అలాంటి వివాహాలను పోలీస్ స్టేషన్‌లోనే జరిపించి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి. దాడులకు, దౌర్జన్యాలకు చోటు లేకుండా కుల దురహంకార హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజ అభ్యుదయం కాంక్షించే అన్ని రాజకీయ పార్టీలు వారి పార్టీలో ప్రతి ఏటా ఎన్ని కులాంతర వివాహాలు జరిపించారో శ్వేతపత్రం విడుదల చేయాలి. అభ్యుదయ వివాహాలు మన దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తాయి. కులరహిత భారత్‌గా రూపుదిద్దుకోవటానికి మొట్టమొదటి మెట్టుగా ఉంటాయి. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, పౌర సమాజంపైనా ఉంది.

/ వ్యాసకర్త సెల్ : 9177549646 /
(ఫిబ్రవరి14 ప్రేమికుల దినోత్సవం)

జనవాక్యం

పాఠశాలలా యజ్ఞశాలలా !

యాగాల వలన విద్యార్థుల్లో మత ప్రభావం పెరుగుతుంది. మనది లౌకిక రాజ్యం. అన్ని మతాలకు సమాన దూరాన్ని పాటించాలి. కాని ప్రకాశం కలెక్టర్, జిల్లా పాలనాధికారి 'మహా సూర్య యజ్ఞం' నిర్వహణ తీవ్ర ఆక్షేపణీయం. దాని పేరుని విమర్శలకు జడిసి 'సూర్య వందనంగా' మార్చటం అప్రజాస్వామికం. దానిని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించటం, జిల్లా పరిషత్ స్కూళ్ళ నుండి మూడు వేలమంది విద్యార్థులను సమీకరించటం, ప్రభుత్వ ఖజానా నుండి ఖర్చు చేయటం రాజ్యాంగ విరుద్ధం. అసలు ప్రణవ సంకల్ప సమితిని ప్రోత్సహించటమేమిటి. ఇది హిందూ మత సంస్థ. వారి ఏజెంట్లను అరెస్టు చెయ్యాల్సిన కలెక్టర్ ఇలా ప్రవర్తించటం సిగ్గు చేటు. సూర్య నమస్కారాల పేరుతో సూర్య జపం చేయటానికా లేక సూర్యుడిని స్తుతించటానికా. ఇది పక్కా హిందూ ఆచారం. హిందూ ఆచారాన్ని పిల్లల మీద రుద్దటమేమిటి. ఇంకా గాయత్రీ మంత్ర జపం కూడా చేయిస్తారు. మనది లౌకిక రాజ్యం. లౌకిక పాఠాలు బోధించాలి గాని మత పాఠాలు కాదు. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత కలెక్టర్‌ది. అయనే ముందుండి దీనిని చేయించటం క్షమార్హం కాదు. దీనిని విరమించుకోవాలి. ప్రతిఘటన తప్పదు.

- నార్నె

మంచి నీరేదీ!

ఆహారాన్ని వైద్యంగాను, నీటిని ఔషధంగాను ప్రాధాన్యతనివ్వడం ఆరోగ్యం పట్ల ప్రజల అవగాహన ఏపాటిదో తెలియజేస్తుంది. ఇదే సమయంలో ఎల్లవేళలా ప్రజల ఆరోగ్యం రక్షింపబడాలని కూడా నియమం ఉంది. గుంటూరు నగరంలో డయేరియా ఒకరి ప్రాణాలు బలి తీసుకున్న తరువాత వైసిపి ప్రభుత్వ ప్రాధాన్యతలపై మరోమారు చర్చకు ఆస్కారం ఏర్పడింది. ప్రభుత్వ వ్యవస్థలు, సంస్థలు, అధికార యంత్రాంగం మొత్తం నవరత్నాలపైనే పని చేస్తుందన్న విమర్శలు మొదటి నుండీ వినిపిస్తున్నాయి. ప్రజల్ని నవరత్న పథకాల లబ్ధిదారులుగా మార్చే క్రమంలో వివరాల నమోదులో అనేకం వదిలేస్తున్నారు. వాటినే వ్యక్తిగత సమస్యలుగా గుర్తించి పరిష్కారం కోసం 'స్పందన' సహా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రజల ఉమ్మడి సమస్యలు వినేందుకు వేదికలు కరువైన పరిస్థితుల్లోనే... డయేరియా గుంటూరులో ఒక గిరిజన యువతి ప్రాణాలు బలితీసుకుంది. వాలంటీర్ వ్యవస్థ అనంతరం గ్రామాల్లో అధికారుల జాడ కరువైంది. ఫలితంగా ప్రాణాల మీదికి వచ్చేంత వరకు సమస్యను గుర్తించక పోవడం, పరిష్కరించకపోవడం ఎల్లెడలా కనిపిస్తోంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో నీటి సరఫరా, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం టన్నుల కొద్దీ పేరుకు పోయింది. గుంటూరు ఘటన తరువాతయినా ప్రభుత్వం ఇతర సమస్యల పరిష్కారం కోసం కూడా కొంత తీరుబాటు చేసుకుంటుందని ఆశించడం సహజం. కాబట్టి పల్లెలు, పట్టణాలలో నీటి సరఫరాపై ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించాలి. ప్రజల నుండి నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా సమస్యలు స్వీకరించి పరిష్కరించాలి. ప్రజలకు ఆహారం, నీరు, పారిశుధ్యం, వైద్యం సక్రమంగా అందకపోవడానికి రాష్ట్రంలో యుద్ధ పరిస్థితులేవీ లేవు కాబట్టి ప్రభుత్వం చిత్తశుద్ధితో సమీక్షించుకోవాలి.

- ఎన్. కోటేశ్వరరావు,
బాపట్ల జిల్లా.

నేనూ ఎర్రజెండా నీడలోనే పెరిగాను

టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'నా అధికారం పేదలకు మేలు చేయడానికే.. నేను కూడా ఎర్రజెండా నీడన పెరిగినవాడినే..' అని 38 నెలల పాటు నిరాహారదీక్షలు చేసి సఫలీకృతం అయిన టిటిడి అటవీ కార్మికులతో ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు నేతృత్వంలో టిటిడి ఛైర్మన్‌ను అటవీ కార్మికులు సత్కరించారు. ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. టిటిడిలోని కాంట్రాక్టు, కార్పొరేషన్, సొసైటీల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికీ న్యాయం జరిగేలా చూస్తున్నానన్నారు. ఏ చిన్న అవకాశం ఉన్నా వారి డిమాండ్లు పరిష్కరిస్తానన్నారు. తాను కేవలం ఓట్ల కోసం ఈ పనులు చేయడం లేదని, సామాన్యులకు మేలు చేయడమే తన సిద్ధాంతమని అన్నారు. పేదవారి కోసం నిస్వార్థంగా సేవ చేస్తున్న వారిపై రాజకీయ బురద చల్లడం మంచిది కాదన్నారు. కమ్యూనిస్టులతో తనకు భావసారూప్యత ఉన్నందునే కొన్ని అంశాల్లో వారితో కలిసి పనిచేస్తున్నానన్నారు. ఈ మాత్రానికే వారిమీద బురద చల్లడం మంచిది కాదన్నారు. తన దృష్టికి వచ్చిన టిటిడి డేటా ఎంట్రీ ఆపరేటర్లు, గోశాల కార్మికులు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలపై అధికారులతో చర్చించి వీలైనన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

సచివాలయం సర్వేయర్ ఆత్మహత్యాయత్నం

- తహశీల్దార్ మాటలతో మనస్తాపం

ప్రజాశక్తి-కదిరి టౌన్, తనకల్లు

తహశీల్దార్ దూషణలు, పనిఒత్తిడి కారణంగా సచివాలయం సర్వేయర్ ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన ఘటన తనకల్లు మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు...కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం టి.సదుం సచివాలయం సర్వేయర్‌గా విజిత విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల తహశీల్దార్ శోభా సువర్ణమ్మ తనను కావాలనే కక్ష్య సాధింపుతో వేధింపులకు గురి చేస్తోందని ఆమె పేర్కొన్నారు. నిర్ణీత వేళల్లో కాకుండా రాత్రి సమయాల్లో కూడా విధులు నిర్వహించమని ఆదేశాలు జారీ చేసేవారని తెలిపారు. కులగనణ సర్వే చేయాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లిన విజితను వ్యక్తి గతంగా దూషించినట్లు తెలుస్తోంది. దీంతో తీవ్ర మానసిక వేదనకు లోనై ఇంటికి వచ్చిన ఆమె సూపర్ వాస్మాయిల్ తాగి ఆత్మహత్యకు యత్నించినట్లు బాధితురాలి తల్లిదండ్రులు తెలిపారు. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా ఈ విషయంపై తహశీల్దార్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించామే తప్పా, ఎలాంటి వ్యక్తిగత దూషణలు చేయలేదని వివరణ ఇచ్చారు.

ముర్షిదాబాద్‌లో భారీ బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి సలీమ్

పశ్చిమ మేదినీపూర్‌లో నిరసనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

కార్మిక, కర్షకులకు సంఘీభావంగా

పశ్చిమ బెంగాల్‌లో భారీ బహిరంగ సభ

కోల్‌కతా: తమ హక్కుల కోసం ఉద్యమిస్తున్న కార్మికులు, కర్షకులకు సంఘీభావంగా పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. సిఐటియు, ఎఐఎడబ్ల్యూయు నిర్వహించిన ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి సలీం ప్రసంగించారు. 10 పాయింట్ల చార్టర్ ఆఫ్ డిమాండ్లను సమర్ధించారు. బహిరంగ సభకు ముందు స్థానిక డిఎం కార్యాలయానికి భారీ ప్రదర్శన నిర్వహించి, అక్కడ 'ఘెరావ్' చేశారు.

మాజీ ఎమ్మెల్యే అరెస్టును నిరసిస్తూ భారీ ర్యాలీలు

సందేశ్‌ఖాళీ మాజీ ఎమ్మెల్యే, ఎఐఎడబ్ల్యుయు రాష్ట్ర కార్యదర్శి నిరపద సర్దార్ అరెస్టును నిరసిస్తూ బెంగాల్ వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యాన నిరసన ప్రదర్శనలు జరిగాయి. నిరపద సర్దార్‌ను వెంటనే విడుదల చేయాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయవద్దని, రైతులకు కనీస మద్దతు ధర చెల్లించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశాయి. పశ్చిమ మేధినీపూర్‌లో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్న నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు.

రంగురాళ్లా..వజ్రాలా..!

- కాసరం చెరువులో గప్‌చిప్‌గా తరలింపు
- గ్రామస్తులు అడ్డుకున్నా బేఖాతర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి/తొట్టంబేడు

మెగా మట్టి మాఫియా నానాటికీ మితిమీరిపోతోంది. మట్టే కాదు తవ్వకాల్లో లభించే ఖనిజాలను సైతం అమ్ముకునే స్థాయికి మెగా యాజమాన్యం చేరుకుంది. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం కాసరం చెరువులో మెగా తవ్వాకాల్లో బయటపడ్డ విలువైన రాయిని దొంగలిస్తూ చివరకు గ్రామస్తులకు పట్టుబడ్డ సంఘటన మంగళవారం వెలుగు చూసింది. ఇది వజ్రపు రాయిగా గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తుండటం కొసమెరుపు. మెగా సంస్థ నాయుడుపేట నుంచి మదనపల్లి వరకు ఆరు లైన్ల రోడ్డును ఏర్పాటు చేస్తున్న విదితమే. మొదటి దశలో భాగంగా ఈ పనులను ప్రముఖ సంస్థ మెగా కంపెనీ రూ.5 వేల కోట్ల వ్యయంతో చేపడుతోంది. ఇప్పటికే 50 శాతం పైగా పనులు పూర్తయ్యాయి. అయితే పనులను చేసే సమయంలో వీరికి అవసరమైన మట్టిని చెరువుల నుంచి ఇష్టారాజ్యంగా తరలించడంతో చెరువులు లోయలుగా మారిపోతున్నాయి. దీంతో ఇటీవల శ్రీకాళహస్తి మండలంలోని ముచ్చివోలు చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టడంతో చెరువులో దిగి లోతు తెలియకుండా తల్లీకూతుర్లు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. తొట్టంబేడు మండలంలోని కాసరం చెరువులో గత రెండు నెలల నుంచి భారీ టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారు. కొందరు అధికార పార్టీ నాయకుల సాయంతో ఈ తతంగం సాగుతోంది. ఏ గ్రామంలో అయినా మట్టిని తరలించాలంటే ఆ పంచాయతీకి రాయల్టీ చెల్లించాల్సిన అవసరం ఉంది. అయితే ఎలాంటి రాయల్టీని కాసరం పంచాయతీకి చెల్లించకుండా కొందరు అధికార పార్టీ నాయకుల సహకారంతో మట్టిని తరలిస్తున్నారు. దీంతో మంగళవారం మట్టి తరలింపుల్లో భాగంగా కొన్ని విలువైన రాళ్లు బయటపడ్డాయి. వాటిని గుట్టు చప్పుడు కాకుండా మెగా యాజమాన్యం ఊరు దాటించినట్లు సమాచారం. సుమారు మూడు టిప్పర్ల రాళ్ళను అక్రమంగా తరలించినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు తొట్టంబేడు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో స్పందించిన ఎస్సై రాఘవేంద్ర మట్టి తరలిస్తున్న టిప్పర్ల స్వాధీనం చేసుకుని అందులో ఉన్న రాళ్లను పరిశీలించారు. అయితే అది ఏ రకం రాయో తెలియక పోలీసులు రెవెన్యూ అధికారులకు అప్పజెప్పారు. నాయుడు పేట నుంచి రేణిగుంట వరకు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా మెగా కంపెనీ మట్టి తవ్వకాలు చేపడుతోంది. గతంలో గుండేలి గుంట పంచాయతీ చెరువులో భారీ టిప్పర్లు పెట్టి మట్టిని తరలించేశారు. ప్రస్తుతం చెరువు మొత్తం వర్షపు నీరు చేరి ఎంత లోతు ఉందో కూడా తెలియలేని పరిస్థితి. ఈ క్రమంలో గత రెండు నెలలుగా మెగా కంపెనీ కాసరం చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో బయటపడిన రాళ్ల విలువ కోట్ల రూపాయల ఉంటుందని ఊహాగానాలు వినపడుతున్నాయి. అయితే మంగళవారం ఒక్కరోజేనా లేక గత రెండు నెలలుగా జరిపిన తవ్వకాల్లో విలువైన రాళ్లు కూడా ఉన్నాయా..? అన్నది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. టిప్పర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని విషయం తెలియగానే మెగా కంపెనీలో పనిచేస్తున్న ఓ ప్రతినిధి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఎస్ఐతో మాట్లాడినట్లు సమాచారం. మెగా కంపెనీ చేపడుతున్న రోడ్డు పనులకు మట్టి అవసరమే కానీ మట్టితో పాటు ఈ విలువైన రాళ్లను గుర్తించాలంటే మైనింగ్ అధికారులు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. పోలీసులు మాత్రం ఇది సున్నపు రాయంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అసలు ఈ సంఘటనపై కేసు కూడా నమోదు చేయలేదు. మెగా యాజమాన్యం రాయి చౌర్యం వివాదం నుంచి బయటపడేందుకు భారీగానే లాబీయింగ్ నడుపుతున్నట్లు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా నిజానిజాలు తెలియాలంటే పురావస్తు శాఖ, మైనింగ్, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కాసరం గ్రామానికి చేరుకుని చెరువు తవ్వకాల్లో బయటపడిన రాళ్లను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

జెఇఇ మెయిన్‌లో శ్రీచైతన్య విద్యార్థుల హవా

ప్రజాశక్తి - హైదరాబాద్

Sri Chaitanya Educational Institutions | Infinity Learn

తమ విద్యార్థులు జెఇఇ మెయిన్ 2024లో సత్తా చాటారని శ్రీ చైతన్య విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ తెలిపారు. 300కు గాను 300 మార్కులతో 100 పర్సంటైల్‌తోపాటు రెండు సబ్జెక్టుల్లోనూ 13 మంది శ్రీచైతన్య విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారని పేర్కొన్నారు. అదే విధంగా మ్యాథ్స్‌లో 34 మంది, ఫిజిక్స్‌లో 68 మంది, కెమిస్ట్రీలో 58 మంది చొప్పున 100 పర్సంటైల్ పొందారని వెల్లడించారు. మొత్తం సబ్జెక్టుల్లో 162 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించడంతో శ్రీచైతన్యకు తిరుగులేదన్నారు. టాప్ ఫ్యాకల్టీ వల్లే మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు. అందువల్లే ఐఐటి, ఎన్ఐటి ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్య వైపు చూస్తున్నారన్నారు. తమ విద్యార్థులు స్కూల్ స్థాయి నుంచే మంచి ప్రగతిని కనబర్చుతున్నారని తెలిపారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రైతులకు, ప్రజలకు తీవ్ర నష్టం కల్గించే వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్టు (భూ హక్కుల చట్టం) రద్దు చేయాలని, ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధం విడనాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం డిమాండ్ చేశారు. స్థానిక పవరుపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు ప్రజా సమస్యలపై తీర్మానాలు చేసి ఆమోదించింది. ఈ సమావేశానికి ముఖ్యవక్తగా విచ్చేసిన సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్టు సన్న, చిన్నకారు రైతులు, మధ్యతరగతి రైతులకు ప్రమాదకరమైందన్నారు. ఒక పక్క బడుగు, బలహీన వర్గాలను ఉద్ధరిస్తామని చెబుతూనే మరో పక్క ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చిన్న, సన్నకారు రైతులు, పేద, మధ్యతరగతి రైతులకు నష్ట కల్గించే చట్టం తీసుకురావడం ఏంటని ప్రశ్నించారు. భూ సమస్యలు ఎక్కువగా రెవెన్యూ అధికారుల తప్పుడు నిర్ణయాల వల్లే వస్తుంటాయని, అలాంటి అధికారులకు అధికారం అప్పగించి కింద స్థాయిలో ట్రిబునల్ అని పేరు పెట్టి భూ సమస్యలు పరిష్కరించుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు. రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రపంచ వాణిజ్య సంస్థ ఆదేశాల మేరకు నీతిఆయోగ్ తయారు చేసిన చట్టాన్ని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయకపోయినా మన రాష్ట్రంలో జగన్ కేంద్ర ప్రభుత్వానికి తలొగ్గి అమలు చేయడం అన్యాయమన్నారు. ఈ చట్ట ప్రకారం పేదలు మెజిస్ట్రేట్ కోర్టులకు, సివిల్ కోర్టులకు వెళ్లే అవకాశం లేదన్నారు. హైకోర్టులకు మాత్రమే పోవాలని, ఇది పేద రైతులకు సాధ్యమేనా అని ఆవేదన వ్యక్తం చేశారు. 50 సెంట్లు, ఎకరం భూములకు కూడా వివాదం వస్తే సమస్య పరిష్కారం కాకపోతే రైతులకు దాని ధర కంటే కోర్టు ఫీజుల ఖర్చు ఎక్కువ అవుతుందన్నారు. భూ వివాదం పరిష్కారం కాకుండా పేద రైతులు అన్యాయమైపోతారని చెప్పారు. రైతు, ప్రజా వ్యతిరేక భూ హక్కుల చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన కార్మికవర్గ సమ్మెల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా అణచివేతకు పాల్పడిందని విమర్శించారు. ట్రేడ్ యూనియన్ నాయకులతోపాటు, కార్మికవర్గ సమ్మెలకు మద్దతు ప్రకటించిన సిపిఎం నాయకులపైనా ఉక్కుపాదం మోపిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. గత ఎన్నికల్లో ఈ పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.30 లక్షల పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసగించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి నిధులు కేటాయించాలని, భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

సీనియర్లందరూ దేశవాళీ ఆడాల్సిందే: బిసిసిఐ

ముంబయి: జాతీయ జట్టు తరపున ఆడాలంటే ఇప్పటినుంచి ప్రతి ఒక్క ఆటగాడు దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని బిసిసిఐ హెచ్చరించింది. గాయాల బారిన ఆటగాళ్లు, బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఉన్న వారు మినహా.. మిగిలిన వారంతా రంజీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చింది. జాతీయ జట్టుకు సెలక్ట్ కానివారు ఫిట్‌గా ఉంటే.. రంజీల్లో తమ రాష్ట్రాల జట్లకు ఆడాలి. ఫిట్‌నెస్‌కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే జాతీయ క్రికెట్ అకాడమీని సంప్రదించాలి. రాబోయే కొన్ని రోజుల్లో ఈ నిబంధనను బిసిసిఐ ఆటగాళ్లకు చెప్పనుంది. కేవలం ఎన్‌సిఏ మినహాయింపు ఇచ్చిన ప్లేయర్లు మాత్రమే రంజీల్లో ఆడకుండా ఉండే అవకాశం ఉంది. కొందరు జనవరి నుంచి వచ్చే ఐపిఎల్ సీజన్ కోసం ప్రాక్టీస్ చేస్తున్నవారిని ఉద్దేశించే ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తోంది" అని బిసిసిఐ అధికారిక వర్గాలు తెలిపాయి. ఇషాన్ కిషన్ ఎపిసోడ్ నేపథ్యంలో బిసిసిఐ సీరియస్‌గా ఉందని తెలుస్తుంది. గత కొద్దికాలంగా జాతీయ జట్టులో లేని ఇషాన్ కిషన్.. దేశవాళి టీమ్‌కు అందుబాటులో ఉండకుండా ఐపిఎల్ 2024 సన్నాహకాల్లో బిజీగా ఉన్నాడు. బరోడాలో ఏర్పాటు చేసిన ట్రెనింగ్ క్యాంప్‌లో ఇషాన్.. హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యాలతో కలిసి ప్రాక్టీస్ చేస్తున్నాడు. జాతీయ జట్టులోకి రావాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని కోచ్ రాహుల్ ద్రవిడ్ చేసిన సూచనలను సైతం ఇషాన్ లెక్క చేయకుండా ఐపిఎల్ కోసం ప్రిపేర్ అవుతున్నాడు. ఇషాన్ చర్యల పట్ల బోర్డు చాలా సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.

ప్లే-ఆఫ్స్‌కు పట్నా పైరెట్స్

ప్రొ కబడ్డీ సీజన్-10

కోల్‌కత్తా: ప్రొ కబడ్డీ సీజన్-10 ప్లే-ఆఫ్స్‌కు పట్నా పైరెట్స్ చేరింది. నేతాజీ ఇండోర్ స్టేడియంలో మంగళవారం తెలుగు టైటాన్స్‌తో తలపడిన పట్నా జట్టు 38-36పాయింట్ల తేడాతో విజయం సాధించింది. తెలుగు టైటాన్స్ జట్టు ఓ దశలో 21-13పాయింట్లతో ఆధిక్యతలో నిలిచినా.. ఆ తర్వాత కెప్టెన్ సచిన్ ఔటవ్వడంతో ఆ జట్టు ఆలౌట్ అయ్యింది. దీంతో పాయింట్ల అంతరం 20-22కు తగ్గింది. ఈ క్రమంలో పట్నా రైటర్ సందీప్ కుమార్ వరుసగా పాయింట్లు సాధించడంతో పోటాపోటీగా మ్యాచ్ సాగింది. ఆ తర్వాత 29-29పాయింట్లతో సమంగా ఉన్న దశలో పవన్ రైడ్‌కు వెళ్లగా మంజిత్ సూపర్ ట్యాకిల్‌తో ఔట్ చేయడంతో పట్నా 31-29పాయింట్లతో ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. చివరి వరకూ ఆ ఆధిక్యతను నిలబెట్టుకుంటూ మ్యాచ్‌ను ముగించింది. దీంతో పట్నా జట్టు రికార్డుస్థాయిలో 7వ సారి ప్లే-ఆఫ్‌కు చేరింది.

రంగంవలసలో ఏనుగుల సంచారం

ప్రజాశక్తి-సీతంపేట

సీతంపేట ఏజెన్సీకి శివారు ప్రాంత మైన రంగంవలస కొండలపైన ఏనుగులు మంగళవారం సంచరిం చడంతో గిరిజనులు భయాందోళన చెందుతు న్నారు. జొన్నలు, రాగులు, కొండచీపుర్లు, చెరుకు పంటలను నాశనం చేస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రాత్రి వేళల్లో ఏనుగుల ఘీంకారంతో తమకు కంటిమీద కునుకు లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్
జోనల్ ఆఫీస్, విజయవాడ
26-25-25, ఎన్ఆర్‌పి రోడ్డు, గాంధీనగర్, విజయవాడ-520003.
ఫోన్ : 0866-2578762, ఇ-మెయిల్ : zovijayawada@indianbank.co.in

పబ్లికేషన్ డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2)ప్రకారం నోటీసు

దరఖాస్తుదారు : **శ్రీ పబ్బతి సత్యనారాయణ, తండ్రి. పొనగల్లు**, 11-20, విజయరాణి కాన్వెంట్ దగ్గర, హనుమాన్‌పేట, కంచికచర్ల.
హామీదారు : **శ్రీమతి పబ్బతి విమలా రాణి**, 11-20, విజయరాణి కాన్వెంట్ దగ్గర, హనుమాన్‌పేట, కంచికచర్ల.
విషయం : ఇండియన్ బ్యాంక్, కంచికచర్ల బ్రాంచ్ వారి వద్ద ఉన్న మీ యొక్క IBHL Loan A/c No.6740780721 & IBHL PLUS Loan A/c No.6983356591 గురించి.

ది.09.01.2024 నాటికి మీరు తిరిగి చెల్లించవలసిన బకాయి సొమ్ము IBHL రుణానికి రూ.14,19,977/- (అక్షరాల పద్నాలుగు లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) మరియు IBHL ప్లస్ రుణానికి రూ.7,39,003/- (అక్షరాల ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు రూపాయలు మాత్రమే) ఈ మొత్తాన్ని తేది.09.01.2024 నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు అంగీకరించిన వడ్డీ రేటుకు మరింత వడ్డీ కలిగి ఉంటుంది.
గమనిక: ఈ రుణ సౌకర్యాలను కూడా రుణగ్రహీత పొందియున్నారు. 1) ప్రీ అప్రూవ్డ్ పర్సనల్ లోన్ (ఖాతా నెం.7525030121) కొరకు రూ.3.00 లక్షలు, బకాయి రూ.2,83,782/- 2) ఓసిసి ముద్ర రెపో (ఖాతా నెం.7098375487) కొరకు రూ.5లక్షలు, బకాయి రూ.4,99,975/- 3) బంగారం లోన్ (ఖాతా నెం.7654157877) కొరకు రూ.3.40లక్షలు, బకాయి రూ.3.40లక్షలు, 4) బంగారం లోన్ (ఖాతా నెం.7661353410) కొరకు రూ.099లక్షలు, బకాయి రూ.0.99లక్షలు. మొత్తం రుణ బకాయి రూ.33,50,481/-

ది.09.01.2024 నాటికి బకాయి సొమ్ము IBHL రుణానికి రూ.14,19,977/- (అక్షరాల పద్నాలుగు లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) మరియు IBHL ప్లస్ రుణానికి రూ.7,39,003/- (అక్షరాల ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు రూపాయలు మాత్రమే) + తేది.09.01.2024 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో సహా తిరిగి చెల్లించవలసినదిగా తేది.10.01.2024 న నోటీసు జారీచేసినారు. రిజిస్టర్ పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసు తిరిగి వచ్చినందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయుడమైనది.

తేది.09.01.2024 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలో చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంకు వారు ఎన్‌ఫోర్సు మెంటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కలిగియున్నారు. ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలు లో ఉన్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగము వాటిల్లకుండా జారీచేయబడినది.

షెడ్యూలు ఆస్తి వివరం
శ్రీ పబ్బతి సత్యనారాయణ గారి పేరున ఉన్న తనఖా ఆస్తి

ఎన్.టి.ఆర్. జిల్లా, కంచికచర్ల సబ్-రిజిస్ట్రార్ యొక్క ఫైల్, కంచికచర్ల పంచాయితీ, కంచికచర్ల గ్రామం, ఆర్.ఎస్.నెం.452/2, డి.నెం.10-260 వద్ద 111 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి స్థలం అందు గల ఆర్‌సిసి నివాసం భవనం యావదాస్తికి హద్దులు: **తూర్పు:** దాసరి రామ్‌ప్రసాద్ గారి ఆస్తి, **దక్షిణం:** శీలం రామ్ సాయి గారి ఆస్తి, **పడమర:** 27 లింకుల వెడల్పు గల పంచాయితీ రోడ్డు, **ఉత్తరం:** గ్రాంచ్ కిస్టయ్య గారి ఆస్తి.

తేది : 13.02.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ ఇండియన్ బ్యాంక్

IKF Finance Limited
Regd. Off.: #40-1-144, Corporate Centre, M.G. Road, VIJAYAWADA – 520 010
Phone: 91-866-2474644/2474633 **Fax**: 91-866-2485755
Email: ikffinance@gmail.com **Website**: ikffinance.com **CIN**: U65992AP1991PLC012736

Standalone Financial Results for the Quarter and Nine Months Ended December 31, 2023

Rs. in Lacs

	Particulars	Quarter Ended			Nine Months Ended		Year Ended March 31, 2023 (Audited)
		December 31, 2023 (Reviewed)	September 30, 2023 (Reviewed)	Deccember 31, 2022 (Reviewed)	December 31, 2023 (Reviewed)	Deccember 31, 2022 (Reviewed)	
1	**Revenue from operations**						
	(a) Interest income	11057.19	9850.07	7552.58	29764.35	19865.35	28401.52
	(b) Fees and commission income	36.55	176.93	39.12	226.20	122.06	240.36
	Total revenue from operations	11093.74	10027.00	7591.70	29990.55	19987.41	28641.88
2	Other income	18.36	3.05	2.44	23.97	6.73	17.80
3	**Total income (1 + 2)**	11112.10	10030.05	7594.14	30014.52	19994.14	28659.68
4	**Expenses**						
	(a) Finance costs	5784.11	5143.03	4246.15	15780.29	10644.30	15402.63
	(b) Impairment on financial instruments	495.30	417.23	279.66	1148.09	767.21	539.85
	(c) Employee benefits expenses	1737.65	1670.09	1138.59	5022.66	2975.75	4297.44
	(d) Depreciation, amortization and impairment	76.06	79.39	64.32	224.93	193.08	264.23
	(e) Others expenses	525.07	538.04	368.34	1502.70	986.15	1424.80
	Total expenses	8618.19	7847.78	6097.06	23678.67	15566.49	21928.95
5	**Profit before tax (3 - 4)**	2493.91	2182.27	1497.08	6335.85	4427.65	6730.73
6	**Tax expenses**						
	(a) Current tax	759.26	574.82	284.54	1884.72	1081.70	1461.47
	(b) Deferred tax	-127.46	-20.47	96.32	-271.60	53.18	255.84
	(c) Adjustment of tax relating to earlier periods	0.03	9.06	0.44	8.82	0.44	12.91
7	**Net Profit for the period (5 - 6)**	1862.08	1618.86	1115.78	4713.91	3292.33	5000.51
8	**Other comprehensive income**						
	(A) Items that will not be reclassified to profit or loss						
	(a) Remeasurements of the defined benefit plans	8.65	7.34	1.66	5.58	6.24	13.18
	(b) Income tax relating to items that will not be reclassified to profit or loss	-2.18	-1.85	-0.42	-1.40	-1.57	-3.32
9	**Total Comprehensive Income (7 + 8)**	1868.55	1624.35	1117.02	4718.09	3297.00	5010.37
10	**Earnings per Share (Rs) (Face Value of Rs.10/- each)**						
	- Basic (Not Annualised)	2.77	2.46	2.11	7.01	6.22	9.31
	- Diluted (Not Annualised)	2.77	2.46	2.11	7.00	6.22	9.31

Note
1. The above is an extract of the detailed format of Quarter and Nine Months ended Deccember 31, 2023 financial results filed with the Stock Exchanges under Regulation 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarter and Nine Months ended December 31, 2023 Financial results are available on the websites of the Stock Exchange(s) and the Company's Website www.ikffinance.com
2. The above financial results are reviewed and recommended by the Audit Committee and have been approved by the Board of Directors of the Company at their meeting held on February 13, 2024.
3. Previous period figures have been regrouped/ reclassified wherever required.

For and on behalf of the Board of Directors
Vasumathi Devi Koganti
Managing Director

Place : Hyderabad
Date : February 13, 2024

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
శాఖ : డో.నం.59-14-2ఎ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ-520008.
సంప్రదించాల్సిన నెం.: శ్రీ.శ్రీ.చైతన్య కుమార్ పగడాల, మొబైల్ నం. 9849884445, అబ్దుల్ నయీమ్ అన్సారి-9908878000

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ.-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తాకట్టు పెట్టిన వారు (లు)కి నోటీసు ఇవ్వబడింది, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా ఇక్కడ సూచించబడుతుంది. తాకట్టు ఆస్తులు "ఏది ఉంటే అదే" "ఏమి ఉన్నాయో వాటినే" మరియు "ఎక్కడ ఉన్నాయో అక్కడే" పద్ధతిలో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి.
పబ్లిక్ ఈ-వేలం ను మేము వెబ్‌సైట్ https://bankauctions.in/ ద్వారా నిర్వహించబోతున్నామని దీని ద్వారా సాధారణ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

ఖాతా సంఖ్య మరియు రుణ గ్రహీత, సహ రుణ గ్రహీత, తనఖాదారుల పేర్లు	యు/ఎస్ 13(2) డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం మరియు తేది	ఆస్తి వివరణలు	రిజర్వ్ ధర / ధరావత్తు డిపాజిట్ మొత్తం / బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం
లోన్ ఎకౌంట్ నం.లు: HE01GUN00000020600 **1) శ్రీమతి. శివ పార్వతి సుగ్గుల, భర్త.సుగ్గుల్ల శ్రీనివాసరావు** (దరఖాస్తుదారు), **2. శ్రీమతి. శివపార్వతి సుగ్గుల, భర్త. సుగ్గుల్ల శ్రీనివాసరావు** (దరఖాస్తుదారు) కేరాఫ్.మెసెర్స్.శివపార్వతి ఆక్వా నీడ్స్, 3. శ్రీ.శ్రీనివాసరావు సుగ్గుల, తండ్రి. సుగ్గుల్ల బాలకృష్ణమూర్తి (సహ దరఖాస్తుదారు), అందరి నివాసం : డో.నం.7-11-109, రంగబొమ్మ సెంటర్ రేపల్లె గుంటూరు (జిల్లా) ఆంధ్రప్రదేశ్-522265.	13/06/2023, Rs.76,57,696/- as on 13/06/2023	గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, రేపల్లె సబ్ రిజిస్ట్రేషన్, రేపల్లె, ఇసుకపల్లి గ్రామంలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ డో.నం.6-10-63 ఎస్‌వై.నం.56/11 మరియు 56/12 క్రింద, మొత్తం స్థలం పరిధి మరియు దీని నిర్మాణ కొలతతో 193.60 చ.గ.లు. హద్దులు : తూర్పు : 17 అ.లు. వెడల్పు రోడ్డు, దక్షిణం : ఆత్మూరి మాణిక్యరావు ఆస్తి, పడమర : శ్రీ రాధాకృష్ణ మూర్తి రైస్ మిల్ కాంపౌండ్, ఉత్తరం : ఆత్మూరి శ్రీలక్ష్మి మొదలైన వారి మిగిలిన సైట్ ఆస్తి.	Rs.97,00,000/- Rs.9,70,000/- Rs.1,00,000/-

ఇ వేలం తేది మరియు సమయం : 19-03-2024, ఉ.11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ఇఎమ్‌డి సమర్పణ చివరి తేది : 18-03-2024 (సా.5.30గం.ల వరకు) ఆస్తి తనిఖీ తేది : 14-03-2024 మరియు 15.03.2024 (ఉ.10.00గం.ల నుండి మ. 1.00గం.ల వరకు)

1. ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ వెబ్‌సైట్ https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices ను సందర్శించవలసిందిగా అభ్యర్థించబడ్డారు. ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు సంప్రదించవచ్చు శ్రీ. మహమ్మద్ రహీస్-81240 00030, శ్రీ. 4 క్లోజర్.; సంప్రదించాల్సిన వ్యక్తి : జయ ప్రకాష్ రెడ్డి, ఫోన్ నెం. 8142000064, ఇ మెయిల్ info@bankauctions.in
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం ఇ-వేలంలో పాల్గొనడానికి https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices ని దయచేసి సందర్శించండి.

తేదీ: 14.02.2024 ప్రదేశం: గుంటూరు జిల్లా సం/- అధీకృత అధికారి, మెసెర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

బకాయిలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగులతో పాటు వివిధ తరగతులకు చెల్లించాల్సిన బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్థికశాఖ మంత్రి లేకుండా ఆర్థికపరమైన చెల్లింపులకు సంబంధించిన వ్యవహారాలపై మినిట్స్ వారి మాటల్ని ఎంతవరకు పరిగణనలోకి తీసుకోగలమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ మాటల్లో ఎంత నిజాయితీ ఉందో ఉద్యోగ సంఘం నేతలు ఆలోచించుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.21 వేలకోట్లు చెల్లించాలని విషయం వారికి ఆర్థికశాఖ కార్యదర్శి చెప్పేవరకు తెలియదన్నారు. ఫిబ్రవరి 29న రిటైర్డు అయ్యే ఐండి శ్రీనివాసరావు.. ఉద్యోగుల పక్షాన తాను పోరాడుతానని అనడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.

వేతనాలు ఇచ్చేంత వరకూ ఉద్యమం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

శ్రీరామిరెడ్డి పథకం కార్మికులకు వేతనాలు చెల్లించేంత వరకూ ఉద్యమం ఆగదని సిఐటియు తాలూకా కార్యదర్శి ఆద్యుల ప్రసాద్ హెచ్చరించారు. వేతనాలు చెల్లించాలని కోరుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు చేపట్టిన ఆందోళన మంగళవారానికి రెండవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా స్థానిక పంపుహౌస్ వద్ద దీక్షల ఆందోళన చేపట్టారు. అయితే తాగునీటి సరఫరా చేయాలని స్థానిక పోలీసులు దౌర్జన్యంగా మోటార్లు ఆన్ చేసే ప్రయత్నం చేశారు. దీంతో కార్మికులు అడ్డుకున్నారు. ఈనేపథ్యంలో వైసిపి నాయకులు, కార్మికుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నాయి. పరిస్థితి ఉద్రిక్తత మారడంతో పోలీసులు చేరుకుని సర్దిచెప్పారు.

బిజెపిలో చేరిన అశోక్ చవాన్

నాగ్‌పూర్: మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అశోక్ చవాన్ మంగళవారం బిజెపిలో చేరారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మహారాష్ట్ర బిజెపి కార్యాలయానికి చేరుకున్న ఆయన.. డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే సమక్షంలో పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. కాంగ్రెస్ నుంచి బయటకు రావడం తన వ్యక్తిగత విషయమన్నారు. ఈరోజు నుంచి తన రాజకీయ జీవితంలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నానని అన్నారు. సోమవారం కాంగ్రెస్‌కు రాజీనామాతో పాటు అసెంబ్లీ సభ్యత్వానికి చవాన్ రాజీనామా చేశారు. డిసెంబర్ 2008 నుండి నవంబర్ 2010 వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా అశోక్ చవాన్ బాధ్యతలు నిర్వహించారు. 2010లో కార్గిల్ అమరవీరుల వారసుల కోసం ముంబైలో నిర్మించిన ఆదర్శ్ హౌసింగ్ సొసైటీలో బంధువులకు ఇళ్లు ఇవ్వడంపై చాలా దుమారం చెలరేగింది. ఈ గందరగోళం తర్వాత అశోక్ చవాన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అశోక్ చవాన్.. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శంకర్‌రావ్ చవాన్ కుమారుడు.

కేరళ సిఎం విజయన్ నేతృత్వంలో...

కర్ణాటక సిఎం సిద్ద రామయ్య, మంత్రులు

మోడీ సర్కార్ ఉలికిపాటు

రాజధానిలో నిరసన గళం విప్పిన కర్ణాటక, కేరళ

న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర సర్కారుకు వ్యతిరేకంగా 'నా పన్ను...నా హక్కు' పేరుతో కర్నాటక ప్రభుత్వం దేశ రాజధానిలో నిర్వహించిన నిరసన కార్యక్రమం ప్రతిపక్షాల్లో ఉత్సాహాన్ని నింపింది. మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఒక్కొక్కటిగా కేంద్రంపై బాహాటంగా గొంతు విప్పుతున్నాయి. మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండీ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మందిరం, మతోన్మాద జాతీయోన్మాదం, దేశభక్తి వంటి భావోద్వేగపూరితమైన అంశాలనే పట్టుకొని వేళ్లాడుతోంది. రాష్ట్రాల హక్కులను హరిస్తోంది. దీనికి ప్రతిఘటన కూడా అదే స్థాయిలో ఎదురవుతున్నది. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నేతలు ఢిల్లీ వచ్చి రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా గళమెత్తగా.. ఆ మరునాడే కేరళకు చెందిన వామపక్ష నేతలు ఇతర ప్రతిపక్షాలను కలుపుకొని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత కాంగ్రెస్‌కు చెందిన బెంగళూరు రూరల్ ఎంపీ, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేష్ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. మోడీ ప్రభుత్వం దక్షిణాదికి తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు.

కర్ణాటక 'ఛలో ఢిల్లీ'

దక్షిణాది రాష్ట్రాల పట్ల మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షాపూరిత వైఖరిని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్ గణాంకాలతో సహా ప్రజల ముందు ఉంచారు. 15వ ఆర్థిక సంఘం రూపొందించిన ఫార్ములా ప్రకారం గత ఐదు సంవత్సరాల్లో కర్నాటక రూ.1.87 లక్షల కోట్లు నష్టపోయిందని వారు వివరించారు. రాష్ట్రం వసూలు చేస్తున్న ప్రతి వంద రూపాయల పన్నులో కేవలం రూ.13 రూపాయలే తిరిగి రాష్ట్రానికి దక్కుతున్నాయని తెలిపారు. మహారాష్ట్ర తర్వాత దేశంలో రెండో అతి పెద్ద పన్ను చెల్లింపుదారు అయిన కర్నాటక అందుకు తగిన ప్రతిఫలం పొందలేకపోతోందని సిద్ధరామయ్య వాపోయారు.

కేరళ సైతం...

జంతర్‌మంతర్ వద్ద కేరళ ముఖ్యమంత్రి విజయన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలను దునుమాడారు. జిఎస్‌టి పరిహారం ఆగిపోవడం, పన్నుల్లో వాటా కుదించడం, రుణాలకు అనుమతి నిరాకరించడం వల్ల రాష్ట్రం రూ.57,000 కోట్లు నష్టపోయిందని ఆయన తెలిపారు. ఈ నిరసనలో పాల్గొన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, సిపిఎం నేత సీతారాం ఏచూరి, జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా, సిపిఐ నేత డి రాజా తదితరులు మోడీ ప్రభుత్వాన్ని, నిరంకుశ విధానాలను తిప్పికొట్టారు. విదేశీ పర్యటన కారణంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హాజరుకాలేకపోయినా, ఈ ఆందోళనకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ సందేశాన్ని పంపారు. కార్యక్రమానికి తన క్యాబినెట్ సహచరుడు పీటీ రాజన్‌ను పంపారు. కేంద్ర వివక్షతపై ఒకవైపు రాజకీయంగానే పోరాడుతూనే మరోవైపు న్యాయ పోరాటాన్ని కూడా కేరళ చేస్తోంది. చాలా కాలంగా పెండింగ్‌లోని నిధులను కేంద్రం వెంటనే విడుదల చేసేలా చూడాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కేరళ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు మోడీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

తెలంగాణ కూడా...

తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేంద్ర నిరంకుశ ధోరణిపై గళమెత్తింది. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజకీయాలను పక్కన పెట్టి అందరూ చేతులు కలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో అన్ని పక్షాలకూ సూచించారు.

రాష్ట్రాలు ఏం కోరుతున్నాయి?

ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు కేంద్రాన్ని కోరుతున్నది ఒక్కటే. తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని మాత్రమే కోరుతున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా (ఆదాయ వ్యత్యాసానికి 45%, జనాభాకు 15%, విస్తీర్ణానికి 15%, అడవులు-జీవావరణానికి 10%, జనాభా పనితీరుకు 12.5%, పన్ను ప్రయత్నాలకు 2.5%) బకాయిలు చెల్లించాలని అడుగుతున్నాయి. జరిమానాలు విధించడం లేదా తమకు రావాల్సిన నిధులను ఇవ్వకపోవడం ద్వారా కేంద్రం తమ చేతులు కట్టేస్తోందని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు విమర్శిస్తున్నాయి.

భళారే బాపట్ల !

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీల్లో బాపట్ల జిల్లా అత్యుత్తమ ప్రదర్శన చాటింది. ఖోఖో క్రీడలో బాపట్ల జట్టు రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలిచింది. విశాఖలో జరిగిన ముగింపు ఉత్సవాల్లో ముఖ్యమంత్రి జగన్, క్రీడాశాఖ మంత్రి రోజా నుంచి ట్రోఫీ అందుకుంది.

ఐఐఎం విద్యార్థికి రూ కోటి వేతనం

న్యూఢిల్లీ : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- ఇండోర్ విద్యార్థి ఒకరు రూ.కోటి వార్షిక వేతనంతో కొలువు సాధించారు. ఈ-కామర్స్ సంస్థలు ఇటీవల నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ఐఐఎం విద్యార్థికి ఈ వేతనంతో ఆఫర్ వచ్చింది. ఈ ఏడాది చివరి సెషన్‌లో ఇదే అత్యధికం. యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం..తాజాగా నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 594 మంది విద్యార్థులు 150 కంపెనీలకు ఎంపికయ్యారు. ఎక్కువగా రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్,.. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు సెలక్ట్ అయ్యారు. ఈ ఏడాది పలు కంపెనీలకు సెలక్ట్ అయిన విద్యార్థుల సగటు వార్షిక వేతనం రూ.25.68 లక్షలుగా ఉంది. వీరిలో గరిష్ఠంగా ఓ విద్యార్థికి ఏకంగా రూ.కోటి వార్షిక వేతనంతో ఆఫర్ వచ్చింది.

సేల్స్ అండ్ మార్కెటింగ్ విభాగంలో ఈ విద్యార్థికి ఆఫర్‌ను అందించింది. "విద్యార్థుల సంక్షేమం కోసం అకాడమీ, పరిశ్రమలను ఏకీకతం చేయడం ఎంతో ముఖ్యమని మేం భావిస్తున్నాం. వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాం" అని ఐఐఎం డైరెక్టర్ పేర్కొన్నారు. దీంతో ఈ ఏడాది సీజన్ ముగిసినట్లు తెలిపారు,

విద్యార్థుల కోసం ఒడిషాలో కొత్త పథకం

భువనేశ్వర్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒడిషా ప్రభుత్వం డిగ్రీ, పీజీ విద్యార్థుల కోసం కొత్త స్కాలర్‌షిప్ పథకం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం కింద అబ్బాయిలకు ఏటా రూ.9వేలు, విద్యార్థినులకు రూ.10వేలు చొప్పున అందించనున్నారు. ఎస్సీ/ఎస్టీ, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు చెందిన విద్యార్థులైతే రూ.10వేలు, విద్యార్థినులైతే రూ.11వేలు చొప్పున అందిస్తారు. జజ్‌పూర్‌లో నిర్వహించిన నువా ఓ ఫెస్టివల్‌లో 5టి ఛైర్‌పర్సన్ వీకే పాండియన్ మాట్లాడుతూ.. సీఎం అధ్యక్షతన ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. నూతన ఉన్నత అభిలాష - ఒడిషా పేరిట అమలు చేసే ఈ పథకం ద్వారా యువతకు నిరంతరం నైపుణ్యాలు కల్పించి కొత్త అవకాశాలతో సాధికారత సాధించేందుకు కృషిచేయడమే లక్ష్యమన్నారు. 2023-24 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.385 కోట్ల బడ్జెట్‌తో ఈ పథకం 30 జిల్లాల్లో అమలు చేయనున్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లోని అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల విద్యార్థులతో పాటు ఉన్నత విద్యా శాఖ ఆధ్వర్యంలోని సంస్కృత కళాశాలలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర ఎయిడెడ్ కళాశాలల విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ అందుబాటులో ఉంటుందని పాండియన్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆదాయపు పన్ను చెల్లించడం, శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులైతే వారు స్కాలర్‌షిప్‌కు అనర్హులని వెల్లడించారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన స్కాలర్‌షిప్ నగదును ఫిబ్రవరి 20 నుంచి అర్హులైన విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 4.5లక్షల మంది డిగ్రీ విద్యార్థులు, 32వేల మంది పీజీ విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది.

రాజస్థాన్ నుంచి రాజ్యసభకు సోనియా..?

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి రంగం సిద్ధమైంది! రాజస్థాన్ నుంచి ఆమె ఎన్నికల బరిలో నిలుస్తారని తెలుస్తోంది. బుధవారం జైపూర్ వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం. ఆమె వెంట కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, ప్రియాంకా గాంధీ వెళ్లనున్నట్లు కొంత మంది నాయకులు తెలిపారు.. సోనియా గాంధీ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తాను సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడం చివరిసారి అని సోనియాగాంధీ 2019లో ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రాజస్థాన్ నుంచి ఆమె పెద్దల సభకు వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారు. దేశంలో 15 రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 56 రాజ్యసభ సీట్లకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనున్నప్పటికీ కాంగ్రెస్ ఇంతవరకు ఒక్క అభ్యర్థినీ ప్రకటించలేదు. నామినేషన్ల గడువు ఈ నెల 15న ముగుస్తుండటంతో ఆ ప్రక్రియను షురూ చేయనుంది. సోనియా కుమార్తె ప్రియాంక గాంధీ రాయ్‌బరేలీ లేదా ఆమేఠీ నుంచి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే, దీనిపై పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని సమాచారం.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
మందడం బ్రాంచ్, తుళ్ళూరు మండలం
 # 4-115, మెయిన్ రోడ్, జెడ్‌పి హైస్కూల్ ఎదురుగా, మందడం, గుంటూరు జిల్లా- 522 503, ఫోన్ : 08645-234111.

వాహనం వేలం ప్రకటన (సంక్షిప్త పద్ధతిలో)

ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత బకాయి మొత్తము చెల్లింపులో విఫలమైనందున, బ్యాంక్ వారిచే 'ఋణగ్రహీత చే అమలు చేయబడిన తనఖా ఒప్పందము' క్రింద సంక్రమించిన అధికారారములను వినియోగించుకుంటూ ఈ దిగువ చెప్పిన తిరిగి స్వాధీనము/జప్తు చేసిన వాహనమును **"ఎక్కడ ఎలా ఉన్నది అలాగే' & "అక్కడ ఏమి ఉన్నదో అదే"** పద్ధతి పై వేలం వేయబడును.

ఋణగ్రహీత పేరు & చిరునామా	తనఖాలో ఉన్న వాహనం వివరములు	రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల
శ్రీమతి పిల్లి నాగ రత్న రూప హరిత, (ఋణగ్రహీత) ఖాతా నెం. 57160600000316	Vehicle No: AP 16 D J9192 Year: 01.03.2017, MARUTHI SUZUKI ERTIGA SHVS VDI BS4 (Diesel)	రిజర్వు ధర రూ. 5,10,000/- (రిజర్వు ధర మరియు అమ్మకం మొత్తంపై వర్తింపచేయు జిఎస్‌టి)
మొత్తం బకాయి : రూ.5,83,539.14 పై. + తేది.31.03.2021 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.		ధరావత్తు రూ.51,000/-
		బిడ్ పెంపుదల రూ.10,000/-

అకౌంట్ పేరు : కొత్త మధ్యవర్తి ఖాతా నెం.57160015181219, IFSC code: BARB0MANDAD (ఐదవ అక్షరం-జీరో), బ్రాంచ్ పేరు : బ్యాంక్ ఆఫ్ బరోడా: మందడం బ్రాంచ్.
ఆన్‌లైన్ పద్ధతి ద్వారా వాహన వేలం https://bob.auctiontiger.net/తేది/రోజు/ ఇ-వేలం యొక్క సమయం : 06.03.2024, బుధవారం మ॥12.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు, బిడ్ సమర్పించుటకు చివరి తేది.05.03.2024, మంగళవారం, సా॥ 04.00 గం.ల లోపు, ఉద్దేశించిన కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనాన్ని 02.03.2024న ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.లలోపు తనిఖీ చేయవచ్చు. (శ్రీ సాయి రామ్ పార్కింగ్ యార్డ్ వద్ద, మేకల మండి ఎదురుగా, హస్తినాపురం, సాగర్ రోడ్, హైదరాబాద్-500070 మరియు శ్రీ చంద్రశేఖర్, సంప్రదింపు నెం. 7981699637).
ఆన్‌లైన్ వేలం ప్రక్రియ కోసం దయచేసి అధీకృత అధికారిని ఫోన్‌లో సంప్రదించండి. నెం.89775 13948.

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు :

1. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎటువంటి కారణం తెలుపకనే స్వీకరించిన ఆఫర్(లు) లేదా బిడ్ (లు) ఏదైనా లేదా అన్నింటిని తిరస్కరించే హక్కు ఉంటుంది. 2. బ్యాంక్ ఆఫ్ బరోడా సంబంధిత ఈ-వేలాన్ని ఎటువంటి కారణం తెలియకుండా అంగీకరించే/తిరస్కరించే/వాయిదా వేసే /రద్దు చేసే హక్కు ఉంటుంది. 3. అధీకృత అధికారికి తెలిపిన సమాచారం మేరకు, వాహనంపై ఎటువంటి ఋణభారం లేదు. ఏది ఏమైనప్పటికి ఆసక్తి గల బిడ్డర్లు తమకు తాముగా వాహనం తనిఖీ చేయడం మరియు సంతృప్తి చెందడం గురించి వారి స్వంత/స్వతంత్ర విచారణలు చేసుకోవచ్చు.
(పూర్తి నియమ నిబంధనలకు https://bob.auctiontiger.net/ ను చూడగలరు).

తేది : 13-02-2024, ప్రదేశం : మందడం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/206/2020 in OA/610/2018

(1) కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, హిందూ కాలేజీ హైస్కూల్ క్యాంపస్, గుంటూరు (ఎఆర్ఎమ్‌బి విజయవాడ ద్వారా) వర్సెస్ M/s. లక్ష్మీ నారాయణి కాటన్ మిల్ మరియు ఇతరులు మధ్యనున్న ఒ.ఎ. నెం.610/2018నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 25.07.2022 తేదిన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.
(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.2,56,22,341.75/- (అక్షరాల రెండు కోట్ల యాభై ఆరు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల నలభై ఒక్క రూపాయలు మరియు డబ్బై ఐదు పైసలు) తో వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.206/2020 నందలి తీర్మానములు అమలు పరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.
(CD-1) M/s. లక్ష్మీ నారాయణి కాటన్ మిల్, ప్రొప్రయిటర్: శ్రీమతి గుండా సుధారాణి, డి.నెం. 4-5-19, 1వ అంతస్తు, 1/2, విద్యానగర్, గుంటూరు జిల్లా-522006.
(CD-2) శ్రీమతి గుండా సుధారాణి, భర్త: జి. పూర్ణచంద్రరావు, డి.నెం. 4-5-19, 1వ అంతస్తు, 1/2, విద్యానగర్, గుంటూరు జిల్లా-522006.
(CD-3) శ్రీ మండల పాముల రెడ్డి, తండ్రి: ఎమ్. వెంకట సుబ్బారెడ్డి, డి.నెం.25-10-78/8, 3వ లేన్, శ్రీనివాసరావుపేట, గుంటూరు జిల్లా-522006.
(CD-4) శ్రీ గుండా పూర్ణ చంద్రరావు, తండ్రి: జివి గాలేశ్వరరావు, డి.నెం. 4-5-19, 1వ అంతస్తు, 1/2, విద్యానగర్, గుంటూరు జిల్లా-522006.
(3) తేది 16.10.2023 నాటికి బకాయి రూ. 3,58,93,179.40/- (తేది 16.10.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.
(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 13.03.2024, సా॥ 4 గం.ల వరకు — వేలం తేది: 15.03.2024

షెడ్యూలు	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-బి లోని ఐటమ్ నెం. 1	ప్లాట్ నెం.23 లోని 320 చ॥గ॥ Location Coordinates 16.212644, 80.312082	రూ. 12,96,000/-	రూ. 1,29,600/-	రూ. 10,000/-	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు
షెడ్యూల్-బి లోని ఐటమ్ నెం. 2	ప్లాట్ నెం.24 లోని 220 చ॥గ॥ Location Coordinates 16.212473, 80.312053	రూ. 8,91,000/-	రూ. 89,100/-	రూ. 10,000/-	

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.
(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com
(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిస్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 14.03.2024 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695), ఇ-మెయిల్ ఐడి:armvij@canarabank.com వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు: షెడ్యూలు-బి (డాక్యుమెంట్ నెం.99/2014 లోని ఆస్తి)

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, నడింపాలెం గ్రామపంచాయితీ & గ్రామం, సుప్రియ ఎన్‌క్లేవ్, ఫేజ్-II, డి.నెం.2/C1, 2/C2, 11/A2, 11/A3, 11/A4, 11/B3, 11/B4, మొత్తం 320 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం గల ప్లాట్ నెం. 23. హద్దులు: తూర్పు : 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 38, దక్షిణం: గుండా సుధారాణి ప్లాట్ నెం.24. ఉత్తరం: 33 అ॥ వెడల్పు రోడ్డు.
ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, నడింపాలెం గ్రామపంచాయితీ & గ్రామం, సుప్రియ ఎన్‌క్లేవ్, ఫేజ్-II, డి.నెం.2/C1, 2/C2, 11/A2, 11/A3, 11/A4, 11/B3, 11/B4, మొత్తం 220 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం గల ప్లాట్ నెం. 24. హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 37, దక్షిణం: ప్లాట్ నెం.25, ఉత్తరం: గుండా సుధారాణి ప్లాట్ నెం.23.
(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.31-01-2024 న జారీచేయడమైనది)
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II

గిరిజనుల అభ్యున్నతే ధ్యేయం

- ఎస్‌టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రాష్ట్రంలోని గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం నంద్యాలలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల చైతన్యమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ఎస్‌టి కమిషన్ను ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుందన్నారు. విద్య, వైద్య రంగాలలో అనేక సంస్కరణలు చేసిన ప్రభుత్వం గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పనలో పెద్దపీట వేసిందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా గిరిజనుల భూ యజమానుల హక్కుల కోసం ఆర్ఒఎఫ్ఆర్‌ను ప్రవేశపెట్టి వారిని యజమానులుగా తయారు చేసిన ఘనత సిఎంకు దక్కుతుందన్నారు. అలాగే పదవుల్లో, పనుల్లో 50 శాతంపైగా రిజర్వేషన్లను కల్పించి నాయకులుగా తీర్చిదిద్ది సామాజిక న్యాయం చేశారన్నారు. గత ప్రభుత్వంలో గిరిజనాభివృద్ధికి ఐదేళ్ల కాలంలో రూ.5 వేల కోట్లు వెచ్చిస్తే నేడు రూ.20 వేల కోట్ల పైగా నిధులను వెచ్చించిందన్నారు. సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకుల నిరోధక బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ : పబ్లిక్ పరీక్షల అక్రమ మార్గాల నిరోధక బిల్లు -2024కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. పోటీ పరీక్షల్లో అక్రమాలను అడ్డుకునేందుకు కేంద్రం తీసుకొచ్చిన ఈ బిల్లు ఇప్పటికే లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందింది. రాష్ట్రపతి ఆమోదం లభించడంతో, అధికారిక గెజిట్‌లో నోటిఫికేషన్ ద్వారా కేంద్రం నిర్ణయించిన తేదీ నుంచి ఇది అమలులోకి రానుంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తరువాత ఏ పరీక్ష పేపర్ లీకేజికి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతోపాటు కోటి రూపాయల వరకూ జరిమానా విధించే అవకాశం ఉంటుంది. యుపిఎస్‌సి, ఎస్ఎస్‌సి, ఆర్ఆర్‌బి, ఐబిపిఎస్, ఎన్‌డిఎ తదితర పోటీ పరీక్షలతోపాటు నీట్, జెఇఇ, సియుఇటి వంటి ప్రవేశ పరీక్షలకు ఇది వర్తిస్తుంది.

గాజాపై దాడులు ఆపండి

బీజింగ్: పాలస్తీనా గాజాలోని రఫా నగరంపై వీలైనంత త్వరగా సైనికదాడులను నిలిపివేయాలని ఇజ్రాయిల్‌ను చైనా కోరింది. ఈ దాడులు ఆపకపోతే మానవతా విపత్తు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. "పౌరులకు హాని కలిగించే, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించే చర్యలను చైనా వ్యతిరేకిస్తుంది" అని ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే, అమాయక పౌరుల ప్రాణనష్టాన్ని నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని బీజింగ్ ఇజ్రాయిల్‌ను కోరింది.

ఉద్యోగుల ఆర్థిక బకాయిల సాధనకు

27న చలో విజయవాడ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక బకాయిల సాధనకై ఈ నెల 27వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జెఎసి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఛైర్మన్ చోడగిరి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలోని పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ స్టాఫ్ సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పట్ల అవలంబిస్తున్న తీరుకు తాము అనేకసార్లు మంత్రివర్గ ఉప సంఘాన్ని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాల్లోనూ చర్చించి చీఫ్ సెక్రటరీని కలిసి వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. అనేక రూపాల్లో ఆందోళనలు చేశామని తెలిపారు.ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, జిపిఎఫ్ లోన్లు సకాలంలో రాకపోవడం, ఎపి జిఎల్ఐ లోన్ల సర్వర్లు పనిచేయకపోవడం, అదేవిధంగా మెడికల్ రీయంబర్స్‌మెంట్ రాకపోవడం, కోవిడ్‌లో మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలని తదితర సమస్యలను విన్నవించినా స్పందన లేదన్నారు. సోమవారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్, మంత్రివర్గంతో జరిగిన చర్చల్లో మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణ, చీఫ్ సెక్రటరీలను 12వ పిఆర్‌సికి సంబంధించి ఐఆర్ ఇవ్వాలని కోరినా ప్రభుత్వం దిగి రాలేదన్నారు. సిపిఎస్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల 90 శాతం బకాయిలు నేటికీ ప్రభుత్వం విడుదల చేయకపోగా ఐఆర్‌ను ప్రస్తుతం ప్రకటించలేమని, నేరుగా పిఆర్‌సి ఇస్తామని బొత్స సత్యనారాయణ చెప్పారని తెలిపారు. దానికి ఉద్యోగ సంఘం నేతలు ఒప్పుకోలేదని, ఈ నేపథ్యంలో జెఎసి ముందుగా ప్రకటించిన దశలవారీ ఆందోళనలో భాగంగా బుధవారం నుంచి ప్రతి ఆఫీసులో బ్లాక్ బాడ్జెస్ పెట్టి కలెక్టర్, తహశీల్దార్, ఆర్‌డిఒ వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. 15, 16 తేదీల్లో లంచ్ అవర్ డెమానిస్ట్రేషన్ చేస్తామని, అలాగే 17వ తేదీన ర్యాలీలు, ధర్నాలతో తాలూకా హెడ్ క్వార్టర్స్ వద్ద ఉదయం పది నుంచి ఐదు గంటల వరకూ చేస్తామని, 20న జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తామని, 27న చలో విజయవాడ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మిక పెన్షనర్లు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జెఎసి కన్వీనర్ రామారావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.రవికుమార్, ముస్తఫా ఆలీ పాల్గొన్నారు.

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ — इलाहाबाद ALLAHABAD
గాంధీనగర్ బ్రాంచి : డి.నెం. 26-2-44, నూతన్ టవర్స్, ఆంధ్రరత్న రోడ్డు, గాంధీనగర్, విజయవాడ - 520003

స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూల్ 6(2) & 8 (6) కి గాను నిబంధనతో చూచుట)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఇండియన్ బ్యాంక్ వారికి శ్రీమతి సిద్ధినేని వెంకట నాగ లక్ష్మి సుజాత, భర్త : సిద్ధినేని సురేష్ బాబు మరియు శ్రీ సిద్ధినేని సురేష్ బాబు, తండ్రి : సిద్ధినేని రామస్వామి గార్లు ది. 29-05-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 61,33,894/- (అక్షరాల అరవై ఒక్క లక్ష ముప్పై మూడు వేల ఎనిమిది వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు ఒప్పందం ప్రకారం తదుపరి వడ్డీ,కాస్టులు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మకంగా స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా / ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై తేది 16-03-2024న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) అయిన 1) శ్రీమతి సిద్ధినేని వెంకట నాగ లక్ష్మి సుజాత, భర్త : సిద్ధినేని సురేష్‌బాబు, డి.నెం.ఫ్లాట్ నెం. 301, 2వ అంతస్తు, డి.ఎన్.ఆర్. ఎన్‌క్లేవ్, డి.పి.ఎస్. కనస్ట్రక్షన్స్, సాయిబాబా గుడి దగ్గర, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి - 522503, గుంటూరు జిల్లా (ఎపి). భర్త : సిద్ధినేని సురేష్‌బాబు, డి.నెం. ఎస్. 8/3, ఎపిఎస్‌పి క్యాంప్, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి - 522503, గుంటూరు జిల్లా (ఎపి). 2) శ్రీ సిద్ధినేని సురేష్‌బాబు, తండ్రి : సిద్ధినేని రామస్వామి, డి.నెం.ఫ్లాట్ నెం. 301, 2వ అంతస్తు, డి.ఎన్.ఆర్. ఎన్‌క్లేవ్, డి.పి.ఎస్. కనస్ట్రక్షన్స్, సాయిబాబా గుడి దగ్గర, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి - 522503, గుంటూరు జిల్లా (ఎపి). తండ్రి : సిద్ధినేని రామస్వామి, డి.నెం. ఎస్. 8/3, ఎపిఎస్‌పి క్యాంప్, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి - 522503, గుంటూరు జిల్లా (ఎపి).

ఈ వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తియొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడినవి.

స్థిరాస్థి వివరములు

గుంటూరు జిల్లా (ఎ.పి.) మంగళగిరి సర్వీస్ రోడ్డు, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 165/1, 172/3 వద్ద గల డి.ఎన్.ఆర్. ఎన్‌క్లేవ్ నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301కి చెందిన 2 బెడ్ రూమ్ నివాస ఫ్లాట్. స్థలము హద్దులు : మొత్తం విస్తీర్ణం 1484.00 చ॥గ॥లు (అవిభక్త వాటా : 60.00 చ॥గ॥లు లేదా 33.45 చ॥మీ॥లు) తూర్పు : బైపాస్ రోడ్డు - 63.60 అ॥, దక్షిణం : దామర్ల శివ వెంకట రాజు గారి ఆస్తి - 250.30 అ॥, పడమర : గుమ్మడి నాగేశ్వరరావు గారి ఆస్తి - 48.90 అ॥, ఉత్తరం : పిసరపు వెంకటేశ్వరమ్మ గారి ఆస్తి - 284.60 అ॥, ఫ్లాట్‌కి హద్దులు : : ఫ్లాట్ నెం. 301, 2వ అంతస్తు, ప్లింత్ ఏరియా 1430.00 చ॥అ॥ (కామన్ ఏరియాతో కలిపి) పార్కింగ్ ఏరియా 100.00 చ॥అ॥. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం. 302 & కారిడార్, దక్షిణం : శూన్యాకాశము, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : శూన్యాకాశము.

ఇంతకముందు తాకట్టు రుణభారాలు : లేవు	రిజర్వుధర : రూ. 51,40,000/-
ధరావత్తు : 5,14,000/-	బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఈ-వేలం తేది మరియు సమయం : 16-03-2024 - ఉ. 10 గం. నుండి సా. 5 గం.లకు	
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6496274291	

బిడ్డరు దారులు సంబంధిత సర్వీసు ప్రొవైడర్ MSTC Ltd వారి వెబ్‌సైట్‌ను సందర్శించి (www.mstcecommerce.com) వేలం నందు పాల్గొదలచినవారు టెక్నికల్ సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ వారి నెంబరు 033-22901004 మరియు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లు సర్వీసు ప్రొవైడర్ల హెల్ప్‌డెస్క్ నందు అందుబాటులో కలవు. రిజిస్ట్రేషన్ సౌలభ్యం కొరకు MSTC Ltd Mail ID : ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్థితిని తెలుసుకొనుటకు ఈ క్రింది Email ID : ibapifin@mstcecommerce.com వారిని సంప్రదించగలరు.

ఆస్తి వివరాలు, ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు https://ibapi.in ను సంప్రదించవలసిన వారు మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు : 18001025026, 011-41106131.

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబరు ఉపయోగించి వెబ్‌సైట్ https://ibapi.in మరియు www.mstcecommerce.com నందు సంప్రదించగలరు.

తేది : 12-02-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — ఇండియన్ బ్యాంక్

కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

కోటా : రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. 12వ తరగతి చదువుతూనే జెఇఇకి శిక్షణ తీసుకుంటున్న ఒక విద్యార్థి తాజాగా తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. ప్రతిరోజూ ఉదయాన్నే ఇంటికి ఫోన్ చేసే కుమారుడి నుంచి ఫోన్ కాల్ రాకపోవడంతో అనుమానించి వార్డెన్‌కు ఫోన్ చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వార్డెన్ వెళ్లి చూస్తే విద్యార్థి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కిందికి దింపి పోస్టుమార్టానికి తరలించారు. ఈ ఏడాది ఇది నాలుగో కేసు కాగా, గతేడాది 29 మంది ఆత్మహత్య చేసుకున్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఫలితం ఉండడం లేదు.

మంత్రి పదవికి సెంథిల్ బాలాజీ రాజీనామా..!

చెన్నై: తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ తన పదవికి రాజీనామా చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆయన ప్రస్తుతం జైలులో ఉన్న విషయం తెలిసిందే. బెయిల్ కోసం సెంథిల్ బాలాజీ దాఖలు చేసిన పిటిషన్ మరో రెండు రోజుల్లో మద్రాస్ హైకోర్టు ముందుకు రానున్నది. ఈ నేపథ్యంలో సెంథిల్ మంత్రి పదవికి రాజీనామా చేయడం గమనార్హం. కాగా, న్యాయపరమైన చిక్కుల వల్లే బాలాజీ తన మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. గత ఏడాది జూన్ 14న మనీలాండరింగ్ కేసులో బాలాజీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అరెస్టు చేసింది. జైలులో ఉన్నప్పటికీ బాలాజీని ముఖ్యమంత్రి స్టాలిన్ తన మంత్రివర్గంలోనే కొనసాగించారు. అయితే ఏ శాఖను కేటాయించలేదు. అయితే దీనిపై హైకోర్టు ఇటీవల అసంతృప్తి వ్యక్తంచేసింది. బాలాజీని మంత్రి పదవిలో కొనసాగించే విషయమై మరోసారి ఆలోచించాలని స్టాలిన్‌కు కోర్టు సూచించింది. దీంతో బెయిల్ పిటిషన్ రెండోసారి హైకోర్టు ముందు విచారణకు రానున్న నేపథ్యంలో బాలాజీ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

ఇసి నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు శరద్‌పవార్

ముంబయి : అజిత్ పవార్ గ్రూపుదే అసలైన ఎన్‌సిపి అని ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆ పార్టీ వ్యవస్థాపకులు శరద్‌పవార్ మంగళవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎమ్మెల్యేల గ్రూపుదే నిజమైన ఎన్‌సిపిగా గుర్తిస్తున్నట్లు ఇసి ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ పార్టీ ఎన్నికల గుర్తు 'గోడ గడియారం'ను కూడా వారికే కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు, మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ కూడా ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. శరద్ పవార్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై ఏవైనా ఉత్తర్వులు జారీ చేసే ముందు విచారణ జరపాలని కోరారు.

జయబచ్చన్‌కు మరో చాన్స్

- **సమాజ్‌వాది రాజ్యసభ అభ్యర్థుల జాబితా విడుదల**

జయాబచ్చన్

లక్నో : అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్ వాది పార్టీ (ఎస్‌పి) రాజ్యసభ ఎన్నికలకు తమ అభ్యర్థులను ప్రకటించింది. మంగళవారం రామ్‌జీలాల్ సుమన్, జయాబచ్చన్, మాజీ ఐఎఎస్ అధికారి అలోక్ రంజన్‌లను నామినేట్ చేసింది. ప్రస్తుతం ఎంపిగా ఉన్న జయాబచ్చన్‌ను మరోసారి నామినేట్ చేయగా, అలోక్ రంజన్‌ను మొదటిసారి ఎంపిక చేసింది. రామ్‌జీలాల్, జయా బచ్చన్, అలోక్ రంజన్ తమ పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థులని, వారు త్వరలోనే నామినేషన్లు సమర్పించనున్నట్లు ఎస్‌పి ప్రతినిధి రాజేంద్ర చౌదరి తెలిపారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ఎస్‌పికి 108 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో ఈ పార్టీకి ముగ్గురు సభ్యులను రాజ్యసభకు నామినేట్ చేసే అవకాశం ఉంది. 15 రాష్ట్రాల్లో ఖాళీ అయిన 56 రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఈ నెల 15 చివరితేదీ. ఈ నెల 27న పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు.

వారందరినీ రాష్ట్రం నుంచి వెళ్లగొడతాం..

- **మణిపూర్ సిఎం మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు**

ఇంఫాల్: మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 1961 తర్వాత రాష్ట్రంలోకి వచ్చి జీవనం సాగిస్తున్న వారందరినీ గుర్తించి పంపించి వేస్తామని ప్రకటించారు. ఇంఫాల్‌లో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. కులం, మతంతో సంబంధం లేకుండా అలాంటి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొడతామని పేర్కొన్నారు. మణిపూర్‌కు చెందిన తెగల ఉనికిని కాపాడేందుకే ఈ చర్యలు చేపడుతున్నామని బీరెన్ సింగ్ చెప్పుకున్నారు. మణిపూర్‌లో గత ఆరు నెలలు నుంచి కొనసాగుతున్న హింసాకాండకు అక్రమ వలసదారులు ముఖ్యంగా మయన్మార్ నుంచి వచ్చిన శరణార్థులు కారణమని ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ గతంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

గాజా యుద్ధంలో అదానీ డ్రోన్లు !

- **ఇజ్రాయిల్‌కు విక్రయించిన హైదరాబాద్ కంపెనీ**
- **ఇప్పటికే 20కి పైగా యుఎవిల సరఫరా**

న్యూఢిల్లీ : గాజాలో సాగిస్తున్న మారణహోమంలో అదానీ గ్రూప్ భాగస్వామ్య కంపెనీ తయారు చేసిన డ్రోన్లను ఇజ్రాయిల్ ఉపయోగిస్తోంది. హైదరాబాద్‌కు చెందిన అదానీ - ఎల్బిట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో అదానీ గ్రూపుకు మెజారిటీ వాటాలు ఉన్నాయి. ఈ ఉమ్మడి భాగస్వామ్య కంపెనీ ఇజ్రాయిల్‌కు 20కి పైగా సైనిక డ్రోన్లను సరఫరా చేసింది. ఇజ్రాయిల్ అమానుష చర్యలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ న్యాయస్థానంలో ప్రస్తుతం విచారణ జరుగుతోంది. గత నాలుగు నెలలుగా గాజాలోని పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సైన్యం యుద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. ఉమ్మడి భాగస్వామ్య కంపెనీ తయారు చేస్తున్న డ్రోన్ల తరహాలోనివే హెర్మస్ డ్రోన్లు. వీటిని ఇప్పటికే గాజాలో ఉన్న ఇజ్రాయిల్ రక్షణ దళాలు విస్తృతంగా యుద్ధంలో ఉపయోగిస్తున్నాయి. ఈ మారణకాండలో పది వేల మంది చిన్నారులు సహా 28 వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

ఓ మోస్తరు ఎత్తు ఉండే ఈ మానవ రహిత గగనతల వాహనాల (యుఎవి) విక్రయం వ్యవహారం ఈ నెల 2న వెలుగులోకి వచ్చింది. నీలం మాథ్యూస్ అనే వ్యక్తి రక్షణ రంగానికి చెందిన షెపర్డ్ మీడియా వెబ్‌సైట్‌కు ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సమాచారాన్ని ఇప్పటి వరకూ రెండు దేశాలు ధ్రువీకరించలేదు. అదానీ గ్రూపులో పేరు చెప్పడానికి ఇష్టపడని కొన్ని వర్గాలు మాత్రం డ్రోన్ల విక్రయం జరిగిందని స్పష్టం చేశాయి. ఈ డ్రోన్లను గాజాలో జనసమ్మర్దం ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై దాడికి ఉపయోగిస్తారని సమాచారం. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని మోడీ ప్రభుత్వం ఓ వైపు అధికారికంగా ఇరు పక్షాలనూ కోరుతుంటే, మరోవైపు ప్రధానికి అత్యంత సన్నిహితుడైన అదానీకి చెందిన కంపెనీ ఇజ్రాయిల్‌కు డ్రోన్లు సరఫరా చేయడం గమనార్హం. ఇజ్రాయిల్‌కు ఎఫ్-35 ఫైటర్ జెట్ల విడిభాగాల విక్రయాన్ని వెంటనే నిలిపివేయాలని హేగ్ న్యాయస్థానం సోమవారం నెదర్లాండ్స్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ అమ్మకం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోందని స్పష్టం చేసింది. అయినప్పటికీ అదానీ గ్రూపు భాగస్వామ్య కంపెనీ ఇజ్రాయిల్‌కు డ్రోన్ల అమ్మకాన్ని కొనసాగిస్తూనే ఉంది.

2018లో ఇజ్రాయిల్‌కు చెందిన ఎల్బిట్ సిస్టమ్స్ కంపెనీ అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్‌తో ఉమ్మడి భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఇందులో ఇజ్రాయిల్ కంపెనీకి 49% వాటాలు ఉన్నాయి. ఈ ఒప్పందం ప్రకారం ఇజ్రాయిల్ వెలుపల తొలిసారిగా హైదరాబాదులో యుఎవిల ఉత్పత్తి కోసం పదిహేను మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఓ సంస్థ ఏర్పడింది. డ్రోన్ల అమ్మకం వ్యవహారంపై ఇజ్రాయిల్ రక్షణ సంస్థ సరైన సమాధానం చెప్పడం లేదు. కాంట్రాక్టులు, సరఫరాదారులు, వినియోగదారులకు అందజేసే పరికరాలపై ఎల్బిట్ సిస్టమ్స్ ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని మాత్రం చెబుతోంది. హైదరాబాదులో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలోని అదానీ సంస్థలో యుఎవిని పూర్తి స్థాయిలో తయారు చేశారని షెపర్డ్ మీడియా తెలిపింది. యుఎవిల తయారీకి అవసరమైన హెర్మస్-900 కిట్లతో పాటు సెన్సార్లు, ఇంజిన్లు వంటి పరికరాలను కూడా భారత్‌కు ఎల్బిట్ అందజేసిందని వివరించింది.

గత సంవత్సరం అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి చేసిన తర్వాత గాజాలో సైనిక చర్య ప్రారంభమైంది. ఇందులో హెర్మస్-900 డ్రోన్లు కీలక పాత్ర పోషించాయి. ఈ డ్రోన్లను నిఘా కోసమే కాకుండా గాజాలో చిన్నపాటి బాంబులు వేసేందుకు కూడా ఇజ్రాయిల్ సైనికులు వినియోగిస్తున్నారు.

రైతులపై అణచివేత దారుణం

- **16న దేశవ్యాప్త నిరసనకు ఎస్‌కెఎం పిలుపు**
- **తక్షణమే బలగాలను ఉపసంహరించుకోవాలి**
- **చర్చలు జరపాలని కోరుతూ ప్రధానికి లేఖ**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజాస్వామ్య హక్కులపై జరిగే ఎలాంటి దాడినైనా కిసాన్ ఉద్యమం ప్రతిఘటిస్తుందని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. రైతు సంఘాల ఢిల్లీ చలో మార్చ్‌ను నిరోధించడానికి మోడీ ప్రభుత్వం అధికారాన్ని విపరీతంగా ఉపయోగించుకోవడం, లాఠీ ఛార్జ్, రబ్బరు బుల్లెట్, టియర్ గ్యాస్ ప్రయోగించడం, సామూహిక అరెస్టులకు పాల్పడటాన్ని ఎస్‌కెఎం తీవ్రంగా ఖండించింది. రైతులపై టియర్ గ్యాస్ షెల్స్ వేయడానికి డ్రోన్‌లను ఉపయోగించడం ఆశ్చర్యం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 16న దేశంలోని అన్ని గ్రామాలలో రైతులపై జరిగిన దాడిని తీవ్రంగా నిరసించాలని, దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక / సెక్టోరల్ సమ్మెను మరింత భారీగా విజయవంతం చేయాలని ఎస్‌కెఎం పిలుపునిచ్చింది. రైతుల శాంతియుత పోరాటంపై దాడి చేసేందుకు పోలీసులను, సాయుధ భద్రతా బలగాలను దింపడం మోడీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని వెల్లడిస్తోందని పేర్కొంది. ప్రజాస్వామ్య సమాజంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించి, వారి జీవనోపాధిని కాపాడే డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంది. రైతులకు సి 2 ప్లస్ 50 శాతం ఫార్ములా ప్రకారం కనీస మద్దతు ధర అమలు చేస్తామని 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో బిజెపి, ప్రస్తుత ప్రధానమంత్రి మోడీ వాగ్దానం చేసి పదేళ్ల తరువాత కూడా వాగ్దానం అమలు చేయలేదని విమర్శించింది.

సమస్యలు పరిష్కరించాలని ప్రధానికి లేఖ

తక్షణమే బలగాలను ఉపసంహరించుకోవాలని, రైతుల హక్కులను కాపాడాలని, చర్చలు జరిపి, డిమాండ్లను ఆమోదించడం ద్వారా రైతులు, కార్మికుల పోరాటాల విరమింపజేయాలని కోరుతూ ఎస్‌కెఎం ప్రధానికి లేఖ రాసింది. ఉమ్మడి డిమాండ్‌లపై ఐక్య పోరాటాన్ని నిర్మించేందుకు ముందుకు రావాలని భావసారూప్య సంఘాలకు విజ్ఞప్తి చేసింది. 2021 డిసెంబరు 9న ఎస్‌కెఎంకి కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొంది. లఖింపూర్ మారణహోమం కేసులో ప్రధాన నిందితుడు అజయ్ మిశ్రా టెనిని జైలుకు పంపాలని, బాధిత కుటుంబాలకు పింఛన్లను నెలకు రూ.10,000కు పెంచాలని కోరింది. సమస్యలన్నింటినీ పరిశీలించి, వాటిని సకాలంలో పరిష్కరించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తామన్న హామీని విస్మరించిందని విమర్శించింది.

"పంజాబ్ సరిహద్దులో లాఠీ ఛార్జ్, రబ్బరు బుల్లెట్, బాష్పవాయువులను ప్రయోగించారు. అనేక మంది గాయపడిన రైతులపై జరిగిన అణచివేతను తీవ్రంగా నిరసిస్తున్నాం. దేశంలో కిసాన్ ఉద్యమం ఐక్యంగా, ఏకదృష్టితో ఉందని, అలాంటి నిరంకుశ, మితిమీరిన చర్యలను ప్రతిఘటిస్తుందని" స్పష్టం చేసింది. "ఢిల్లీ చలో రైతుల నిరసనను అడ్డుకోవడం, అణచివేతకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ చర్యలపై విచారం వ్యక్తం చేస్తున్నాం. పంజాబ్ సరిహద్దుల్లోని హైవేలపై కాంక్రీట్ బారికేడ్లు, ఇనుప మేకులు, ముళ్ల తీగలు ఏర్పాటు చేయడం, ఇంటర్నెట్‌ను నిలిపివేయడం, 144 సెక్షన్ విధించడం ద్వారా భయానక వాతావరణాన్ని సృష్టించారు. నిరసనకారులను దేశ శత్రువులుగా భావించారు. హర్యానా - పంజాబ్ సరిహద్దులను భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దుల వలె అడ్డుకోవడం. ఢిల్లీ చలో రైతుల నిరసనలో పాల్గొనకుండా భోపాల్ వద్ద కర్ణాటక రైతులను అరెస్టు చేసి దాడులు చేయడంపై దారుణం" అని ఎస్‌కెఎం పేర్కొంది.

పలుకే బంగారమాయెరా...

- **లోక్‌సభలో పెదవి విప్పని 9 మంది ఎంపీలు**
- **వారిలో ఆరుగురు బిజెపి వారే**
- **జాబితాలో సన్నీ డియోల్, శత్రుఘ్న సిన్హా**

న్యూఢిల్లీ : 17వ లోక్‌సభలో ఒక్కసారి కూడా పెదవి విప్పని ఎంపీలు ఉన్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది కదూ! అవును మరి. వారి పలుకే బంగారం అయిపోయింది. రాజకీయ వేత్తలుగా మారిన సినీ నటులు సన్నీ డియోల్, శత్రుఘ్న సిన్హా లోక్‌సభలో ఒక్క మాట కూడా మాట్లాడలేదట. ఇలా లోక్‌సభలో తమ గొంతు వినిపించని ఎంపీలు మొత్తం తొమ్మిది మంది. గురుదాస్‌పూర్ నుండి తొలిసారి బిజెపి తరఫున ఎంపీగా ఎన్నికైన సన్నీ డియోల్ కొన్ని లిఖితపూర్వక అభ్యర్థనలు మాత్రం చేశారట. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన శత్రుఘ్న సిన్హా అయితే అది కూడా లేదు. ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేదు సరికదా లిఖితపూర్వక అభ్యర్థనలు కూడా అందజేయలేదు.

2019 మేలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన తర్వాత 17వ లోక్‌సభ జూన్ 17న తొలిసారిగా సమావేశమైంది. సభలో 543 మంది ఎంపీలు ఉండగా, వారిలో తొమ్మిది మంది గత ఐదు సంవత్సరాల కాలంలో ఏ చర్చలోనూ, ఏ సంప్రదింపులలోనూ పాల్గొనలేదు. ఈ జాబితాలో బిజెపికి చెందిన వారు ఆరుగురు ఉండగా, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన వారు ఇద్దరు, బిఎస్‌పికి చెందిన వారు ఒకరు ఉన్నారు. రమేష్ చందప్ప జిగాజినగి (బిజాపూర్-కర్నాటక), ప్రస్తుతం జైలులో ఉన్న అతుల్ కుమార్ సింగ్ (ఘోసి-యుపి), దివ్యేందు అధికారి (తమ్లుక్-పశ్చిమ బెంగాల్), బిఎన్ బాచెగౌడ (చిక్కబళ్లాపూర్-కర్నాటక), ప్రధాన్ బారువా (లఖింపూర్-అసోం), సన్నీ డియోల్ (గురుదాస్‌పూర్-పంజాబ్), అనంత్ కుమార్ హెగ్డే (ఉత్తర కన్నడ-కర్నాటక), వి.శ్రీనివాస ప్రసాద్ (చామరాజనగర్-కర్నాటక), శత్రుఘ్న సిన్హా (అసన్‌సోల్-పశ్చిమ బెంగాల్) లోక్‌సభ చర్చల్లో భాగస్వాములు కాలేదని దిగువసభ రికార్డులు చెబుతున్నాయి. వీరిలో ఆరుగురు లిఖితపూర్వక అభ్యర్థనలు అందజేయగా శత్రుఘ్న సిన్హా, అతుల్ కుమార్ సింగ్, చందప్ప మాత్రం ఆ పని కూడా చేయలేదు. తొలిసారి సభకు ఎన్నికైన సభ్యులతో మాట్లాడించేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించినా, వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. 17వ లోక్‌సభ సమావేశాలు ఈ నెల 9న వాయిదా పడిన విషయం తెలిసిందే.

సంకీర్ణం కోసం ముమ్మర యత్నాలు

- **అటు ఇమ్రాన్ , ఇటు నవాజ్ షరీఫ్**

పిటిఐ పార్టీ సమాచార శాఖ సెక్రటరీ రావూఫ్ హుస్సేన్

ఇస్లామాబాద్: మజ్లిస్-వదాత్-ఇ- ముస్లిమీన్ (ఎండబ్ల్యుఎం), జమాతే ఇస్లామీ పార్టీలతో కలసి కేంద్రంలోను, ఖైబర్ ఫక్తూన్‌ఖ్వా రాష్ట్రంలోను ప్రభుత్వ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించాలని, కలిసొచ్చే ఇతర పార్టీలను కలుపుకుని పోవాలని పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) నేత, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తన పార్టీ సహచరులకు సూచించారు. జైలులో తనను కలిసిన న్యాయవాదుల ద్వారా ఆయన ఈ సందేశాన్ని పంపారు. పంజాబ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఏం చేస్తే బాగుంటుందో ఆలోచించాలని సూచించారు. పిపిపి, పిఎంఎల్ (ఎన్) ఒకే నాణేనికి రెండు పార్శ్వాలని, దేశంలో ద్రవ్యోల్బణం కట్టలు తెంచుకోవడానికి, ఆర్థిక వ్యవస్థ నాశనానికి ఈ రెండు పార్టీలే కారణమని ఇమ్రాన్ విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో పిటిఐ మద్దతుతో గెలుపొందిన ఇండిపెండెంట్లే అతిపెద్ద గ్రూపుగా అవతరించారు. ఆ తరువాతి స్థానాల్లో నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పిఎంఎల్ (ఎన్) -75, బిలావల్ భుట్టో జర్దారీ (పిపిపి) -54 నిలిచాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 133 స్థానాలు ఏ పార్టీకి లభించకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు అనివార్యమైంది. ఎవరు ఎవరితో కలుస్తారనేది ఇంకా స్పష్టత రాలేదు. పాక్ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న సైన్యం ఇమ్రాన్ ఖాన్‌ను అధికారంలోకి రానీయకుండా చేసేందుకు ఎన్నికల్లో రిగ్గింగ్, అక్రమాలకు పాల్పడిందని, ఫలితాల తరువాత కూడా అదేరకమైన కుతంత్రాలను పన్నుతోందని పరిశీలకులు భావిస్తున్నారు. నవాజ్ షరీఫ్‌కు సైన్యం వెనక ఉండి ప్రోత్సహిస్తోంది. పాకిస్తాన్ పీపుల్స్ పార్టీతో కలసి పిఎంఎల్(ఎన్) సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు చర్చలు ప్రారంభించింది. ఇమ్రాన్ మద్దతుతో గెలిచిన ఇండిపెండెంట్లలో కొందరిని నవాజ్ షరీఫ్ ఇప్పటికే తన శిబిరంలోకి లాక్కున్నారు. పిపిపి నేత బిలావల్ తన తండ్రి అసిఫ్ జర్దారీకి దేశ అధ్యక్ష పదవి ఇవ్వాలని ప్రతిపాదన పెట్టారు. ఇప్పుడు తన వైఖరిని కొంత సడలించుకుని సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరిస్తామని, అయితే, మంత్రి పదవులు తీసుకోబోమని, బయట నుంచే అంశాలవారీ మద్దతు ఇస్తామని పిపిపి నేత చెప్పారు. ప్రజా తీర్పును గౌరవించి పిటిఐ నేతృత్వంలో ఏర్పడే సంకీర్ణానికే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలనేది నిపుణుల అభిప్రాయం. దీనికి భిన్నంగా తీసుకునే ఏ చర్య అయినా అది దేశంలో కల్లోలం సృష్టించే అవకాశముందని వారు హెచ్చరించారు.

ఇమ్రాన్‌ను తక్షణమే విడుదల జేయండి

- **ప్రముఖ రాక్‌స్టార్ రోజర్ వాటర్స్ డిమాండ్**

ఇస్లామాబాద్: ఇమ్రాన్‌ఖాన్‌ను తక్షణమే జైలు నుంచి విడుదలజేయాలని ప్రముఖ ఆంగ్ల రాక్‌స్టార్ రోజా వాటర్స్ డిమాండ్ చేశారు. ఆయనపై తప్పుడు కేసులు పెట్టి జైలు శిక్ష విధించారని ఆయన అన్నారు. పాకిస్తాన్ మిలిటరీ పాలకులకు, వారి విదేశీ యజమానులకు ఉద్దేశించి ఆయన ఈ మేరకు ఒక లేఖ రాశారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ తరువాత చోటు చేసుకున్న అక్రమాలు లేకుండా న్యాయంగా, నిష్పాక్షికంగా, ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరిపితే ఇమ్రాన్ పార్టీకే కచ్చితంగా అధికారం దక్కుతుందని అన్నారు. 'మీరు ఏం చేస్తున్నారు? పాకిస్తాన్‌లో జరుగుతున్నది క్రికెట్ కాదు' అని రోజర్ వాటర్స్ ఘాటుగా వ్యాఖ్యానించారు. పాక్ ప్రజలు ఇమ్రాన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చారే తప్ప దేశీయ, విదేశీ కులీనులకు అనుకూలంగా కాదని ఆయన అన్నారు.



న్యూయార్క్‌లో కాల్పులు

- **ఒకరి మృతి : ఐదుగురికి తీవ్రగాయాలు**

న్యూయార్క్ : అమెరికాలో తుపాకీ సంస్కృతి కొనసాగుతూనే ఉంది. తాజాగా న్యూయార్క్‌లోని బ్రూనక్స్ ప్రాంతంలోని ఒక సబ్‌వే స్టేషన్ వద్ద సోమవారం ఒక గుర్తు తెలియని వ్యక్తి జరిపిన కాల్పుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారి పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని న్యూయార్క్ నగర పోలీసు విభాగం అధికార ప్రతినిధి మీడియాకు తెలిపారు. న్యూయార్క్ సబ్‌వే వ్యవస్థ అక్కడి రవాణ వ్యవస్థలో చాలా కీలకంగా ఉంటుంది. సబ్‌వే వ్యవస్థ ద్వారా వారానికి దాదాపు 3.8 మిలియన్ ట్రిప్‌లు ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయి. ఇక్కడ కూడా ఇటీవల సంవత్సరాల్లో దాడులు పెరుగుతున్నాయి. గత ఏడాది 2023లో సబ్‌వే స్టేషన్లలో 570 నేరపూరిత దాడులు జరిగాయి.

'సందేశ్‌ఖాలీ' ఘటనలు.. సుమోటోగా స్వీకరించిన కలకత్తా హైకోర్టు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళలపై లైంగిక వేధింపులు, వారి భూములను ఆక్రమించారన్న ఆరోపణలకు సంబంధించిన వ్యవహారాన్ని కలకత్తా హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ ఘటనలపై మీడియాలో వచ్చిన కథనాలు తనను కలవరపాటు, వేదనకు గురిచేశాయని జస్టిస్ అపుర్బ సిన్హా రాయ్ తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు, ఉత్తర 24 పరగణాల జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ చేయాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించారు. ఈ కేసు ఈ నెల 20న విచారణకు రానుంది. సందేశ్‌ఖాలీ వద్ద '144 సెక్షన్' కింద నిషేధాజ్ఞల ఉత్తర్వులను కలకత్తా హైకోర్టు మంగళవారం పక్కన పెట్టింది. ఆంక్షలను ఎత్తేయాలంటూ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించాలని కోరుతూ ఇద్దరు స్థానికులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని విచారించిన జస్టిస్ జయ్‌సేన్‌గుప్తా.. నిషేధాజ్ఞలు అమలు చేసేందుకు అనుసరించిన విధానం సరైనది కాదని చెప్పారు. మరోవైపు.. 'జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్' సైతం ఈ ఘటనలను సుమోటోగా స్వీకరించింది. పూర్తి వివరాలతో మూడు రోజుల్లోగా నివేదిక సమర్పించాలని పోలీసులు, అధికారులను ఆదేశించింది. రేషన్ కుంభకోణం కేసుకు సంబంధించి గత నెలలో టిఎంసి నాయకుడు షాజహాన్ షేక్ ఇంటికి సోదాలకు వెళ్లిన ఇడి అధికారులపై కొందరు దాడికి పాల్పడ్డారు. అప్పటినుంచి షాజహాన్ పరారీలో ఉన్నాడు. అయితే షాజహాన్, అతడి అనుచరులు తమపై వేధింపులకు పాల్పడ్డారని, భూములను ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ.. కొద్దిరోజులుగా కొంత మంది మహిళలు ఆందోళన చేస్తున్నారు. నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గవర్నర్ సివి ఆనందబోస్ సోమవారం ఈ ప్రాంతాన్ని సందర్శించి.. బాధితులను పరామర్శించారు.

ఢిల్లీకి భారీగా తరలివచ్చిన అన్నదాతలు

రైతుల గొంతు నొక్కుతోంది మోడీది నిరంకుశ ప్రభుత్వం

- **'ఢిల్లీ చలో' ఆందోళనపై ఖర్గే**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నిరంకుశ నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల గొంతు నొక్కుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. గత పది సంవత్సరాలుగా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనందునే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. డిమాండ్ల సాధన కోసం 'ఢిల్లీ చలో' కార్యక్రమాన్ని చేపట్టిన రైతులపై పోలీసుల దాష్టీకాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రైతులను రాజధానిలో అడుగు పెట్టకుండా అడ్డుకునేందుకు ముళ్ల కంచెలు వేశారు. డ్రోన్ల నుండి భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. తుపాకులు ఎక్కుపెడుతున్నారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మంగళవారం ఆయన ట్వీట్ చేశారు. మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మూడు హామీలను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు. '2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్నారు. స్వామినాథన్ సిఫార్సులకనుగుణంగా కనీస మద్దతు ధరను నిర్ణయిస్తామన్నారు. ఆ కమిషన్ చేసిన ఇతర సిఫారసులను అమలు చేస్తామన్నారు. వీటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఖర్గే ధ్వజమెత్తారు. రైతుల ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

రైతులపై బాష్ప వాయువు ప్రయోగం దుర్మార్గం : బి.వెంకట్

న్యాయమైన రైతాంగ హక్కులకై పోరాడుతున్న రైతులపై మిలటరీ, బాష్ప వాయువులను ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ విమర్శించారు. మంగళవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దులో రైతులు న్యాయపరమైన డిమాండ్ కోసం పోరాడుతున్నారని, వారిపై మిలటరీని పెట్టి వారిపై టియర్ గ్యాస్ ప్రయోగించడాన్ని యావత్తు దేశం ఖండించాలని అన్నారు. మోడీ ప్రభుత్వం తక్షణమే రైతులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. రైతులకు బిజెపి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు జరపాలని కూడా డిమాండ్ చేశారు. రైతులు చలో ఢిల్లీకి ముందు 15 రోజుల క్రితమే మోడీకి లేఖ రాసినా, ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి భరోసా రాలేదని అన్నారు. హరిత విప్లవ సృష్టికర్త ఎంఎస్ స్వామినాథన్‌కు కేంద్రం భారతరత్న ప్రకటించిందని, వ్యవసాయంలో ఆయన చేసిన ప్రతిపాదనలను అమలు చేయదా? అని ప్రశ్నించారు. ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్‌లో గ్రామీణ పేదలు, ఉపాధి హామీ కార్మికుల, పేదలు, కూలీలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేసి, కేంద్రానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

ప్రధాని మోడీ, యుఎఇ అధ్యక్షుడు షేక్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్..

యుఎఇ పర్యటనలో ప్రధాని మోడీ

అబుదాబి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు రోజుల పర్యటన కోసం మంగళవారం యుఎఇకి చేరుకున్నారు. మంగళవారం ఉదయం భారత్ నుంచి బయలుదేరిన ప్రధాని మోడీ సాయంత్రం యుఎఇ రాజధాని అబుదాబికి చేరుకున్నారు. అబుదాబిలో అడుగుపెట్టిన ప్రధానికి ఘన స్వాగతం లభించింది. యుఎఇ సైన్యం ప్రధానికి గౌరవ వందనం సమర్పించింది. అనంతరం యుఎఇ అధ్యక్షుడు షేక్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్.. ప్రధాని మోడీని ఆలింగనం చేసుకుని అబుదాబిలోని తన అధికారిక నివాసంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల అధినేతల మధ్య ద్వైపాక్షిక అంశాలపై చర్చ జరిగింది. ఈ చర్చల్లో కదిరిన ఒప్పందాలపై రెండు దేశాల అధినేతలు సంతకాలు చేశారు. అనంతరం యుపిఐ కార్డు సేవలను ప్రారంభించారు. అల్ నహ్యాన్ ఈ కార్డు ద్వారా తొలి ట్రాన్సక్షన్ చేశారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ యుఎఇతో పాటు ఖతార్‌లో కూడా పర్యటించనున్నారు. కాగా, యుపిఐ కార్డు సేవలు సోమవారం మారిషస్, శ్రీలంక దేశాల్లో కూడా ప్రారంభమయ్యాయి.

'సూర్య ఘర్'ను ప్రారంభించిన మోడీ

న్యూఢిల్లీ : సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గిస్తామంటూ బడ్జెట్‌లో ప్రకటించిన 'పిఎం సూర్య ఘర్ : ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. "రూ.75 వేల కోట్ల పెట్టుబడితో తీసుకొస్తున్న ఈ ప్రాజెక్ట్‌తో.. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం. రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల నుంచి భారీ రాయితీపై రుణాలు పొందొచ్చు. ప్రజలపై ఎలాంటి వ్యయభారం ఉండదని హామీ ఇస్తున్నాం" అని ప్రధాని మోడీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. క్షేత్రస్థాయిలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ప్రచారం చేసేందుకు పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీలకు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. ఇందుకోసం pmsuryaghar.gov.inలో దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

తేజస్విపై పరువునష్టం కేసు కొట్టివేత

న్యూఢిల్లీ : రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నాయకులు, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌పై వేసిన పరువునష్టం కేసు సుప్రీంకోర్టు మంగళవారం కొట్టేసింది. జస్టిస్ ఎఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. 'గుజరాతీలు మాత్రమే దొంగలు కాగలరు' అని తేజస్వి యాదవ్ చేసిన వ్యాఖ్యలపై గుజరాత్ వ్యాపారవేత్త హరీష్ మెహతా యాదవ్‌పై పరువు నష్టం కేసు దాఖలు చేయడంతో గుజరాత్ కోర్టు 2023 ఆగస్టులో ప్రాథమిక విచారణ చేపట్టింది. తన వ్యాఖ్యను ఉపసంహరించుకుంటూ యాదవ్ జనవరి 19న సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ అభ్యర్థనను విచారించిన సుప్రీంకోర్టు పరువునష్టం కేసుపై విచారణను నిలిపేస్తూ, ఈ కేసు దాఖలు చేసిన గుజరాత్ వాసికి నోటీసు జారీ చేసింది. తాజాగా కేసు కొట్టివేసింది.

మీ కోసం

గులాబీ మొక్కలకు దగ్గరలో టీ పొడిని లేక ఉల్లిపాయ తొక్కును వేస్తే పూలు ఎక్కువ వాసన వస్తాయి.

జీవన సౌరభం

నిజమైన ప్రేమకు అర్థం మనం మనపై చూపించుకునే అభిమానం. అంతే నిబద్ధతతో మనల్ని ప్రేమించే వారిపై చూపించడం.

పర్యావరణం

అనంతగిరి అనే ఊరిలో కాంతయ్య, సావిత్రి అనే ఇద్దరు దంపతులు ఉన్నారు. వారికి రవి, రోజా ఇద్దరు పిల్లలు. దంపతులిద్దరూ పొలం పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. బిడ్డలను బడికి పంపించి బాగా చదివిస్తున్నారు. కాంతయ్య కుటుంబం పొలం పనులు సొంతంగా చేసేది. గ్రామస్తులు మాత్రం ట్రాక్టర్లు, మిషన్లతో వ్యవసాయం మొదలుపెట్టారు. అలాగే ప్లాస్టిక్ వాడకం కూడా ప్రారంభించారు. చూస్తుండగానే గ్రామంలో రకరకాల ఫ్యాక్టరీలు ఏర్పడ్డాయి.

ప్లాస్టిక్, ఫ్యాక్టరీల వ్యర్థాలు చెరువులోకి పంపడం వల్ల నీళ్లన్నీ కలుషితమయ్యాయి. క్రమంగా చెరువులో ఉన్న జలచరాలన్నీ చనిపోయి నీటి మీద తేలుతున్నాయి. ఇదంతా చూసిన కాంతయ్య గ్రామస్తుల్లో చైతన్యం తేవాలని ఆలోచించాడు. గ్రామస్తులందరిని ఒక్కచోట సమావేశపరిచి ఫ్యాక్టరీల మూలంగా ఏర్పడే కాలుష్యం గురించి చెప్పాడు. ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని హితబోధ చేశాడు. అయినా గ్రామస్తులు కాంతయ్య మాటలను పెడచెవిన పెట్టారు.

కొంతకాలానికి గ్రామంలోని పచ్చని చెట్లన్నీ కళావిహీనంగా తయారయ్యాయి. పంటల ఉత్పత్తి తగ్గింది. పాడి పరిశ్రమ కూడా క్షీణించింది. అప్పుడు గ్రామస్తులు తమ తప్పును తెలుసుకొన్నారు. కాంతయ్య వద్దకు వెళ్లి అతను చెప్పినట్లే చేస్తామని చెప్పారు. కాంతయ్య సలహాతో ప్లాస్టిక్ నిషేధించి ఫ్యాక్టరీలు మూసివేయించారు. దీంతో గ్రామం కొద్ది రోజుల్లోనే మునుపటి శోభతో కళకళలాడింది. పంటలు బాగా పండాయి. గ్రామస్తుల్లో వచ్చిన మార్పు వల్ల ఊరు బాగుపడిందని కాంతయ్య చాలా సంతోషించాడు.

- యం. అక్షయ,
8వ తరగతి, జెడ్‌పిహెచ్‌ఎస్, హవేలీ ఘనపూర్,
మెదక్ జిల్లా, 99597 30286.

లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన పండ్లను అంకెలుగా గణించి లెక్క చేయండి.



నేను గీసిన బొమ్మ

జక్కు ఉమేష్ చంద్ర,
7వ తరగతి,
నిర్మల ఇంగ్లీషు మీడియం స్కూల్,
వడ్లపూడి, విశాఖపట్నం జిల్లా.

ఎల్లెడలా ప్రేమైక సౌందర్యం

ప్రేమంటే.. ఓ మధురానుభూతి. పసిపిల్లల నవ్వంత స్వచ్ఛమైనది. గులాబీ రేకంత మృదువైనది. సెలయేరు వంపుల సొగసైనది. బిడ్డను లాలించే తల్లి ఎల్లలు లేని ప్రేమైకమూర్తిని ప్రతిబింబిస్తుంది. భార్యాభర్తల అన్యోన్యతలో గొప్ప ప్రేమ సామ్రాజ్యమే సందడి చేస్తుంది. ప్రేయసీ ప్రియుల ప్రేమలో అద్భుత సౌందర్యం తాండవిస్తుంది. ప్రేమని ఎన్ని వర్ణాలుగా వర్ణించగలం? ఇన్నని కొలమానం లేని తత్వం ప్రేమతత్వం.

కాలాలు మారినా, తరాలు మారుతున్నా మారనిది ప్రేమ భావన. సామ్రాజ్యాలు అంతరించినా, రాణీవాసాలు కనుమరుగైనా శాశ్వతంగా నిలిచిపోయింది ప్రేమే. ప్రేమ లేని ప్రపంచమే ఉండదు. మానవత్వం, దయాగుణం, సేవాతత్పరత.. పేరేదైనా.. ప్రేమే అన్నింటికీ మూలం.

మనిషి సంఘజీవి. సమాజం మనకు ఎన్నో నేర్పిస్తుంది. కష్టసుఖాలను పరిచయం చేస్తుంది. గెలుపు ఓటములను అనుభవించమంటుంది. లాభనష్టాలను చవిచూపిస్తుంది. ఎక్కడా తొణకకుండా, బెణకకుండా, తడబడకుండా నిలబడాలంటే, మన మీద మనకుండే నమ్మకమనే ప్రేమే ఏకైక సాధనమని తెలియజేస్తుంది. ప్రేమ నిండిన హృదయంతో ఆలోచిస్తే.. నిండైన ఆత్మవిశ్వాసం తోడవుతుంది. తద్వారా ఏ క్లిష్ట సమస్య అయినా ఎదుర్కొనే సామర్థ్యం వస్తుంది.

ప్రేమ భావన యువతీ యువకులకే పరిమితమైంది కాదు. అమ్మ ఒడి నుండే ప్రేమ పాఠాలు మొదలవుతాయి. అలిగితే బుజ్జగించడం, కోపం వస్తే నవ్వించడం, చిరాకు పడితే సముదాయించడం, దు:ఖం వస్తే ఓదార్చడం, సంతోషపడితే భుజం తట్టడం ... ఇవన్నీ ప్రేమను ప్రేమగా వ్యక్తీకరించే రూపాలే! బలవంతంతో ప్రేమ ఉద్భవించదు. అది స్వార్థానికి ప్రతీక అవుతుంది. అవకాశవాదం ప్రేమ కాదు. ఆశావాదం ప్రేమ.

ప్రేమ నిండిన హృదయాలన్నీ ప్రేమనే పంచుతాయి. రాగద్వేషాలకు అతీతమైన ప్రేమ అందరిలో దాగుంది. ప్రేమించడం, ప్రేమించబడడం ప్రేమ కాదు. ప్రేమతో మసలుకోవడమే ప్రేమ. వాంఛ కలగడం ప్రేమ కాదు.



వంచన లేకుండా మసలుకోవడం ప్రేమ. ఆస్తులు, అంతస్తులతో పని లేకుండా, కులమతాల భేదం చూపకుండా సమ భావంతో మసలుకోవడమే ప్రేమ గుణం. ధనిక, బీద తారతమ్యాలు పట్టించుకోకుండా స్నేహంతో మెలగడమే ప్రేమ తత్వం.

మనిషిని మనిషిగా గుర్తించడం ప్రేమ లక్షణం. అందం, ఐశ్వర్యం, హంగు, ఆర్భాటంలో ప్రేమ కనబడదు. ఆప్యాయతలో నిండిపోయేదే ప్రేమ. మనసు గాయాలను మెలిపెట్టేది ప్రేమ అనిపించుకోదు. గాయపడిన మనసుకు సాంత్వన ఇవ్వడమే నిజమైన ప్రేమ.

అమ్మానాన్న, అక్కాచెల్లి, అన్నాతమ్ముడు, ఆలుమగలు అందరిలోనూ ప్రేమే. ప్రియురాలి చిరునవ్వులోనే ప్రియుడి ప్రేమ దాగుంటుంది. ఎదుగుతున్న బుజ్జాయిని చూసి మురిసిపోయే తల్లిలో ప్రేమ కనపడుతుంది. వృద్ధిలోకొచ్చిన బిడ్డలను చూసి ఆనందించే ప్రతి అమ్మానాన్నలో ఉప్పొంగిన ప్రేమే కనిపిస్తుంది. విద్యార్థుల ఉన్నతికి గర్వపడే ఉపాధ్యాయుడిలో నిండైన ప్రేమ దాగుంటుంది.

బహుమతులతో ప్రేమ పొందడం కష్టసాధ్యం. భరోసా ఇవ్వడంతోనే ప్రేమను సాధించగలం. ప్రేమంటే అనుభూతి చెందడం. సాటి వారికి తోడు నిలవాలనే తపన ప్రేమ నుంచే పుడుతుంది. లేని వారికి పంచిపెట్టాలనే ఆలోచన ప్రేమతోనే సాధ్యపడుతుంది. ధనం పోగేసుకోవడం, ఆస్తులు సంపాదించుకోవడం కోసం చేస్తున్న పరుగులో నిజమైన ప్రేమను దాచేస్తున్నాం. చుట్టుపక్కల వారిని ఆప్యాయంగా పలకరించడం మానేస్తున్నాం. బంధుమిత్రులతో బంధాలను కొనసాగించలేకపోతున్నాం.

ప్రేమకు ఎన్ని వేల భాష్యాలో.. కవుల సృజనలో వెల్లువెత్తిన ప్రేమ సముద్రమంత విస్తారమైనది. రచనల్లో విరబూసిన ప్రేమ విశ్వమంత విశాలమైనది. కరుణ నిండిన ప్రేమ మూర్తులు ఈ జగతినంతా ప్రేమైక సౌందర్యంతో ముంచెత్తారు. భవిష్యత్తు లక్ష్యాలను ప్రేమించడం మొదలుపెడితేనే విజయం దగ్గరవుతుంది. అసాధ్యాలను సుసాధ్యాలు చేసే శక్తి ప్రేమకే ఉంది. ప్రేమతో మసలుకోండి.. ప్రేమతో మెలగండి.

ఎస్‌ఎస్‌ఎంబీ 29 టీమ్ రెడీ..

రాజమౌళి, మహేశ్‌బాబు కాంబోలో వస్తున్న ఎస్‌ఎస్‌ఎంబీ 29 నుంచి తాజా అప్డేట్ ఒకటి బయటికి వచ్చింది. ఈ సినిమాకు పనిచేసే సాంకేతిక నిపుణుల వివరాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు వి.విజయేంద్ర ప్రసాద్ కథను అందిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం, పి.ఎస్.వినోద్ సినిమాటోగ్రఫీ చేస్తున్నారు. వీఎఫ్‌ఎక్స్ సూపర్ వైజర్‌గా ఆర్.సి.కమల్ కణ్ణన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా మోహన్ బింగి, ఎడిటర్‌గా తమ్మిరాజు, కాస్ట్యూమ్ డిజైనర్ అండ్ స్టైలిస్ట్‌గా రమా రాజమౌళి పని చేయనున్నట్లు సమాచారం. వచ్చే నెలలోనే సినిమా లాంచ్ చేయనున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. యాక్షన్ అడ్వెంచరస్‌గా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం స్క్రిప్ట్ దశలో ఉంది. దాదాపు 1000 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కనున్నట్లు సమాచారం. ఈ సినిమా కోసం మహేశ్ తన లుక్‌ను కూడా మార్చుకున్నారు. ఇండోనేషియాకు చెందిన నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఇందులో హీరోయిన్‌గా నటించబోతున్నారని వార్తలు వస్తున్నాయి.

బాలీవుడ్‌కు సాయిపల్లవి ఎంట్రీ?

టాలీవుడ్ హీరోయిన్ సాయిపల్లవి బాలీవుడ్‌లోకి ప్రవేశించనున్నారు. 2022లో వచ్చిన గార్గి చిత్రం తరువాత ఆమె కొన్ని రోజులు సినిమాలకు విరామం తీసుకున్నారు. ప్రస్తుతం నాగచైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో తండేల్ చిత్రంలో నటిస్తున్నారు. తమిళంలో శివ కార్తికేయన్ హీరోగా, రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో ఆమె నటిస్తున్నారు. అమీర్‌ఖాన్ కుమారుడు జునైద్‌ఖాన్ నటిస్తున్న రెండో చిత్రంలో కూడా ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె జపాన్‌లో మంచు పండుగతో బిజీగా గడుపుతున్నారు. అక్కడి సపోరో ప్రాంతంలో బాలీవుడ్ చిత్రబృందం మంచు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తోంది. ఈ సెట్స్‌లోని వర్కింగ్‌స్టిల్స్ కొన్ని సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ప్రాంతంలో సినిమా తీయటానికి అనుమతి దొరికినట్లుగా సమాచారం. సునీల్‌పాండే దర్శకత్వంలో అమీర్‌ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

కోలీవుడ్‌లో నిహారిక రెండో సినిమా

నిహారిక కొణిదెల హీరోయిన్‌గా ఓ తమిళ సినిమా తెరకెక్కుతోంది. ఇది వరకే విజయ్ సేతుపతితో ఆమె ఓ సినిమా చేశారు. ఇప్పుడు ఆర్ డి ఎక్స్ నటుడు షేన్ నిగమ్ కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రంలో నిహారిక నటిస్తున్నారు. 'మద్రాస్ కారన్' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ని సెట్ చేసుకున్న ఈ చిత్రం ఇటీవల ముహూర్త కార్యక్రమాలతో మొదలైంది. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించారు. ఈ చిత్రాన్ని "సీమరాజా", "వీవీఎస్" ఫేమ్ దర్శకుడు పొన్రం వీవీఎస్ తెరకెక్కిస్తున్నారు. సామ్ సి ఎస్ సంగీతం అందిస్తున్నారు. ఎస్ ఆర్ ప్రొడక్షన్స్ నిర్మాణం వహిస్తున్నారు.

శింబు సినిమాలో కమల్‌హాసన్

తమిళ హీరో శింబు తన 48వ చిత్రానికి సిద్ధమవుతున్నారు. కమల్‌హాసన్ తన రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి దేశింగు పెరియసామి కథ, దర్శకత్వం బాధ్యతలను నిర్వహిస్తున్నారు. పిరియాడికల్ కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం శింబు కుంగ్‌ఫూ, మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ఈ సినిమాలో ఆయనే కథనాయకుడు, ప్రతినాయకుడిగా ద్విపాత్రాభినయం చేయబోతున్నారు. హీరోయిన్లుగా కీర్తి సురేష్, మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదలైన విషయం తెలిసిందే. కమల్‌హాసల్ కీలకపాత్ర ఇందులో పోషించబోతున్నారు. మార్చి రెండోవారంలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

జులై 12న హిందీ 'సూరారైపొట్రు'

సుధా కొంగర తెరకెక్కించిన తమిళ సినిమా 'సూరారైపొట్రు' చిత్రాన్ని బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ హీరోగా హిందీలో రీమేక్ చేశారు. తాజాగా ఈ చిత్రానికి టైటిల్ సహా సినిమా రిలీజ్ డేట్‌ని చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'సఫారీయా' అనే టైటిల్‌ని పెట్టారు. టైటిల్ రిలీజ్ చేస్తూ.. చిన్న గ్లింప్స్‌ని కూడా విడుదల చేశారు. జులై 12న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు ఈ గ్లింప్స్ వీడియోలో ప్రకటించారు.

ప్రాక్టీస్‌లో యువ క్రికెటర్ల కఠోర సాధన

- రేపటినుంచి ఇంగ్లండ్‌తో మూడో టెస్టు

రాజ్‌కోట్: 10రోజుల విరామం తర్వాత రాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్‌కు టీమిండియా సిద్ధమైంది. కెఎల్ రాహుల్, శ్రేయస్ మూడోటెస్ట్‌కు దూరం కావడంతో యువ క్రికెటర్లు సర్ఫరాజ్ ఖాన్, రజత్ పటీధర్‌తోపాటు రెండోటెస్ట్‌కు దూరమైన రవీంద్ర జడేజా మంగళవారం నెట్స్‌లో ప్రాక్టీస్ చేశారు. మరోవైపు ఇంగ్లండ్ జట్టుకూ విరామం లభించడంతో ఆటగాళ్లంతో అబుదాబికి వెళ్లి సోమవారం నేరుగా రాజ్‌కోట్‌కు చేరుకున్నారు. వీసా సమస్య కారణంగా ఇంగ్లండ్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్ తిరిగి రాలేదు. అతడు మూడోటెస్ట్ ప్రారంభం నాటికి రాజ్‌కోట్ చేరకుంటాడని సమాచారం. ఇక హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా జరిగిన తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్ జట్టు 28పరుగుల తేడాతో టీమిండియాపై విజయం సాధించగా.. విశాఖలోని ఎసిఎ-విడిసిఎ వేదికగా జరిగే రెండోటెస్ట్ భారతజట్టు 106పరుగుల తేడాతో గెలిచింది. ఈ క్రమంలో మూడోటెస్ట్ ప్రాధాన్యత సంతరించుకుంది.

బెన్ స్టోక్స్‌కు ప్రత్యేకం...

ఇంగ్లండ్ సారథి బెన్ స్టోక్స్‌కు ఈ టెస్ట్ ఎంతో ప్రత్యేకం. టెస్టు క్రికెట్‌ను 'బజ్‌బాల్' ఆటతో కొత్త పుంతలు తొక్కిస్తున్న స్టోక్స్‌కు ఇది వందో టెస్టు మ్యాచ్. 2013లో టెస్టు క్రికెట్‌లోకి అడుగుడిన స్టోక్స్ దశాబ్ద కాలంగా ఇంగ్లండ్‌కు ఆడుతున్నాడు. ఈ క్రమంలో రాజ్‌కోట్ టెస్టుతో ఈ ఫార్మాట్‌లో 'సెంచరీ' కొట్టబోతున్న స్టోక్స్.. ఇంగ్లండ్ తరపున 15వ క్రికెటర్. ఈ ఫార్మాట్‌లో 36.34 సగటుతో 6,251 పరుగులు చేశాడు. స్టోక్స్ ఖాతాలో 13 సెంచరీలు, 31 అర్థ సెంచరీలు కూడా ఉన్నాయి. ఆల్‌రౌండర్ అయిన స్టోక్స్.. బౌలింగ్‌లో 197 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లో ఆరు వేల పరుగులు, 150కి పైగా వికెట్లు తీసిన ఆల్‌రౌండర్లలో జాక్వెస్ కలిస్ (13,289 పరుగులు, 292 వికెట్లు), గ్యారీ సోబర్స్ (8,032 పరుగులు, 235 వికెట్లు) తర్వాత స్థానంలో స్టోక్సే.

భారత మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ కన్నుమూత



బరోడా: భారతజట్టు మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్(95) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో మంగళవారం తెల్లవారుజామున బరోడాలోని తన నివాసంలో ఆయన తుది శ్వాస విడిచారు. గత 12రోజులుగా ఐసియులో ఉన్న దత్తాజీరావు తెల్లవారుజామున మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దత్తాజీరావు మృతిపై బిసిసిఐ సంతాపం ప్రకటించింది. 'భారత మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ మరణంపై ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నాం. గైక్వాడ్ కుటుంబానికి హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాం' అని బిసిసిఐ ఎక్స్‌లో పేర్కొంది. 1952-1961లో భారత్ తరపున 11టెస్టులు ఆడిన గైక్వాడ్.. 18.42 సగటుతో 350 పరుగులు చేశారు. 1959 ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించారు. 1952లో లీడ్స్‌లో ఇంగ్లండ్‌పై అరంగేట్రం చేసిన దత్తాజీరావు.. 1961లో చెన్నైలో పాకిస్తాన్‌పై చివరి మ్యాచ్ ఆడారు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 1947 నుంచి 1961 కాలంలో బరోడాకు దత్తాజీరావు గైక్వాడ్ ప్రాతినిథ్యం వహించారు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 47.56 సగటుతో 3139 పరుగులు చేశారు. ఇందులో 14 సెంచరీలు ఉన్నాయి.

రస్సెల్ విధ్వంసం

29బంతుల్లో 71పరుగులు.. మూడో టి20లో ఆసీస్‌పై విండీస్ గెలుపు

పెర్త్: వెస్టిండీస్ టి20 విధ్వంస ఆటగాడు ఆండీ రస్సెల్ సిక్సర్ల మోత మోగిండచంతో మూడో, చివరి మ్యాచ్‌లో ఆ జట్టు 37పరుగుల తేడాతో గెలిచింది. ఆండీస్ రస్సెల్(71నాటౌట్; 29బంతుల్లో 4ఫోర్లు, 7సిక్సర్లు)కి తోడు రూథర్ఫోర్డ్(67; 40బంతుల్లో 5ఫోర్లు, 5సిక్సర్లు) అర్ధసెంచరీలతో రాణించారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 220పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఆసీస్ బౌలర్లు బార్లెట్‌కు రెండు, బెహ్రెన్‌డార్ఫ్, జాన్సన్, హార్డీ, జంపాకు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం డేవిడ్ వార్నర్(81), టిమ్ డేవిడ్(41) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించడంతో ఆసీస్ జట్టు 20 ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 183పరుగులే చేయగల్గింది. విండీస్ బౌలర్లు ఛేస్, షెఫర్డ్‌కు రెండేసి, హొసైన్‌కు ఒక వికెట్ దక్కాయి. తొలి రెండు టి20లను నెగ్గి సిరీస్‌ను నెగ్గిన ఆసీస్ 2-1తో ట్రోఫీని కైవసం చేసుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆండీ రస్సెల్‌కు, సిరీస్ వార్నర్‌కు లభించాయి.

హాకీలో అమ్మాయిల ఓటమి

ఎఫ్ఐహెచ్ మహిళల ప్రొ లీగ్

రూర్కెలా: ఎఫ్ఐహెచ్ మహిళల ప్రొ లీగ్‌లో భారత అమ్మాయిలు చైనా చేతిలోని ఓటమిపాలయ్యారు. బిర్సా ముండా హాకీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో చివరి నిమిషంలో చైనాకు పెనాల్టీ లభించడంతో భారత్ ఓడింది. మ్యాచ్ ప్రారంభమైన తొలి క్వార్టర్‌లోనే భారత్ ఒక గోల్ చేసి 1-0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. 7వ నిమిషంలో సంగీత కుమారి ఆ గోల్‌ను చేసింది. ఆ తర్వాత చైనా తరపున బింగ్ ఫెంగ్ 14వ నిమిషంలో మరో గోల్ చేయడంతో ఇరుజట్లు 1-1 గోల్స్‌తో సమంగా నిలిచాయి. ఆ తర్వాత రెండు, మూడు క్వార్టర్స్‌లో ఇరుజట్లు గోల్స్ చేయలేదు. భారత్ ఎక్కువగా రక్షణాత్మకంగా ఆడగా.. నాల్గో క్వార్టర్ 53వ నిమిషంలో చైనాకు పెనాల్టీ కార్నర్ లభించింది. మ్యాచ్ ముగియడానికి రెండు నిమిషాల ముందు చైనాకు పెనాల్టీ స్టోక్ లభించడం, దానిని వారు గోల్ మలచడంతో భారత్ ఓటమి ఖాయమైంది. మరో మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ వన్ నెదర్లాండ్స్ 4-0గోల్స్ తేడాతో అమెరికాను చిత్తుచేసింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68